

16లో

## కంటి చూపు కోసం సరైన పోషకాహారం తీసుకోవాలి

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు


ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

శనివారం 18, అక్టోబర్ 2025 16 పేజీలు




# రైజింగ్ విజన్ అమలులో విద్యుత్ శాఖ కీలక పాత్ర

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా ఇన్ ఫ్రా పెంచుకోవాలి

సోలార్ విద్యుత్ ఉత్పత్తి పెంచేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు

ఇందిరా సౌర గిరిజన వికాసం పథకం ప్రతిపాదనలు సిద్ధం చేయండి

ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల విద్యుత్ శాఖ పని తీరుపై సమీక్షించిన డిప్యూటీ సీఎం

ఖమ్మం, అక్టోబర్ 17, ప్రభాతవార్త

తెలంగాణ రైజింగ్ విజన్ 2047 అమలులో విద్యుత్ శాఖ కీలక పాత్ర పోషించాలని రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన, ప్రణాళిక శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు.

2వ పేజీలో...



2వ పేజీలో...

# వనం వీడి.. జనంలోకి

లొంగిపోయిన మూడేళ్లపాటు ఆర్థిక సాయం :ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయి

జనజీవనంలోకి వచ్చిన వారి సహరిస్తాం : హోం మంత్రి విజయ్ శర్మ

ఆయుధాలు వీడామే తప్పా ఉద్యమ పంథా మర్చుకోం : అగ్రనేత ఆశన్న

చర్ల, అక్టోబర్ 17, (ప్రభాతవార్త)

వనం వీడి జనంలోకి వచ్చిన మావోయిస్టు అగ్రనేత తక్కెళ్లపల్లి వాసుదేవరావు ( ఆశన్న ) రూపేస్ సౌత్ బస్తర్ డివిజన్ కమిటీ సభ్యులు రాజమన్ రనిత బాస్కర్ మీనా ప్రసాద్ తో సహ వివిధ కేడర్లకు చెందిన 218 మావోయిస్టులు ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయి ఉప ముఖ్యమంత్రి అరుణ్ సావో హోం మంత్రి విజయ్ శర్మ డిజిపి అరుణ్ దేవ్ గౌతమ్ సమక్షంలో శుక్రవారం లొంగిపోయారు. బీజాపూర్ కాంకేర్ లో ఆయుధాలతో లొంగిపోయిన వారందరినీ మూడు ప్రత్యేక బస్సుల్లో జగ్ధల్ పూర్ తరలించారు. ఆశన్నకు ప్రత్యేక వాహనం సమకూర్చారు. అక్కడ



# బీసీ బంద్‌కు.. అంతా సిద్ధం

రాజకీయపక్షాల మద్దతు కోరిన బీసీ సంఘాలు

బంద్ విజయవంతం పై ఫోకస్

బందోబస్తు ఏర్పాటుచేసిన పోలీస్ శాఖ

ఉద్యమాన్ని కొనసాగిస్తామంటున్న బీసీ సంఘాలు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాతే ఎన్నికల నిర్వహించాలని, ప్రభుత్వ ము ఈ విషయంలో ప్రత్యేక చొరవ చూపాలని డిమాండ్ చేస్తూ బీసీ సంఘాలు నేడు రాష్ట్ర బంద్ కు పిలుపునిచ్చాయి. పూర్తిస్థాయిలో బంద్ 2లో...

## కలప మాఫియాకు సహకరిస్తున్నదెవరు...!?

అటవీ జామాయిల్ ప్లాంటేషన్లో చెట్లు నరికివేత

గుండెపుడి బీట్ ప్రాంతంలో ఇష్టారాజ్యం

జూలూరుపాడు, ప్రభాతవార్త

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు అటవీశాఖ రేంజ్ పరిధిలో కలప మాఫియా ఉదంతాలు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నాయి. మండల పరిధిలోని కాకర్ల గ్రామ



2వ పేజీలో...

## రైజింగ్ విజన్ 2047 అమలులో విద్యుత్ శాఖ కీలక పాత్ర

**(మొదటి పేజీ తరువాయి..)**

డిప్యూటీ సీఎం, ఖమ్మం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో శుక్రవారం ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ..విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడానికి తీసుకోవాల్సిన చర్యలపై అందిన ప్రతి సలహా నోట్ చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఖమ్మం జిల్లా కలెక్టర్ కోరిన విధంగా భవిష్యత్తు అవసరాల దృష్ట్యా సబ్ స్టేషన్ల ఏర్పాటుకు స్టడీ చేసి ప్రతిపాదనలు తయారు చేయాలని డిప్యూటీ సీఎం తెలిపారు. ఖమ్మం జిల్లాలో పెరుగుతున్న పారిశ్రామిక అవసరాల దృష్ట్యా రెండు 400 కేవీ సబ్ స్టేషన్ లను మంజూరు చేస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. ఖమ్మం జిల్లా పరిధిలో 5 యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు మంజూరు చేశామని, ప్రతి యంగ్ ఇండియా స్కూల్ ఒక గ్రామం తలపిస్తుందని, కొత్త పారిశ్రామిక పార్కులను ఖమ్మం జిల్లాకు మంజూరు చేయడం జరిగిందని, వీటిని దృష్టిలో ఉంచుకొని విద్యుత్ పంపిణీ, రవాణా వ్యవస్థ బలోపేతం చేయాలని అన్నారు.విద్యుత్ స్తంభాలు, వైర్లు లూజుగా ఉండటం వల్ల ప్రాణ నష్టం జరగడానికి వీలు లేదని, పొలం బాట కార్యక్రమం కింద ప్రతివారం క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తూ నివారణ చర్యలు కట్టుదిట్టంగా చేపట్టాలని డిప్యూటీ సీఎం విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. వరదల, వర్షాల సమయంలో నీటిలోనే వెళ్లి మన విద్యుత్ సిబ్బంది పనిచేసి రికార్డు సమయంలో విద్యుత్ పునరుద్ధరణ చేస్తున్నారని అన్నారు.ప్రాణాలకు తెగించి పనిచేస్తున్న సిబ్బంది కృషి ఫలితాన్ని కొద్దిమంది తమ స్వార్థం కోసం చెడగొట్టకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు. అధికారులు, సిబ్బంది సంయుక్తంగా పని చేస్తూ విద్యుత్ శాఖకు మంచి పేరు తీసుకుని రావాలని అన్నారు. గతంలో సంవత్సరాలుగా పదోన్నతులు, బదిలీలు జరగలేదని, మన ప్రజా ప్రభుత్వంలో పదోన్న తులు, బదిలీలు పారదర్శకంగా జరిగాయని, ఇటీవల డైరెక్టర్ల నియామకం కూడా చేశామని అన్నారు. తెలంగాణ రైజింగ్ 2047 లక్ష్యం నెరవేరాలంటే విద్యుత్ శాఖ చాలా కీలకమని, ప్రతి రంగ అభివృద్ధికి నాణ్యమైన విద్యుత్ సరఫరా కీలకమని అన్నారు. 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రాష్ట్రం ఎదగాలని పాలసీలను రూపొందించుకొని ప్రభుత్వం సీరియస్ గా పని చేస్తుందని డిప్యూటీ సీఎం తెలిపారు.లైన్ మెన్ నుంచి సీఎండి వరకు ప్రతి ఒక్కరు తమ బాధ్యతను నిబద్ధతతో నిర్వహిస్తే మంచి ఫలితాలు మన విద్యుత్ శాఖ సాధిస్తుందని అన్నారు. ఎన్.పి.డి.సి.ఎల్. సిబ్బందికి యూనిఫామ్ అందించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. విద్యుత్ అంబులెన్స్ లను ట్రాన్స్ ఫార్మర్ తో సహా అవసరమైన సామాగ్రి, టెక్నీషియన్స్ తో ఏర్పాటు చేశామని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో కనీసం ఒక విద్యుత్ అంబులెన్స్ అందుబాటులో ఉండాలని అన్నారు. 1912 నెంబర్ ను ప్రజలలో విస్తృతంగా ప్రచారం చేయాలని, విద్యుత్ సమస్యలపై 1912 ద్వారా వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కారం కావాలని అన్నారు. డయల్ 1912 కు తానే స్వయంగా ఫోన్ చేసి పరిక్షిస్తానని డిప్యూటీ సీఎం అన్నారు. గృహ వినియోగదారులకు సరఫరాలో ఎక్కడా ఇబ్బందులు రావద్దని, వ్యవసాయ విద్యుత్ నూతన కనెక్షన్ దరఖాస్తులను త్వరగా మంజూరు చేయాలని అన్నారు. ఇందిరా సౌర గిరి జల వికాసం క్రింద సోలార్ పంప్ సెట్ల ద్వారా ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలకు సాగు నీరు అందించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇందిరా సౌర గిరి జల వికాసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని నీటి పారుదల మేజర్ కాల్వలు, భూముల వద్ద సోలార్ విద్యుత్ ప్యానల్స్, మీడియం ప్రాజెక్టుల వద్ద ఫ్లోటింగ్ సోలార్ ప్రాజెక్టు ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. దేవాదాయ భూములలో కూడా సోలార్ ప్రాజెక్ట్ ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. సోలార్ విద్యుత్ ఉత్పత్తి పెంచడం వల్ల తక్కువ ధరకు సరఫరా చేయవచ్చని తెలిపారు.పైలెట్ ప్రాజెక్టు క్రింద మహబూబ్ నగర్, ఖమ్మం జిల్లాలోని కొన్ని గ్రామాలలో పూర్తి స్థాయి సోలార్ విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకుంటామని అన్నారు. వ్యవసాయానికి కూడా ఆసక్తి గల వారికి సోలార్ విద్యుత్ పంపు సెట్లు ఏర్పాటుకు చర్యలు చేపట్టామని అన్నారు.గృహజ్యోతి లబ్దిదారులకు జీరో బిల్లు అందిస్తూ ప్రభుత్వం నెలకు ఆ కుటుంబానికి ఎంత బిల్లు ప్రభుత్వం చెల్లిస్తుందో తెలియజేయాలని డిప్యూటీ సీఎం తెలిపారు. ఎన్.పి.డి.సి.ఎల్. సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి మాట్లాడుతూ గత సమ్మర్ లో మనకు ఎక్కడా ఇబ్బంది రాలేదని, రాబోయే వేసవి కాలం కోసం ఇప్పటి నుంచే ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని అన్నారు. భారీ వర్షాల వల్ల ఎక్కడైనా సబ్ స్టేషన్ దెబ్బతింటే సత్వరమే ఇతర సబ్ స్టేషన్ నుంచి విద్యుత్ సరఫరా జరిగేలా వ్యవస్థ 90 శాతం పైగా ప్రాంతాల్లో ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు.ఎమర్జెన్సీ వాహనాలను అన్ని పరికరాలతో అందుబాటులో పెట్టుకున్నామని, వీటికి జీపీఎస్ ట్రాకింగ్ ఏర్పాటు చేశామని అన్నారు. ప్రతివారం పొలంబాట నిర్వహించి లూజు వైర్ల సమస్యలు పరిష్కరిస్తున్నామని తెలిపారు. విద్యుత్ ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు చేపట్టామని అన్నారు. గృహజ్యోతి పథకం క్రింద రెండు ఉమ్మడి జిల్లాలలో దాదాపు 10 లక్షలకు పైగా కుటుంబాలకు లబ్ధి పొందుతున్నారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 3 వేల కోట్ల రూపాయలను డిస్కంలకు ప్రభుత్వం గృహజ్యోతి క్రింద విడుదల చేస్తున్నదని అన్నారు. 54 కోట్లు ఖర్చుపెట్టి ప్రభుత్వ విద్యా సంస్థలకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు.విద్యుత్ సిబ్బందికి కోటి రూపాయల ప్రమాద బీమా కల్పించామని అన్నారు.ఈ సమావేశంలోజిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, విద్యుత్ శాఖ డైరెక్టర్ లు వి. మోహన్ రావు, వి. తిరుపతి రెడ్డి, టి. మధుసూదన్, సి. ప్రభాకర్, సీఈలు టి. సదర్ లాల్, కె. తిరుమల్ రావు, రాజు చౌహాన్, ఆర్ చరందాస్, ఉమ్మడి జిల్లా ఎస్.ఈ. లు, డి.ఈ. లు, ఏ.డీ.ఇ. లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వనం వీడి జీవనంలోకి

**(మొదటి పేజీ తరువాయి..)**

ఏర్పాటు చేసిన సమావేశంలో మొదట లొంగిపోయిన మావోయిస్టులకు రాజ్యాంగ ప్రతిని గులాబి పువ్వును అందజేసారు.రాయ్ పూర్ నుండి ప్రత్యేక హెలికాప్టర్ లో జగదల్ పూర్ కి వచ్చిన ముఖ్యమంత్రి సాయి సభా ప్రాంగణానికి చేరుకొన్నారు.ఈ సందర్భంగా అక్కడ పండుగ వాతావరణం కన్పించింది.లొంగిపోయిన మావోయిస్టులు ఆయుధాలను అప్పగించారు. అనంతరం జరిగిన సభలో సి.ఎం సాయి మాట్లడారు.లొంగిపోయిన నక్సల్స్ కు ప్రభుత్వం మూడేళ్ల పాటు ఆర్థిక సాయం అందిస్తుందని వీరందరూ పునరావాస పాలసీకి సంబంధించి పూర్తి ప్రయోజనాలు పొందుతారని అన్నారు.నివాసం ఉండటానికి ఇళ్ల భూమి ఇస్తామన్నారు. బస్తర్ ప్రాంతం ఇప్పుడిప్పుడే మార్పు కనిపిస్తుందని కరెంట్ రేషన్ ప్రజలకు చేరుతుందని రహదారులు సైతం నిర్మిస్తున్నామని అన్నారు. బస్తర్ సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

**నిర్ణిత సమయానికి లక్షాన్ని సాదిస్తాం.హోం మంత్రి విజయ్ శర్మ**

మార్చి 31,2026 నాటికి నక్సలిజాన్ని నిర్మూలించాలని కేంద్ర హోం మంత్రి అమిత్ షా లక్షంగా పెట్టుకున్నారని ఈ లక్షాన్ని నిర్ణీత సమయంలోపు సాదిస్తామని విజయ్ శర్మ అన్నారు.మాఢ్ డివిజన్ కమిటీ మొత్తం లొంగిపోయినట్లు తెలిపారు.ప్రభుత్వానికి కంటే సమాజం చాలా గొప్పదని నక్సలైట్లు గ్రహించారని అందుకే వారందరూ సమాజంలోనే లొంగిపోయే మార్గాన్ని ఎంచుకున్నారని వారందరికీ అభినందనలు తెలిపారు.



**అందరూ కలిసి సహరిస్తే బస్తర్ అభివృద్ధి : డిజిపి అరుణ్ గౌతమ్**

అటవి ప్రాంతంలో నివసిస్తున్న ఆదివాసీల కోసం పోరాడుతున్నారని నక్సల్స్ అనుకుంటున్నారని కాని వాస్తవానికి బస్తర్ ప్రజల కోసం పోరాటం లేదని నిజానికి వారికి హని చేస్తున్నారని చత్తీస్ ఘడ్ డిజిపి అరుణ్ దేవ్ గౌతమ్ అన్నారు.గత కొన్ని సంవత్సరాలుగా ఎటువంటి అభివృద్ధి కి నోచకోని బస్తర్ ప్రాంతం జరగబోయే అభివృద్ధి కి వారందరూ కలిసి సహకరిస్తే అభివృద్ధి చెందుతుందని అన్నారు.కాగా లొంగిపోయిన వారిలో 208 మంది మావోయిస్టులు ఉండగా వీరిలో 110 మహిళలు 98 మంది పురుషులు ఉన్నారు.వీరిలో 153 మంది ఆయుధాలతో లొంగిపోయారు.ప్రభుత్వానికి అప్పగించిన ఆయుధాలలో 18, ఏకే47 (18) యూజీబీఎల్23 ఐఎన్ఎస్ఏఎస్17 ఎస్ఎల్ఆర్ 4, 303 రైఫిల్స్ 36 మరికొన్ని హ్యాండ్ గన్లు ఉన్నాయి. మఢ్ డివిజన్ నుండి 156 మంది లొంగిపొగా దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ దళ సభ్యులు 50 మంది ఉన్నారు.

**ఆయుధాలే వీడాం ఉద్యమ పందా మర్చుకోం : ఆశన్న**

అనవరసరంగా సహచరుల ప్రాణాలు పోతున్నాయనే ఆయుధాలు వీడి లొంగిపోతున్నామే తప్పా బయపడి కాదన్నారు. ఆయుధాలు వీడినంత మాత్రాన ఉద్యమ పంథాలో ఎటువంటి మార్పు ఉండదని మావోయిస్టు అగ్రనేత కేంద్ర కమిటీ సభ్యుడు ఆశన్న లొంగిపోయే ఉందు మీడియా తన సుదీర్ఘ సందేశం ఇచ్చారు.ప్రస్తుత పరిస్థితి లో లొంగిపొవడమే సరైన మార్గమని లొంగిపోయే వారు ఉంటే తన వంతు సహాయక సహకారాలు అందిస్తానని మిగిలిన సహచరులకు సూచించారు.ఈ మేరకు ఓ ఫోన్ నెంబర్ ను సైతం తెలిపారు.ఉద్యమ బాట వీడి జనజీవనంలోకి వచ్చిన ఆశన్న కోసం కుటుంబ సభ్యులు ఎప్పుడు వస్తున్నాడో అన్న ఆశక్తితో ఎదురుచూస్తున్నట్లు తెలిసింది.కాగా లొంగిపోయిన నక్సల్స్ ప్రభుత్వం తరుపున అందాల్సిన తక్షణ సహాయం అందజేసారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ సావో బస్తర్ ఎంపి మహేష్ కశ్యప్ జగదల్ పూర్ ఎంఎల్ ఏ కిరణ్ దేవ్ చిత్రకూట్ ఎంఎల్ ఏ వినాయక్ గోయల్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి బంద్‌కు అంతా సిద్ధం

**(మొదటి పేజీ తరువాయి..)**

విజయవంతం చేసేందుకు ఫోకస్పెట్టాయి. అన్ని రాజకీయ పక్షాల మద్దతును కూడగట్టాయి. అధికార కాంగ్రెస్ పార్టీతోపాటు రాష్ట్రంలోని బిజెపి, భారత రాష్ట్ర సమితి, సిపిఎం, సిపిఐ, సిపిఐ ఎంఎల్, ఎమ్మార్పీ ఎస్, పలు ప్రజాసంఘాలు, పార్టీలు పెద్ద ఎత్తున ఈ బందుకు మద్దతిస్తున్నాయి. దీంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ మేరకు పోలీస్ శాఖ అన్ని రకాల చర్యలను తీసుకుంటుంది. బంద్‌తో ఉద్యమాన్ని ప్రారంభించి రిజర్వేషన్లు సాధించేవరకు క్రమానుగతంగా ఉద్యమాన్ని కొనసాగిస్తామని బీసీ సంఘాల నేతలు అన్నారు. విద్యాసంస్థల యాజమాన్యాలన్నీ కలిసి బంద్కు మద్దతు ఇవ్వాలని కోరారు. నేడు ప్రైవేట్ విద్యాసంస్థలకు ముందస్తుగానే సెలవు ప్రకటించారు. ప్రభుత్వ విద్యాసంస్థలు మాత్రం బంద్ ప్రారంభమైన తర్వాత బీసీ నేతలు వచ్చి ఆందోళన చేపడితే మూసివేయనున్నారు. ముందుగానే ప్రభుత్వ సంస్థలు మూసివేసే అవకాశం ఉండదు. వర్తక, వాణిజ్య సంస్థలు కూడా మూసివేయనున్నారు. ఆర్టీసీ బస్సులు శుక్రవారం అర్ధరాత్రికి డిపోలకు చేరనున్నాయి. నేడు ఉదయం బస్సులు నడపటం కష్ట సాధ్యం. పెద్ద ఎత్తున ర్యాలీలు, సమావేశాలు, సభలు నిర్వహించి రిజర్వేషన్ల సాధనకై చేపట్టాల్సిన కార్యాచరణను ప్రకటించనున్నారు. 42శాతం రిజర్వేషన్లపై హైకోర్టు స్టే ఇవ్వడము, సుప్రీం కోర్టులో దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్ తిరస్కరించడంతో ఇక బీసీలంతా ఉద్యమానికి సిద్ధమయ్యారు. ప్రభుత్వం కూడా కోర్టు ఆదేశాలను పాటించక తప్పలేదు. దీంతో రిజర్వేషన్ల సమస్య కోర్టు ఆదేశాల మేరకు పరిష్కారం చేసుకోవాలని నిర్ణయానికి ప్రభుత్వం వచ్చింది. వివిధ పార్టీలలోని బీసీ సంఘాలన్నీ ఒకే తాటిపైకి వచ్చి ఐక్య కార్యాచరణ ప్రకటించింది. వాస్తవంగా ఈనెల 9న బంధు నిర్వహించాలని అనుకున్నప్పటికీ బీసీ సంఘాల నేతలు సమావేశమై ఈ నెల 18న నిర్వహించాలని నిర్ణయించారు. అన్ని పార్టీల మద్దతు తీసుకొని, అందరినీ కలుపుకొని బందును పెద్ద ఎత్తున విజయవంతం చేసేందుకు గాను బీసీ నేతలు నేడు బందు విజయవంతం చేసేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. పోలీస్ శాఖ కూడా ఎక్కడ ఎలాంటి అవాంఛనీయసంఘటనలు చోటుచేసుకోకుండాగట్టిబందోబస్తు ఏర్పాటు చేస్తుంది.

## కలప మాఫియాకు సహకరిస్తున్నదెవరు...!?

**(మొదటి పేజీ తరువాయి..)**

ప్రాంతంలో అక్రమార్కులు కార్ఖానా ఏర్పాటు చేసుకొని ఆ ప్రాంతంలోని ఏళ్ల నాటి చెట్లను రంపాలతో ఖతం చేసి, కలపను దూరప్రాంతాలకు తరలిస్తున్నారు. ఈ దందా నెల రోజుల నుంచి జరుగుతున్నా కానీ బాధ్యత కలిగిన అటవీశాఖ యంత్రాంగం తెలిసినా తెలియనట్లు వ్యవహరిస్తోంది. అటవీ శాఖకు చెందిన ఓ అధికారి కనుసన్నల్లో కలప మాఫియా హల్ చల్ చేస్తుందనే ఆరోపణలు చర్చనీయాంశంగా మారాయి. నమ్మకం కలిగిన కొందరు కింది స్థాయి ఉద్యోగులతో పథకం ప్రకారం కలప మాఫియాకు అండగా నిలుస్తున్నారనే విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. తాజాగా శుక్రవారం మరో అక్రమం వెలుగు చూసింది. గుండెపుడి బీట్ పరిధిలోని ఎన్నో ఏళ్ల నాటి అటవీశాఖకు చెందిన జామాయిల్ ప్లాంటేషన్లో గుర్తుతెలియని దుండగులు ఇష్టారాజ్యంగా జామాయిల్ చెట్లను నరికేశారు. ఏపుగా ఎదిగిన దాదాపు 200కు పైగా జామాయిల్ చెట్లను గొడ్డళ్లతో నరికి ముక్కలు చేశారు. ఏ మాత్రం భయం లేకుండా అవసరమైన కలపను వాహనాల్లో గుట్టుచప్పుడు కాకుండా తరలించుకుపోయారు. అనంతారం గ్రామ పరిధిలో ఓ వ్యవసాయ పొలంలో విలువైన జామాయిల్ కలపను రహస్యంగా దుండగులు నిల్వ చేశారనే సమాచారం గురువారం సాయంత్రం బయటకు పొక్కింది. సమాచారం అటవీశాఖ ఉన్నతాధికారులకు కూడా అందడంతో స్పందించి విచారణ చేపట్టారు. గుండెపుడి బీట్ అటవీ ప్రాంతంలో, సీతారామ ప్రాజెక్టు కెనాల్ పక్కన ఏళ్లనాటి జామాయిల్ ప్లాంటేషన్లో ఇష్టారాజ్యంగా విలువైన చెట్లను నరికి, విలువైన కలపడం తరలించినట్లు గుర్తించారు. ఎత్తయిన చెట్లతో నిండుగా కళకళలాడే జామాయిల్ ప్లాంటేషన్లో మోడుబారిన చెట్లు దర్శనమిస్తున్నాయి. ప్లాంటేషన్లో ఎక్కడ చూసినా చెట్లను నరికిన ఆనవాళ్లే కనిపిస్తున్నాయి. కొంత మంది అటవీ ఉద్యోగులు కూడా కలప అక్రమానికి సహకరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అడవులతో పాటు, అటవీ సంపద రక్షణ కోసం నిరంతరం నిఘా ఉంచాల్సిన అటవీశాఖ నిర్లక్ష్యం కారణంగానే కలప మాఫియా ఆగడాలు పెరుగుతున్నాయనే వాదనలు వినిపిస్తున్నాయి. జిల్లాస్థాయి ఉద్యోగులు సమగ్ర విచారణ చేసి, బాధ్యులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# రైతు వేదికల నిర్వహణ గాలిలో దీపం

**రైతు వేదికలను..చుట్టుముట్టిన కష్టాలు.**
**.నిర్వహణ బిల్లులను విడుదల చేయడానికి చేతులు ఎత్తేసిన అధికారులు.**
**.నిధులు రాక భారమైన నిర్వహణ.**

*ఏన్కూరు, అక్టోబర్ 17, ప్రభాత వార్త*

:వ్యవసాయంలో సలహాలు..సూచనలు రైతుల ముంగిట్లోకే వచ్చాయి.సాగులో అ ధునాతన పద్ధతులు..పంటల సాగులో తీసుకోవలసిన జాగ్రత్తలు..ఇలా ప్రతి సమా చారం రైతులకు చేరువైంది.సాగుకు సంబంధించిన ఏ సమస్యకైనా మండల కేంద్రా నికే..జిల్లా కేంద్రానికో వెళ్లాల్సి న అవసరం లేకుండా తెలంగాణ ప్రభుత్వం ఊరూర రై తు వేదికలను అందుబాటులో తెచ్చింది.రైతులను రాజును చేయాలనే ఉద్దేశంతో ప్ర భుత్వం ముందుకు సాగుతుంది. క్షేత్ర స్థాయిలోని వ్యవసాయ రైతంగానికి మెరుగైన సూచనలు..సలహాలు అందించాలనే లక్ష్యముతో నిర్మించిన రైతు వేదికలను కష్టా లు చుట్టుముట్టాయి.కొండంత ఆశయముతో ఏర్పాటు చేసిన రైతు వేదికలలో నిర్వ హణ చార్జీలను చెల్లించడానికి సంబంధిత అధికార యంత్రాంగం విడుదల చేయక పోవడంతో మండలంలో నిర్మించిన రైతు వేదికల నిర్వహణ గాలిలో దీపంలా మారిం ది.ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతుల సంక్షేమానికి అమలు చేసే ప్రతి కార్యక్రమాన్ని రైతు వేదికల ద్వారానే రైతు లకు అవగాహన కల్పించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది..గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుల సంక్షేమం దృశ్య క్లస్టర్ గ్రామాల లో రైతు వేదికల నిర్మాణం చేపట్టింది.నాలుగు..ఐదు గ్రామాలు కలిపి క్లస్టర్ పాయిం ట్ లో రైతు వేదిక నిర్మాణం చేపట్టారు.ప్రతి ఐదు వేల ఎకరాల కు ఒక క్లస్టర్ ఏర్పా టు చేశారు.ఒక రైతు వేదిక నిర్మాణానికి 22 లక్షల రూపాయలు కేటాయించారు.వ్య వసాయశాఖ అధికారులు..రైతులకు అందుబాటులో ఉండి తగిన సూచనలు..సల హాలు ఇచ్చేందుకు గాను..శిక్షణా తరగతుల నిర్వహణకు గాను బృహత్కర లక్ష్యం తో లక్షల రూపాయలను వెచ్చించి రైతు వేదికలు ఉపయోగపడేలా నిర్మించారు.20 21సంవత్సరంలో క్లస్టర్ గ్రామాలలో రైతు వేదికల నిర్మాణం జరిగింది.వేదికల నిర్వ హణకు



ప్రభుత్వం ప్రతినెల నిధులు విడుదల చేయాల్సి ఉంది.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిధులు విడుదల చేయకపోవడంతో సమస్యలు ఏ ర్పడుతున్నాయి.రైతు వేదికల నిర్వహణ అధికారులకు భారంగా తయారైంది.ప్రతి నెల తొమ్మిది వేల రూపాయలు నిర్వహణకు గత ప్రభుత్వం నిధులు విడుదల చే సింది.ప్రస్తుతం ఆనిధులను నిలుపుదల చేయడంతో నిర్వహణ లోపం కారణంగా రైతు వేదికలు అద్వాన స్థితికి చేరుకుంటున్నాయి.తమ సొంత ఖర్చులతో రైతు వే దికలను స్థానిక మండల విస్తరణ అధికారులే (ఏఈవో)నిర్వహించుకోవలసిన పరిస్థి తులు నెలకొన్నాయి.రైతు వేదిక పరిసరాలను శుభ్రం చేసేందుకు నియమించిన కా ర్మికులు రాక పోవడంతో ఏఈవోలే అన్ని పనులు చేసుకుంటున్నారు

.రోజు తాళం తీ యడం..గదులను శుభ్రం చేసుకుంటున్నారు. మండలంలో జన్నారం..నాచారం..తి మ్మా రావుపేట.. లచ్చగూడెం..ఏన్కూరు..తూత క్కలింగన్నపేట గ్రామాలలో రైతువేది కలు ఉన్నాయి.రైతులకు వ్యవసాయంలో సాంకేతిక సలహాలు..సూచనలు ఇవ్వడ ము తో పాటు సీజన్ వారీగా పండించే పంటలకు వచ్చే తెగుళ్ల నివారణకు తీసుకో వలసిన సస్య రక్షణ చర్యలు అందించాలనే లక్ష్యంతో రైతు వేదికలను ప్రభుత్వ ఏ ర్పాటు చేసింది.రైతు వేదికల నిర్వహణ లోపం కారణంగా ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు.కొన్ని చోట్ల గ్రామాలకు దూరంగా రైతు వేదికల నిర్మాణం చేపట్టడంతో రక్ష ణ కొరబడింది.కనీసం మంచినీటి సౌకర్యం కల్పించే నాధుడే కరువయ్యారు.వ్యవ సాయ శాఖ అధికారులే సొంత ఖర్చులు భరించి రైతు వేదికలను నిర్వహించాల్సి న పరిస్థితి నెలకొంది.రైతు వేదిక నిర్వహణ గాను ప్రతి నెల ఒక్కొక్క రైతు వేదికకు 90 00 వేలు రూపాయలు ప్రతి నెల మంజూరు చేయాల్సి ఉంటుంది.కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు మంజూరు చేయకపోవడంతో వ్యవసాయ శాఖ అధికారులు రైతు వేదికల నిర్వహణ విషయంలో ఇబ్బందులు పడుతున్నారు.ప్రభుత్వ పథకాల అమలతో పా టు..రైతు లకు సీజన్ వారి ఇచ్చే సలహాలు..సూచనలు రైతు వేదికలో సమావేశం ఏ ర్పాటు చేసి వివరిస్తున్నారు.ఒక్కొక్క రైతు వేదిక నిర్వహణకు ప్రతినెల 9000 వేల రూపాయలను విడుదల చేసేందుకు అప్పటి ప్రభుత్వం అనుమతి ఇచ్చింది.ఆ మేర కు జీవోలు ఆదేశాలు కూడా జారీ అయ్యాయి.ఇటీ వల రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా రుణ మాఫీ..రైతు భరోసా..వంటి కార్యక్రమాలపై రాష్ట్రస్థాయి మంత్రులతో పా టు జిల్లా ఉన్నతాధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు అవగాహన కల్పిం చే కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన విషయం పాఠకులకు విదితమే.ఇంతటి ప్రాధాన్య త కలిగిన రైతు వేదికల నిర్వహణకు నయా..పైసా నిధులు లేకపోవడంతో 36 నెల లుగా సమస్యల సుడిగుండం నడుమ ఏఈఓ లు ఉన్నతాధికారుల ఆదేశాలను..ఖా తర చేయకుండా నెట్టుకు రావలసిన దుస్థితి మండలంలో నెలకొంది.ఇది ఇలా ఉండ గా గతంలో రైతు వేదికల నిర్వహణకు ఒక్కొక్క రైతు మీదకు నెలకు 3000 వేలు రూపాయలు చొప్పున 2020 ఏప్రిల్ వరకు చెల్లించింది.వచ్చే 3000 వేలు రూపాయ లు ఏ మూలకు సరిపోవటం లేదంటూ..కనీసం విద్యుత్ సరఫరా పొందిన బిల్లులకు బి ల్లులు చెల్లించని దుస్థితి దాపురించిం దని..పాలక పెద్దల దృష్టికి సమస్యను తీసుకు పోవడంతో మరో 6000 వేలు రూపాయలు పెంచుతూ అప్పటి బీఆర్ ఎస్ ప్రభుత్వము నిర్ణయం తీసుకుంది.2022 ఆగస్టు నెల వరకు ప్రతి నెల రైతు వేదిక ని ర్వహణ కు 9000 రూపాయలు చొప్పున విడుదల చేసింది.విడుదలైన నిధులతో రై తు వేదికలు నిర్వహించే సమావేశాలలో పాల్గొనటానికి వచ్చిన రైతులకు టీ..బిస్కె ట్లతో పాటు నీటి సరఫరాకి ఎంతో ఉపయోగపడుతుండేవి.36 నెలలుగా రైతు వేది కల నిర్మాణాలకు నిధులు విడుదల చేయకపోవడంతో లక్షలాది రూపాయలు బకా యిలు పేరుకు పోతున్నాయి.క్షేత్రస్థాయిలో రైతులకు ఎంతో ఉపయోగకరమైన మె లకువలు అందిస్తున్న రైతు వేదికల నిర్వహణకు నెలలు తరబడి నుంచి..ప్రభుత్వ ము నుంచి డబ్బులు విడుదల చేయకపోవడంతో క్షేత్రస్థాయిలోని విస్తరణ సిబ్బంది నర కయాతన అనుభవిస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి క్షే త్ర స్థాయిలో పేరుకుపోయిన బకాయి నిధులను వెంటనే చెల్లించాలని అన్నదాతలు, రైతు సంఘాలు..ఏఈవోలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## బంద్ విజయవంతం కోసం బీసీల బైక్ ర్యాలీ



*ఆలేరు, అక్టోబర్ 17, ప్రభాతవా*

స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 18న జరుగనున్న రాష్ట్ర బంద్‌ను విజయవంతం చేయాలని పిలుపునిస్తూ, శుక్రవారం ఆలేరు పట్టణంలో బీసీ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా బీసీ సంఘాల నాయకులు మాట్లాడుతూ. బీసీలకు కల్పించిన 42 శాతం రిజర్వేషన్లతో ఎన్నికలు జరగాలని, ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసిన అనంతరం వేలాదిమంది నామినేషన్లు దాఖలు చేశారని, అయితే రిజర్వేషన్లపై హైకోర్టు ఇచ్చిన స్టే బీసీ వర్గాలపై తీవ్ర అన్యాయం చేశిందని ఆవేదన వ్యక్తం చేశారు.బీసీలను అవమానించే రాజకీయ పార్టీలకు ప్రజలు తగిన బుద్ధి చెబుతారని, రాజకీయ రిజర్వేషన్లకు 50 శాతం సీలింగ్ వర్తించదని వారు పేర్కొన్నారు. ఈనెల 18న జరగనున్న రాష్ట్ర బంద్‌ను అన్ని వర్గాల ప్రజలు విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీసీ సంఘం ఆలేరు నియోజకవర్గ అధ్యక్షులు పేరపు రాములు, నియోజకవర్గ కన్వీనర్ కవిడే మహేందర్, నాయకులు మంగ నర్సింహులు, ఆర్. జనార్ధన్, చెక్క వెంకటేష్, గంగుల శ్రీనివాస్, పుట్ట మల్లేష్, పూల నాగయ్య, మామిడాల బిక్షపతి, కే. మెడీ ఉప్పలయ్య, కళ్లిపోడు వయ్య, మొరిగాడి చంద్రశేఖర్, పద్మ సుదర్శన్, పరిగెల రాములు, కొల్లూరి రాజయ్య, గుండు జగన్మోహన్, చిరబోయిన కొమురయ్య, బొమ్మకంటి బాలరాజు, మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## రాష్ట్ర బంద్ కు వడ్డెర సంక్షేమ సంఘం మద్దతు



*కామేపల్లి, అక్టోబర్ 17 ప్రభాతవార్త:*

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించా లని కోరుతూ శనివారం నిర్వహిస్తున్న తెలంగాణ వ్యాప్త రాష్ట్ర బంద్ కు వడ్డెర సంక్షేమ సంఘం సంపూర్ణ మద్దతును ప్రకటిస్తున్నట్లు వడ్డెర సంక్షేమ సంఘం జిల్లా నాయకులు, కామేపల్లి మండల అధ్యక్షులు రాయల వీరన్న స్పష్టం చేశారు.బంద్ విజయవంతం కోరుతూ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ప్రచార కార్యక్రమం మండల వ్యాప్తంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వీరన్న మాట్లాడుతూ రాబో వు స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలను బీసీలకే కేటాయించాలని కోరారు.బంద్ లో బీసీ శ్రేణులంతా అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయా లని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా,మం డల,గ్రామ బాధ్యులు ఉప్పతల రాము, దేవేండ్ల కోటేశ్వరరావు,గుంజి నరసింహా రావు,దేవేండ్ల ఉదయ్,డి.పవన్,సాయి, టి.నాగరాజు,రజక సంఘ బాధ్యులు మంత్రాల నాగరాజు,మల్లారపు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ల బంద్‌కు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు

*తల్లాడ, అక్టోబర్ 17, ప్రభాతవార్త*



బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు కాంగ్రెస్ కట్టుబడి ఉందని, నేడు జరిగే రాష్ట్ర బంద్‌కు పార్టీ తమ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని కాంగ్రెస్ పార్టీ బిసి సంఘం మాజీ మండల అధ్యక్షులు రావుల గోపిగౌడ్ పిలుపునిచ్చారు. శుక్రవారం తల్లాడలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 42 శాతం రిజర్వేషన్ల అమలుకోసం కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్దితో కృషిచేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రధాని మోడి బీసీ రిజర్వేషన్ల ఆమోదంకు కృషిచేయాలని ఆయన డిమాండ్ చేశారు. అన్ని పార్టీలు సంపూర్ణ మద్దతు ప్రకటించి, రిజర్వేషన్ల సాధనకు అందరు పాలు పంచుకోవాలని గోపి గౌడ్ పిలుపునిచ్చారు.

## 42% బిసి రిజర్వేషన్లకు సిపిఎం మద్ధతు



*తల్లాడ, అక్టోబర్ 17, ప్రభాతవార్త*

42% బిసి రిజర్వేషన్లకు సిపిఎం పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని సిపిఎం మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు తెలిపారు. శుక్రవారం కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరిని వ్యతిరేకిస్తూ సిపిఎం పార్టీ తల్లాడ మండల కమిటి ఆధ్వర్యంలో నిరసన ర్యాలి నిర్వహించి అంబేద్కర్ మోమోరాండం సమర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నల్లమోతు మోహన్‌రావు, పులి కృష్ణయ్య, కళ్యాణపు కృష్ణయ్య, రాజబోయిన సైదులు, చల్లా నాగేశ్వరరావు, సత్తెనపల్లి నరేష్, షేక్ మస్తాన్, గుంటుపల్లి వెంకటయ్య, నన్నే సాహెబ్, పులి వెంకట నర్సయ్య, కృష్ణయ్య, ఓర్సు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## 2 లక్షల విలువైన కలప పట్టివేత

చర్ల, అక్టోబర్ 17, ( ప్రభాతవార్త ):

చత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా మజ్జూరు కొత్తపల్లి నుండి గోదావరి పరివాహక ప్రాంతమైన గ్రామం అయిన సబ్బంపేటకు ట్రాక్టర్ పై అక్రమంగా తరలిస్తున్న 11 టేకు దిమ్మలను విశ్వసనీయ సమాచారం మేరకు గురువారం అర్ధరాత్రి ఎఫ్ ఎస్ ఓ రాజేష్ బీట్ ఆఫీసర్ బాలాజీ లు సిబ్బంది సహకారంతో పట్టుకున్నారు. పట్టుబడ్డ టేకు దిమ్మెల విలువ 2 లక్షల రూపాయల విలువ ఉంటుందని రేంజి అధికారి కృష్ణ తెలిపారు.ఎంతో చాకచక్యంగా టేకు కలపను పట్టుకున్న సిబ్బందిని ఆయన అభినందించారు.






## ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై పరిశీలన

దుమ్ముగూడెం ప్రభాతవార్త:





జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశాల మేరకు దుమ్ముగూడెం మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై దుమ్ముగూడెం తహసిల్దార్ మామిడి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాల ఏర్పాట్లపై శుక్రవారం ధాన్యం కొనుగోలు కేంద్ర స్థలాలను ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా దుమ్ముగూడెం క్రాస్ రోడ్డు వద్ద పిఎసిఎస్ అధికారులతో కలిసి పరిశీలించారు కేంద్రాలను శుభ్రపరచాలని సిబ్బందిని తహసిల్దార్ ఆదేశించారు ములకపాడు వద్ద గతంలో ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు అలాగే ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తే చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో గిరిధావర్ కల్లూరి వెంకటేశ్వరరావు పలువురు రెవెన్యూ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## బీసీ సంఘాల రాష్ట్ర బంద్‌కు బిఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు...

భద్రాచలం టౌన్ ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వం జీవోల పేరుతో బీసీ రిజర్వేషన్లు కల్పిస్తామని కాలయాపన చేస్తూ బీసీలను మోసం చేస్తుందని.. తక్షణమే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని న్యాయస్థానాల ద్వారా కాలయాపన చేస్తూ ప్రజలను మభ్యపెడుతున్న ప్రభుత్వానికి వ్యతిరేకంగా నేడు జరిగే బీసీ సంఘాల తెలంగాణ రాష్ట్ర బంద్ కు... భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) భద్రాచలం మండల కమిటీ సంపూర్ణ మద్దతు తెలపడంతో పాటు బంద్ లో ప్రత్యక్షంగా పాల్గొని బీసీ ఉద్యమానికి అండగా ఉంటుందని మండల పార్టీ కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్,మండల పార్టీ కో. కన్వీనర్ రేపాక పూర్ణచందర్ రావు తెలిపారు.

## మీడియా పై వేధింపులు తగదు...

భద్రాచలంక్రైమ్, ప్రభాతవార్త :




ప్రజల తరపున పోరాడుతున్న సాక్షి మీడియా గొంతు నొక్కడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మరో సారి పోలీసులు ద్వారా ప్రయత్నించింది. ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కల్తీ మద్యం పై సాక్షి లో ప్రచురిమైన వార్తకు సంబంధించి గడిచిన ఐదు రోజుల్లో మూడు సార్లు సాక్షి ఎడిటర్ ఆర్. ధనుంజయ రెడ్డి కి నోటీసులు అందజేయడానికి ఏకంగా హైదరాబాద్ లోని ప్రధాన కార్యాలయం కు వెళ్లి మరి నోటీసులు ఇచ్చారు. ఇలా సాక్షి యాజమాన్యం తో పాటు ఎడిటర్ ధనుంజయ రెడ్డిని, సాక్షి సంస్థ లో పనిచేస్తున్న విలేకర్ల పై ఏపీ ప్రభుత్వం కక్ష కట్టి వ్యవహరిస్తున్న తీరుకు నిరసనలో భాగంగా శుక్రవారం భద్రాచలం పట్టణంలోని అంబేడ్కర్ సెంటర్ లో భద్రాచలం కు చెందిన వివిధ జర్నలిస్ట్ సంఘాల నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి సాక్షి తో పాటు ఎడిటర్ ధనుంజయ రెడ్డి పై పెట్టిన తప్పుడు కేసులను ఎత్తివేయాలని, పత్రికా స్వేచ్ఛను కాపాడాలని, వార్త సోర్స్ గోప్యతను కాపాడాలని, జర్నలిస్టుల హక్కులను కాపాడాలని నిరసనలు తెలిపి, అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ప్రెస్ క్లబ్ అఫ్ భద్రాచలం అధ్యక్షులు, తెలంగాణ ఐజేయూ కమిటీ సభ్యులు బీ.వీ రమణా రెడ్డి, జిల్లా కార్యదర్శి ఆనంద్ మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సాక్షి ఎడిటర్ ధనుంజయ రెడ్డి అకారణంగా వేధింపులకు గురిచేస్తూ సాక్షి కార్యాలయాల్లోకి జొరబడుతూ దౌర్జన్యానికి పాల్పడటాన్ని జర్నలిస్టుల లోకమంతా ఏకగ్రీవంగా ఖండిస్తున్నదని, ఇలాంటి సంఘటనలు పట్టిక స్వేచ్ఛ కు గొడ్డలిపెట్టులాంటిదని, ఎడిటర్ స్థాయి వ్యక్తిని నిర్బంధించటం, ఆయన పై ఒత్తిడి తీసుకొనిరావడం, కేసులు పెట్టడం, నోటీసులకు సంబంధించిన వివరణ ఇచ్చే సమయం కూడా ఇవ్వకుండా కక్షపూరితంగా వ్యవహరించడం చాలా దారుణం అని, ప్రతి ఒక్క జర్నలిస్ట్ దీని పై స్పందించి, అందరూ ఐక్యంగా ఎదుర్కోవాలి, పత్రికా స్వేచ్ఛకు ఉన్నటువంటి నిబంధనలు కూడా కాలరాస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ధనుంజయ రెడ్డి పై పెట్టిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేసీ, భద్రాచలం సబ్ కార్యాలయంలో వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమం లోప్రింట్ మీడియా జర్నలిస్టులు సాక్షి జిల్లా బ్యూరో కృష్ణ గోవింద్, భద్రాచలం సాక్షి ఆర్సీ జక్కిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, దుద్దుకూరి జ్ఞానేందర్, సత్యానంద్, దిలీప్,దుర్గా ప్రసాద్ రెడ్డి, బొల్లె రాంబాబు, విజయ్, రంజిత్ నాయక్, బండారి మహేష్ ,కాటా సత్యం, మురళి, రవికుమార్, సాయి కౌశిక్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు ఈశ్వర్, ప్రసాద్ యాదవ్, ప్రేమ్, నాగేశ్వరరావు, జగన్,

## విద్య విజయానికి మార్గదర్శి

- కృషి విజయానికి మూలం

- ప్రిన్సిపాల్ చిన్న

బూర్గంపహాడ్, అక్టోబర్ 18, ప్రభాతవార్త:




బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యార్థిని సుంకర మేఘన మొలకలపల్లి మండలం తిమ్మంపేటకు చెందిన విద్యార్థిని నీట్ పరీక్షలో అర్హత సాధించడంతో ఆమె ఎంబీబీఎస్ లో ఉచితంగా సీటు సాధించి నందుకు ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ చిన్న అధ్యక్షతన శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మేఘన నిరంతర సాధనకు ప్రతీక, రోజువారి క్రమబద్ధమైన పఠాన0తో ఏ లక్ష్యమైనా సాధించవచ్చును అని ఆమె నిరూపించింది. భవిష్యత్తులో సమాజానికి సేవ చేసే ఉత్తమ వైద్యురాలిగా ఎదగాలని ఆకాంక్షించారు .సమావేశంను ఉద్దేశించి కళాశాల తెలుగు ఉపాధ్యాయులు నాగేశ్వరరావు ప్రసంగిస్తూ కష్టపడి చదివిన వారికి, లక్ష్యాన్ని స్పష్టంగా పెట్టుకుని, రోజువారి లక్ష్యాలను నిర్దేశించు కొని వాటిని పూర్తి చేసుకుంటూ, క్రమశిక్షణతో, సమయపాలనతో ముందుకు వెళ్లే విద్యార్థులకు విజయం దక్కుతుందని తెలిపినారు. ఈ కార్యక్రమంలో మేఘన తల్లి శ్రావణి, అధ్యాపక బృందం, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు .

## బీసీ సంఘాల రాష్ట్ర బంద్‌కు బీజేపీ మద్దతు

భద్రాచలం టౌన్ ప్రభాతవార్త :

బీసీలు చేపట్టిన రాష్ట్ర బంద్ కు భారతీయ జనతా పార్టీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని ఆ పార్టీ నేతలు శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం జీవోల పేరుతో బీసీ రిజర్వేషన్లు కల్పిస్తామని కాలయాపన చేస్తూ బీసీలను మోసం చేస్తుందని, తక్షణమే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని,న్యాయస్థానాల ద్వారా కాలయాపన చేస్తూ ప్రజలను మభ్యపెడుతున్న ప్రభుత్వానికి వ్యతిరేకంగా నేడు జరిగే బీసీ సంఘాల తెలంగాణ రాష్ట్ర బంద్ కు భారతీయ జనతా పార్టీ బీజేపీ భద్రాచలం మండల కమిటీ సంపూర్ణ మద్దతు తెలపడంతో పాటు బంద్ లో ప్రత్యక్షంగా పాల్గొని బీసీ ఉద్యమానికి అండగా ఉంటుందని బీజేపీ మండల అధ్యక్షులుముత్యాల శ్రీనివాస్,మండల ప్రధాన కార్యదర్శి చెల్లుబోయిన వెంకన్న,పేరం ఉపేందర్, బీజేపీ సీనియర్ నాయకులు ములిశెట్టి రామ్ మోహన్ రావు తెలిపారు.



## రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించడమే లక్ష్యం

**బూర్గంపహాడ్, అక్టోబర్ 18, ప్రభాతవార్త:** రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించడమే లక్ష్యమని ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ టీ భరత్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మోరంపల్లిబంజర్ గ్రామంలో నాణ్యమైన విత్తనం కార్యక్రమంలో వరి పంటలో డబ్ల్యూజియల్ 44 సిడ్స్ రకం పై క్షేత్ర దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనం అందించాలనే ముఖ్య ఉద్దేశంతో జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, తెలంగాణ ప్రభుత్వం సంయుక్తంగా క్వాలిటీ సీడ్ ఫర్ విలేజ్ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్రం మొత్తంలో నిర్వహించి, దానిలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో వరి రకాలు డబ్ల్యూజియల్ 44, డబ్ల్యూజియల్ 1537 అదే విధంగా పెసరలో ఎంజిజి 295 రైతులకు 834 కిట్లను అందించడంలో కృషి విజ్ఞాన కేంద్రం కీలక పాత్ర పోషిస్తుందన్నారు. అదే విధంగా వరిలో చీడ పీడల యాజమాన్యం గురించి, వరిలో నేరుగా వెదజల్లే పద్ధతుల గురించి వివరించారు. అనంతరం డాక్టర్ హేమ శరత్ చంద్ర మాట్లాడుతూ కృషి విజ్ఞాన కేంద్రం రైతులకు సేవ చేయడానికి, వివిధ రకాల సాంకేతిక పద్ధతుల్ని, సమయానుగుణంగా శిక్షణ కార్యక్రమాలతో పాటు నాణ్యమైన వంగడాలని అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో భాగంగా డబ్ల్యూజియల్ 44 సిడ్స్ రకం వేసిన క్షేత్రాన్ని శాస్త్రవేత్తలు సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో నాగవైష్ణవి, రైతులు కైపు సుబ్బిరామిరెడ్డి, బత్తుల రామకొండరెడ్డి, గాదె నర్సిరెడ్డిలు పాల్గొన్నారు.



## సింగరేణి ప్రైవేట్ కాన్వేయన్స్ డ్రైవర్ల వేతనాలు పెంపుదల

కొత్తగూడెం, అక్టోబర్ 17 ప్రభాతవార్త:

సింగరేణి కొత్తగూడెం కార్పొరేట్ పరిధిలో అధికారులకు కన్వేయన్స్ వాహనాలు పై పనిచేస్తున్న ఆల్ డిపార్మెంట్స్ ప్రైవేటు డ్రైవర్ల వేతనాలను పాత వాహనాలకు ప్రస్తుత వేతనాలపై 12 శాతం, నూతనంగా వచ్చిన హోండా సిటీ వాహనాల డ్రైవర్లకు నెలకు 18000 చొప్పున వేతనాలు చెల్లించేట్లుగా ఒప్పందం కుదిరింది. దీనికి సహకరించిన ప్రైవేటు వాహన యజమానులకు, ఐక్యంగా నిలబడిన డ్రైవర్లకు సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ఏఐటీయూసీ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య, ఉపాధ్యక్షులు కేడబ్ల్యు క్రిస్టఫర్ లు అభినందనలు తెలిపారు. శుక్రవారం నాడు కొత్తగూడెం కార్పొరేట్ లోని ప్రాజెక్టు ప్లానింగ్ కార్యాలయం వద్ద జరిగిన వాహన యజమానులకు డ్రైవర్స్ యూనియన్ కు చర్చలలో ఒక అంగీకారానికి వచ్చి ఒప్పందం చేసుకొని అట్టి ఒప్పంద పత్రాలను ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ప్రదర్శించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు యర్రగాని కృష్ణయ్య, కిస్టాఫర్, ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పి రాజేష్ లు మాట్లాడుతూ... సింగరేణి కార్పొరేట్ పరిధిలో మొదటిసారిగా ఒక యూనియన్ ద్వారా అగ్రిమెంట్ చేసుకోవడం జరిగిందని తెలిపారు. అలాగే సింగరేణిలో పెండింగ్ లో ఉన్న



అడక్ పేమెంట్ డబ్బులు సమస్యను తక్షణమే పరిష్కరించాలని,ప్రతి నెల బిల్లులు పెండింగ్ లో లేకుండా వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ ఒప్పందంలో ప్రతి సంవత్సరం దసరా నుండి దసరాకు 500 చొప్పున పెంచాలని, డ్రైవర్ల అందరికీ సంవత్సరానికి ఒక జత యూనిఫామ్ బట్టలు ఇవ్వాలని, ప్రజల ప్రతినెల 7వ తేదీ నుండి పదవ తేదీలో గా వేతనాలు చెల్లించాలని, డ్రైవర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఒప్పందం జరిగినట్టుగా నాయకులు తెలిపారు. ప్రభుత్వం జీవోలను సవరించినప్పుడు తిరిగి ఒప్పందం చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. ఈ కార్యక్రమంలో వాహన యజమానులు అసోసియేషన్ తరపున పి రాజేష్, రాము, ప్రభాకర్ రెడ్డి, కే రామానుజము, కే శ్రీనివాస్, జి నగేష్, డి సునీల్, డ్రైవర్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు జై మధు కుమార్, ఈ ప్రవీణ్ కుమార్ నాయకులు లక్ష్మీనారాయణ,శ్రీనివాస్, రామకృష్ణ, సతీష్,రహిమాన్, వంశీ,రామస్వామి,పూర్ణ, ముక్తార్, కే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## రేపు ఉమ్మడి జిల్లా రైఫిల్ షూటింగ్ జట్టు ఎంపికలు...

### - సర్టిఫికెట్లు లేకపోతే నో ఎంట్రీ

కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 17 ప్రభాతవార్త:

ఉమ్మడి ఖమ్మం జిల్లా అండర్ 14,17,19 బాల,బాలికల రైఫిల్ షూటింగ్ ఎంపికలను ఆదివారం ఉమ్మడి ఖమ్మం జిల్లా సెలెక్షన్స్ నిర్వహించనున్నారని, ఉమ్మడి ఖమ్మం జిల్లాల విద్యాశాఖాధికారులు శ్రీజ, నాగలక్ష్మి లు ఒక ప్రకటనలో తెలిపారు. అండర్ 14 క్రీడాకారులు 6వ తరగతి నుండి ఆ పైన చదువుతూ 01.01.20012 తరువాత జన్మించిన వారై ఉండాలని, అండర్ 17 క్రీడాకారులు 01.01.2009 తరువాత జన్మించి ఉండాలని, అదే విధంగా అండర్ 19 క్రీడాకారులు 01.01.2007 తరువాత జన్మించి ఉండాలని తెలిపారు. క్రీడాకారులు ఆదివారం ఉదయం 9 గంటలకు శ్రీరామచంద్ర డిగ్రీ కళాశాల కొత్తగూడెంలో హాజరు కావాలని, అందరు స్టడీ సర్టిఫికేట్, ఫోటో తో కూడిన ఎలిజిబిలిటీ ఫామ్ తో హాజరు కావలెను. తీసుకొని రాని వారిని ఎట్టి పరిస్థితులలోనూ ఎంపికలకు అనుమతించబడరని ఖమ్మం జిల్లా పాఠశాలల క్రీడా కార్యదర్శి వాసిరెడ్డి నరేష్ కుమార్, యాస రామారావు లు ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్నటువంటి వ్యాయామ ఉపాధ్యాయులు,వ్యాయామ దర్శకులు అందరు కూడా ఈ నియమ నిబంధనలను పాటిస్తూ క్రీడాకారుల తో హాజరు కాగలరని మరిన్ని వివరాలకు 78422 66833, 9951274678 నెంబర్లను

## మత్తు పదార్థాలను అరికట్టడంలో సహకరించండి

### - కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్

కొత్తగూడెం క్రైమ్, అక్టోబర్ 17 ప్రభాతవార్త:



గంజాయి వంటి మత్తు పదార్థాలను అరికట్టడంలో పోలీసులకు సహకరించాలని కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ అన్నారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు చైతన్యం డ్రగ్స్ పై యుద్ధం లో భాగంగా కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో గురువారం రాత్రి రైల్వే స్టేషన్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. నార్కోటిక్స్ డాగ్స్ బృందాలను కూడా ఈ తనిఖీలకు ఉపయోగించారు. అనంతరం రైల్వే స్టేషన్ ఆవరణలో అవగాహనా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీస్ అధికారులు, సిబ్బందితో పాటు స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ... మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే అనర్ధాల గురించి వివరించారు.తల్లిదండ్రులు తమ పిల్లల కదలికలను ఎల్లప్పుడూ గమనిస్తూ ఉండాలని సూచించారు.ఎంతో మంది యువకులు మత్తుకు బానిసలై తమ జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని అన్నారు.ఎవరైనా గంజాయిని అమ్మినా,రవాణా చేసినా అట్టి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల సమాచారం తెలిస్తే వెంటనే పోలీస్ వారికి సమాచారం అందించాలని కోరారు. అనంతరం అక్కడ పాల్గొన్న అధికారులు, సిబ్బంది, స్థానికులు చైతన్యం డ్రగ్స్ పై యుద్ధం ప్రతిజ్ఞ చేశారు.




## బీసీ బందుకు న్యూడెమోక్రసీ సంపూర్ణ మద్దతు

కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 17 ప్రభాతవార్త:

బి సి రిజర్వేషన్ బిల్లు 42 శాతం 9వ షెడ్యూల్లో చేర్చాలని రాజ్యాంగ సవరణ ద్వారా ఈ బిల్లును ఆమోదింప చేయాలని కోరుతూ అన్ని బీసీ సంఘాలు శనివారం తెలంగాణ రాష్ట్ర బంద్ కు పిలుపునివ్వటం జరిగింది. ఈ బంద్ కు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వర్ రావు సంపూర్ణ మద్దతు తెలియ చేశారు. పట్టణ ముఖ్య ప్రజాసంఘాల ఆఫీస్ బ్యారర్ సమావేశం కే సూర్య అధ్యక్షతన జరగగా గౌని నాగేశ్వరరావు ప్రసంగిస్తూ... బీసీ రిజర్వేషన్ 42 శాతం బిల్లు ఎన్నికల ప్రాతిపదిక నే కాకుండా అది ఒక సామాజిక న్యాయంగా విద్య,ఉద్యోగ రంగంలో ఇది చట్టబద్ధతగా కల్పించబడాలని దానికోసం అందరం పోరాడాల్సిన అవసరం ఉందని వారు అన్నారు. వాస్తవానికి నేటి పరిస్థితులకు అనుగుణంగా జరిగిన సర్వేలకు అనుగుణంగా




52 శాతం నుంచి 56 శాతం కు రావలసిన బీసీ రిజర్వేషన్లు 42 కు నెట్టి చాటలో తవుడు పెట్టి కుక్కల్ని ఎగేసినట్టుగా పాలకులు వ్యవహరిస్తున్నారని వారు అన్నారు. ఏ పార్టీ కూడా ఈ బిల్లుకు వ్యతిరేకం కాదని చెబుతూనే ఎక్కడ ఆమోదించకుండా చేస్తున్న పరిస్థితిని కూడా అర్థం చేసుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజాసంఘాల నాయకులు కే సూర్య,సాయిరాం,వివేక్,సాగర్ మల్లిక్,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కార్మికుల సమస్యలపై మడమ తిప్పేదిలేదు

### - బొగ్గు బ్లాకుల ప్రవేటి కారణను అడ్డుకుంటాం

### - ఎమ్మెల్యే కునంనేని సాంబశివరావు

రుద్రంపూర్, అక్టోబర్ 17 ప్రభాతవార్త:

ఏఐటీయూసీ గౌరవాధ్యక్షులు, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ఏరియాలోని వీ కే సీ ఎం, పీవీకే 5 గనుల్లో విస్తృతంగా పర్యటించి అనంతరం కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కునంనేని సాంబశివరావు ను కార్మికులు, అధికారులు శాలువాతో ఘనంగా సన్మానించారు. సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... సింగరేణి కార్మిక సమస్యల పట్ల మడమ తిప్పకుండా పోరాడుతామనిసమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలకు కార్మికులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. సింగరేణి లో ప్రైవేటీకరణను అడ్డుకుంటామని తేల్చిచెప్పారు. సింగరేణి మనుగడ కాపాడాలి అంటే కొత్త బొగ్గు బ్లాకులు రావాలి అని అన్నారు. అదేవిధంగా సొంత ఇంటి పథకం అమలు చేయాలని కార్మికులకు ఇన్కమ్ టాక్స్ రద్దు కొరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మీద ఉద్యమాలకు కార్మికులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ నాయకులు శేషగిరి రావు, విఠల్ రావు, రాజ్ బహద్దూర్ గౌర్, యూనియన్ కొమురయ్య లు దశాబ్దాల కిందటే చేసిన పోరాటాల ఫలితంగా దీపావళి బోనస్, లాభాల వాటా, పెన్షన్ స్కీమ్ లు సాధించుకున్న విషయాన్ని గుర్తుచేశారు. మెడికల్ ఇన్వాలిడేషన్ నిలుపుదల సరైనదికాదని వెంటనే మెడికల్ బోర్డు ఏర్పాటు చేసి కార్మికుల వారసులకు



ఉద్యోగాలు ఇవ్వాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ విధానాల పట్ల ఆకర్షితులైన పలువురు కార్మికులు ఎమ్మెల్యే కునంనేని సాంబశివరావు ఆధ్వర్యంలో యూనియన్ లో చేరారు. అనంతరం నూతన కొత్తగూడెం ఏరియా జి ఎం కార్యాలయాన్ని సందర్శించారు, ఈ సందర్భంగా కొత్తగా ఏర్పాటు కాబోతున్న వీ కే ఓ సి, కార్మికుల అంతర్గత బదిలీలు ఏరియాలోని పలు కార్మిక సమస్యలను పరిష్కరించాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి సాబిర్ పాషా, ఏఐటీయూసీ అదనపు ప్రధాన కార్యదర్శి మిరియాల రంగయ్య, సెంట్రల్ కార్యదర్శి వంగ వెంకట్,ఏరియా బ్రాంచ్ కార్యదర్శి మల్లికార్జున్, కార్పొరేట్ బ్రాంచ్ కార్యదర్శి రమణమూర్తి, సెంట్రల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి జీ వీరాస్వామి,సత్తుపల్లి కార్యదర్శి సుధాకర్, సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు వాసిరెడ్డి మురళి,సలిగంటి శ్రీనివాస్, ఆఫీస్ బ్యారర్స్ సందబోయిన శ్రీనివాస్ ,ఎస్ నాగేశ్వరరావు, హీరాలాల్, పిట్ కార్యదర్శులు హుమాయూన్, మధుకృష్ణ, కమల్, ఏం ఆర్ కే ప్రసాద్,సురేందర్, సీనియర్ నాయకులు,బండారి మల్లయ్య,మండల రాజేశ్వరరావు, మెంగన్ రవి,కోటి,కుర్రు రమేష్,బనోత్ రమేష్,సాయిపవన్,బండివెంకటరమణ, కుమారకృష్ణ,క్రాంతి,మురళి కుమార్,మహిళా కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ కేసులతో అణచివేతలు మానాలి

కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 17 ప్రభాతవార్త:

సాక్షి పత్రిక ఎడిటర్ ఆర్. ధనంజయరెడ్డిపై అక్రమ కేసులు పెట్టడం, ఆపై విచారణ పేరుతో నిర్బంధకాండను విధించి, ఏపీ ప్రభుత్వం కలానికి సంకెళ్లు వేసే విధంగా ప్రవర్తిస్తుందని వక్తలు తెలిపారు. ధనుంజయరెడ్డిపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని, నిర్బంధ విచారణను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ సాక్షి ఆధ్వర్యంలో కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహం దగ్గర శుక్రవారం వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, వివిధ చానళ్ళు, పత్రికా విలేకరుల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. తొలత ఏపీ ప్రభుత్వ తీరును ఖండిస్తూ నాయకులు చేసిన నినాదాలతో పోస్ట్ ఆఫీస్ సెంటర్ మార్మోగింది. ఈ కార్యక్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ జర్నలిస్టులు, వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు, అడ్వకేట్లు, సిపిఐ నాయకులు, కుల సంఘాల నాయకులు, న్యూ



## టెన్నిస్‌లో అన్నం ప్రతిభ..



**పాల్వంచ టౌన్, అక్టోబర్ 17 ప్రభాతవార్త:**

ఆల్ ఇండియా సీనియర్ టెన్నిస్ అసోసియేషన్ రాంకింగ్ మ్యాచ్ లు విజయవాడ వేదికగా జరిగాయి. వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన టెన్నిస్ క్రీడాకారులు 35+, 45+, 55+, 65+, 75+ విభాగాలలో పాల్గొన్నారు. పాల్వంచ టెన్నిస్ అసోసియేషన్ నుండి సీనియర్ ఆటగాళ్ళు అన్నం వెంకటేశ్వర్లు, కబీర్దాస్,భాస్కర్ రావు, కృష్ణారావు,సతీష్ ,వంశీ లు సింగిల్స్ మరియు డబుల్ లో వారి క్రీడా నైపుణ్యతను చాటుతూ క్వాటర్ ఫైనల్స్ కబీర్దాస్ ,భాస్కరరావు, వంశీయులు చేరగా సెమీఫైనల్ లో కృష్ణారావు, సతీష్ లు వెళ్లారు. డబుల్స్ విజేతగా అన్నం వెంకటేశ్వర్లు, కె వి ఎన్ మూర్తి నిలిచారు.అన్నం వెంకటేశ్వర్లు ఈ ఏడాదిన అనేక టోర్నమెంటులో పాల్గొని 4 విజేత బహుమతులతో పాటు, 3 రన్నర్స్ బహుమతులతో అందుకున్నారు. ఈ విజయం కేవలం విజయం కాదుఇది ఒక ప్రకటన, క్రీడలో అనుభవజ్ఞుడిగా, మీ అభిరుచి, పట్టుదల, అసమానమైన అంకితభావం పాల్వంచ ఏ టి పి కి స్ఫూర్తినిస్తుంది. తోటి క్రీడాకారుడు కె వి ఎన్ మూర్తి ని సమన్వయం చేసుకుంటూ విజయం సాధించుకున్నాం. ఆల్ ఇండియా టెన్నిస్ టోర్నమెంట్ విజయం పాల్వంచ ఏ టి పి విజయం అని అన్నం వెంకటేశ్వర్లు చెప్పారు.

## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**ములకలపల్లి అక్టోబర్ 17 ప్రభాతవార్త :**

మండల పరిధిలోని రామచంద్రాపురం ప్రాథమికోన్నత పాఠశాల నుండి బదిలీ మరియు ప్రమోషన్లపై వెళ్లిన ఉపాధ్యాయులకు శుక్రవారం పాఠశాల ఆవరణలో ఘనంగా సన్మానించడం జరిగింది. పాఠశాలకు విశేష సేవలు అందించిన ఉపాధ్యాయులకు ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు, సిబ్బంది తమ కృతజ్ఞతను తెలియజేశారు. జగన్నాధపురం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు వెంకట నర్సమ్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ రాథోడ్ లు వారికి శాలువాతో సన్మానం చేశారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ రాథోడ్ మాట్లాడుతూ బదిలీ, ప్రమోషన్ సాధారణమని, కానీ పాఠశాల, పూర్వ విద్యార్థులు, గ్రామస్తులతో అనుబంధం చిరకాలం గుర్తుండిపోతుందని అన్నారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు వెంకట నర్సమ్మ ఇంత మంచి సిబ్బందితో కలిసి పని చేయడం తన అదృష్టంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ములకలపల్లి పి.ఆర్.టి.యు. మండల ప్రధాన కార్యదర్శి తేజావత్ వెంకటయ్య, చందర్, రాజేంద్రప్రసాద్, కిషన్, బీమల రాంబాయి, విజయ, వెంకట నర్సమ్మ, జయమ్మ, చుక్కమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

## పేదరిక నిర్మూలన ద్వారా మెరుగైన జీవితం

- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.రాజేందర్



**పాల్వంచ క్రైమ్, అక్టోబర్ 17 ప్రభాతవార్త:**

పేదరిక నిర్మూలన ద్వారా మెరుగైన సమాజ స్థాపన జరుగుతుందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.రాజేందర్ అన్నారు. శుక్రవారం పాల్వంచ మండలంలోని కుంటి నాగులగూడెంలో జరిగిన న్యాయ అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగ పాల్గొన్నారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతు నిరుద్యోగం, చదువుకోవాల్సిన వయసులో పనికి వెళ్లడం లాంటి ప్రధానమైన కారణాలు పేదరికను సూచిస్తాయని తెలిపారు. ఆర్థిక అసమానతలు తగ్గించడం, దారిద్రరేఖకు దిగువన ఉన్న వారికి సంక్షేమ పథకాలు అందించడం ద్వారా పేదరికం తగ్గించవచ్చు అని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. గ్రామాలలో బాల్య వివాహాలను నిషేధించాలని కోరారు. పేదరికంను తగ్గించడం కోసం మహిళలు డ్వాక్రా గ్రూపులో చేరడం, స్వయం సహాయక ఉపాధి అవకాశాలను కల్పించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది తోట మల్లేశ్వర రావు, పాల్వంచ టౌన్ ఎస్ఐ జీవన్ రాజ్, పారా లీగల్ వాలంటీర్స్ బాడీసా బిక్షమయ్య, ఎం. జానకిరామ్, కె.వీరభద్రం,ఆర్. పి నాగమణి, గ్రామ పెద్దలు దశరాజు, రమేష్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి డిక్లరేషన్‌కు కట్టుబడే ఉన్నాం...

- రాష్ట్ర బంద్‌కు కాంగ్రెస్ శ్రేణులు కదలి రావాలి
- రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



**పాల్వంచ టౌన్, అక్టోబర్ 17 ప్రభాతవార్త:**

కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన కామారెడ్డి డిక్లరేషన్ కు కట్టుబడే ప్రభుత్వం 42 శాతం బీసీ రిజర్వేషన్ రూపుదిద్దిందని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. స్థానిక అయ్యప్ప నగర్ లోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కొత్వాల మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు తీర్మానించిందని, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దీనిని వ్యతిరేకించిందని అన్నారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ బీసీ జేఏసీ ఈ నెల 18వ తేదీన తెలంగాణ బంద్ కు పిలుపునిచ్చిందని, పి.సి.సి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మద్దతు ప్రకటించారని కొత్తగూడెం నియోజకవర్గంలోని కాంగ్రెస్ శ్రేణులు బంద్ ను విజయవంతం చేసేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కొత్వాల అన్నారు. ఈ సమావేశంలో మాజీ జడ్పిటిసి సభ్యులు ఎర్రంశెట్టి ముత్తయ్య, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పైడిపల్లి మహేష్ కాంగ్రెస్ నాయకులు కావర్తి వెంకటాచారి,చింతా నాగరాజు, ఉండేటి శాంతి వర్ధన్,ఎస్.కె చాంద్ పాషా,డిష్ నాగేశ్వరరావు,కాపా శ్రీను,ఎస్.కె గద్దర్ భాషా,కటుకూరి శేఖర్ బాబు,బట్టు ప్రవీణ్, బట్టు వీరు, తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం

- సన్మానించిన రమేష్ రాథోడ్



**పాల్వంచ రూరల్, అక్టోబర్ 17 ప్రభాతవార్త:**

మండల పరిధిలోని ప్రాథమికోన్నత పాఠశాల రామచంద్రాపురంలో గతంలో పని చేసిన టీచర్లు గుగులోత్ కృష్ణ, భూక్యా వినోద,జానకిలను, ప్రమోషన్ పై వెళ్లిన సురేష్ బానోత్ లను జగన్నాధపురం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు వెంకట నర్సమ్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ రాథోడ్ లు సన్మానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ రాథోడ్ మాట్లాడుతూ... బదిలీ లేదా ప్రమోషన్ ప్రతి ఉద్యోగి జీవితంలో సాధారణమని కానీ, పాఠశాలతో పూర్వ విద్యార్థులతో ఆ గ్రామస్తులతో ఉండే అనుబంధం చిరకాలం గుర్తుండిపోతుందని తెలియజేస్తూ శాలువాతో సన్మానం చేసినారు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు వెంకట్ నర్సమ్మ మాట్లాడుతూ ఇంత మంచి స్టాఫ్ తో కలిసి పని చేయడం నా అదృష్టం అని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో ములకలపల్లి పి ఆర్ టి యు మండల ప్రధాన కార్యదర్శి తేజావత్ వెంకటయ్య, చందర్, రాజేంద్రప్రసాద్, కిషన్,బీమల రాంబాయి, విజయ, వెంకట నర్సమ్మ, జయమ్మ, చుక్కమ్మ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు,,




## మంచిని ఆస్వాదిస్తు, చెడును తృజించాలి...

- త్రివేణిలో ముందస్తు దిపావళి సంబరాలు

**లక్ష్మీ మ్రదేవిపల్లి, అక్టోబర్ 17 ప్రభాతవార్త:**



స్థానిక లక్ష్మీ మ్రదేవిపల్లిలోని త్రివేణి పాఠశాలలో ముందస్తుగా దీపావళి వేడుకలు విద్యార్థుల ఆనందోత్సాహాలతో వెల్లివిరిసాయి. చెడుపై మంచి విజయమే సూచికగా ఈ వేడుకలు నిర్వహిస్తారని మంచిని ఆస్వాదిస్తు, చెడును తృజించాలని, బాణా సంచా పేల్చేటప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలని త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ గొల్లపూడి జగదీష్ ఉద్బోదించాడు. ఈ కార్యక్రమంలో పాఠశాల సి.ఆర్.ఓ. కాట్రగడ్డ మురళీ కృష్ణ, ప్రిన్సిపాల్స్ వి. సూర్యనారాయణ మూర్తి, శ్రీనివాస్ సింగ్, నేతాజీ మరియు వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య, ఫాతిమా, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



## జోనల్ స్థాయి గిరిజన క్రీడలు ప్రారంభం..

- ముగిసిన బాలుర క్రీడలు...
- నేడు బాలికలకు పోటీలు...

**పాల్వంచ టౌన్, అక్టోబర్ 17 ప్రభాతవార్త:**



ఐటిడిఎ భద్రాచలం ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ ఆదేశాల మేరకు పాల్వంచ జోనల్ స్థాయి గిరిజన క్రీడలు మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసాని వేదికగా శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఈ క్రీడలను ఐటిడిఏ ఏ సి ఎం ఓ కీసర రమేష్ స్పోర్ట్స్ ఆఫీసర్, బొల్లి గోపాలరావు, ఏ టి డి ఓ చంద్రమోహన్ ప్రారంభించారు. ఈ క్రీడలలో కిన్నెరసాని రేగళ్ల తండా, సర్వారం,పాల్వంచ ఆశ్రమ పాఠశాలల బాలురు పాల్గొన్నారు. ఈ జోనల్ స్థాయిలో కబడ్డీ ఖో ఖో, అథ్లెటిక్స్ క్యారమ్స్ చెస్ మరియు వాలీబాల్ పోటీలలో 210మంది క్రీడాకారులు పాల్గొన్నారు.క్రీడలు మానసిక ఉల్లాసానిస్తాయని, క్రీడా స్ఫూర్తితో క్రీడాకారులు ఆడాలని వక్తలు పేర్కొన్నారు. పాల్వంచ జోనల్ స్థాయి గిరిజన క్రీడలు బాలురవి ముగిసాయని, శనివారం బాలికల క్రీడలు ప్రారంభమవుతాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి డి లు బాలసుబ్రమణ్యం, నగేష్, నర్సయ్య, గోపాల్ రావు, సైదులు, రాంబాబు,అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



## అక్రమ ఇసుక రవాణాపై కట్టుదిట్టమైన చర్యలు

### - మున్నేరు వాగు వద్ద ట్రాక్టర్లు పోకుండా గాడిని తీయించిన పోలీసులు



ప్రభాతవార్త ముదిగొండ:

ముదిగొండ మండలం గంధసిరి సమీపంలో ఉన్న మున్నేరు వాగు వద్ద అక్రమ ఇసుక రవాణాను అడ్డుకునేందుకు పోలీసులు చర్యలు ముమ్మరం చేశారు. సీఐ మురళి ఆదేశాల మేరకు, అక్కడి ఏఎస్ఐ సాంబశివరావు సిబ్బంది తో కలసి జెసిబి సహాయంతో ట్రాక్టర్లు దొడ్డి దారిన వాగులోకి దిగకుండా ఉండేందుకు గాడిని తీశారు.ఇసుక అక్రమ రవాణాను నియంత్రించేందుక పోలీసులు తీసుకున్నటువంటి ఒక ముందస్తు చర్యగా పోలీసులు తెలిపారు. ఈ ప్రాంతంలో అక్రమ రవాణా కోసమే రోడ్డు తయారు చేయడంతో దానిని పూర్తిగా తొలగించి ట్రాక్టర్లు వాగు వైపు వెళ్లకుండా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ మురళి మాట్లాడుతూ, "అక్రమ ఇసుక రవాణాపై కఠినంగా వ్యవహరిస్తామని. నియమాలు ఉల్లంఘించి ఇసుక రవాణాకు పాల్పడితే ఎవ్వరినీ వదిలే ప్రసక్తే లేదు అని. స్థానికులు కూడా తమకు సహకారం అందించి, ఇలాంటి కార్యకలాపాలపై సమాచారం ఇవ్వాలి" అని కోరారు.

## కాంగ్రెస్ శ్రేణులతో ఏఐసిసి పరిశీలకుని సమావేశం

### - డిసిసి అధ్యక్షుని ఎంపికపై అభిప్రాయ సేకరణ



మధిర అక్టోబర్ 17 ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీ సంస్థాగత ఎన్నికల్లో భాగంగా ఏఐసీసీ పర్యవేక్షకుడు మహేంద్రన్ శుక్రవారం మధిర కు వచ్చారు. పట్టణంలోని రెడ్డి గార్డెన్స్ కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మధిర ఎర్రుపాలెం బోనకల్ మండలాల పరిధిలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఎన్నికకు సంబంధించి ముఖ్య నాయకుల నుండి అబ్జర్వర్ మహేంద్ర అభిప్రాయ సేకరణ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాల దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ సమావేశంలో మహేంద్రన్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్య పద్ధతిలో పార్టీ నాయకత్వం బాధ్యతలను పార పారదర్శకమైన రీతిలో అప్పగించడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీకి విధేయులుగా పనిచేస్తున్న వారిని గుర్తించి సముచిత స్థానం కల్పించడం బాధ్యతగా కొనసాగుతూ వస్తున్నదని ఇదే పరంపర ప్రస్తుతం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుని ఎంపికలో కొనసాగుతుందన్నారు. పలువురు నాయకులు మహేంద్రన్ ను కలిసి వారి అభిప్రాయాలను లిఖితపూర్వకంగా మోఖికంగా వెల్లడించారు.

## భరత్ విద్యాసంస్థల్లో ఘనంగా ఆరెంజ్ డే వేడుకలు



మధిర అక్టోబర్ 17 ప్రభాతవార్త :

భరత్ విద్యా సంస్థలలో శుక్రవారం ఆరెంజ్ డే, ముందస్తు దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భరత్ విద్యాసంస్థల డైరెక్టర్ విద్యాలతా వెంకట రెడ్డి మాట్లాడుతూ, ఆరెంజ్ రంగులో ఉండే క్యారెట్లు ఏ విటమిన్ కలిగి ఉండి కంటి చూపుకు ఎంతో మేలు చేస్తాయని, బత్తాయిలలో విటమిన్ సీ ఉండి రోగ నిరోధక శక్తి కి పని చేస్తుందని వాటిని ప్రతిరోజు ఆహారంలో తీసుకోవాలని పిల్లలకు తెలియజేశారు. అలాగే ప్రజాకంటకుడు నరకాసురుడు అనే రాక్షసుణ్ణి వధించినటువంటి రోజును దీపావళిగా జరుపుకుంటారని ఆ వేడుకలు కూడా విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులతో కలసి ఘనంగా నిర్వహించి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం జింకల కోటేశ్వరరావు, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం. టి. ఉమాదేవి, ఐఐటీ ఇన్చార్జెస్ కటికల రవీందర్ రెడ్డి, బెల్లంకొండ స్రవంతి, ఆర్ట్ టీచర్, వి.పూజిత, ధనుష్ మేడం, ప్రశాంతి, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్‌పై బిజెపి ప్రభుత్వం రాజకీయ కుట్ర..

### - సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దహనం



మధిర అక్టోబర్ 17 ప్రభాతవార్త:

బీసీ రిజర్వేషన్ల పై శుక్రవారం సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన చలో రాజ్‌భవన్ పిలుపులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్లను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అడ్డుకోవడాన్ని నిరసిస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వైయస్సార్ జంక్షన్ వద్ద దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి మదపల్లి గోపాలరావు, జిల్లా నాయకులు దీవెన వీరయ్య మాట్లాడుతూ, రిజర్వేషన్లపై బిజెపి ఆడుతున్న నాటకాన్ని ఆపి కేంద్రం వెంటనే 42 శాతం రిజర్వేషన్లు అమలు బిల్లును ఆమోదించాలని, పార్లమెంట్‌లో చట్టాన్ని తీసుకురావాలని, 9వ షెడ్యూల్‌లో రిజర్వేషన్ల ఏర్పాటుకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర శాసనసభలో బీసీ రిజర్వేషన్ల బిల్లును బీజేపీ ఆమోదిస్తూనే కేంద్రంలో మాత్రం అడ్డుకుంట్ను దన్నారు. తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన బిల్లును గవర్నర్ సంతకం పెట్టకుండా అడ్డుకోవటం దుర్మార్గమైన సిగ్గు సేటు చర్యన్నారు.ఆ పార్టీ నాయకులు, ఎంఎల్‌ఏలు, ఎంపీలు, కేంద్ర మంత్రులు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురాకుండా బిసి ని ప్రధానమంత్రినీ చేసింది బిజెపి పార్టీ అని గొప్పలు చెప్పుకుంటూ బీసీ రిజర్వేషన్ పై రాజకీయ కుట్రలు చేస్తున్నారని విమర్శించారు . రాష్ట్ర ప్రభుత్వం కులగణన చేసి అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదించి గవర్నర్‌కు, రాష్ట్రపతికి పంపితే ఉద్దేశ్యపూర్వకంగానే ఎలాంటి ఉత్తర్వులు రాకుండా, బీసీలకు రిజర్వేషన్లు అమలుకాకుండా కేంద్ర ప్రభుత్వం అడ్డుకుంటున్నటున్నదనీ విమర్శించారు. దీని ఫలితంగా స్థానిక సంస్థలు ఎన్నికలు కూడా వాయిదాపడ్డాయన్నారు. ఈబిల్లుపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని కేంద్ర ప్రభుత్వంపై పోరాడితేనే సమస్య పరిష్కారమవుతుందన్నారు, ఈ దిశగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ రూపొందించాలని డిమాండ్ చేశారు.పార్లమెంట్‌లో బిల్లును, రాష్ట్రంలో ఆర్డినెన్స్‌ను ఆమోదించకుండా అడ్డుకుంటున్న కేంద్ర బీజేపీ ప్రభుత్వాన్ని నిరసిస్తూ ఈ నెల రేపు 18న జరిగే బీసీ జేఏసీ రాష్ట్రబంద్ జయప్రదానికి సీపీయం సంపూర్ణ మద్ధతునిస్తుందని తెలియజేశారు. బంద్ జయప్రదంకు పార్టీ శ్రేణులకు, బీసీ వర్గాలకు, సామాజిక శక్తులు, విద్యా సంస్థలు, వ్యాపారస్తులు, సహకరించి బంద్ ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పడకంటి మురళి, మందడపు ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.




## బీసీ రిజర్వేషన్ బిల్లును గవర్నర్ అడ్డుకోవడం సిగ్గుచేటు..

### - బస్టాండ్ సెంటర్లో దిష్టిబొమ్మ దగ్ధం

చింతకాని ప్రభాతవార్త అక్టోబర్ 17:



బీసీ రిజర్వేషన్లపై శుక్రవారం జరుగుతున్న బంద్ పిలుపులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్లను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అడ్డుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని సిపిఎం మండల కార్యదర్శి రాచ బంటి రాము.. తెలిపారు. స్థానిక చింతకాని బస్టాండ్ సెంటర్లో బీసీ రిజర్వేషన్ అమలు చేయడం చేయకపోవడంపై ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ కేంద్రం ప్రభుత్వం వెంటనే 42 శాతం రిజర్వేషన్ బిల్లును ఆమోదించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర శాసనసభలో బీసీ రిజర్వేషన్లు బిల్లును బిజెపి ఆమోదిస్తూనే కేంద్రంలో మాత్రం అడ్డుకుంటుందన్నారు తెలంగాణ అసెంబ్లీలో ఆమోదించిన బిల్లును గవర్నర్ సంతకం పెట్టకుండా అడ్డుకోవడం దురదృష్టకరమన్నారు ఆ పార్టీ నాయకులు ఎంపీలు ఎమ్మెల్యేలు కేంద్ర మంత్రులు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురాకుండా బీసీని ప్రధానమంత్ర చేసిందనీ బిజెపి పార్టీ గొప్పలు చెప్పుకుంటూ బిసి రిజర్వేషన్ పై రాజకీయ కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు వత్సవాయి జానకి రాములు గడ్డం కోటేశ్వరరావు గడ్డం రమణ లింగం కోటి మడుపల్లి కిరణ్ బాబు కిలారి కిరణ్ జల్లేపల్లి పుల్లయ్య రౌతు అప్పారావు కమిటీ బాధ్యతలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ అండర్ గ్రౌండ్ కేబుల్ పనుల కై పరిశీలన

మధిర అక్టోబర్ 17 ప్రభాతవార్త:



మధిర పట్టణంలో రూ.28 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న విద్యుత్ అండర్ గ్రౌండ్ లైన్లో ఏర్పాటు పనుల ప్రారంభ ప్రక్రియను ఆ శాఖ ఉన్నత అధికారులు శుక్రవారం పరిశీలించారు. ఆత్కూర్ క్రాస్ రోడ్డు నుండి మెయిన్ రోడ్డు మీదగా నందిగామ బైపాస్ రోడ్డు వరకు నిర్మాణం చేయనున్న అండర్ గ్రౌండ్ కేబుల్ పనులు ప్రారంభించే క్రమంలో టీజీ ఎస్పీడీసీఎల్ డైరెక్టర్ ఆఫ్ ప్రాజెక్ట్స్ వంగూరి మోహన్ రావు క్షేత్రస్థాయిలో శాఖ సిబ్బందితో కలిసి పరిశీలించారు. త్వరలో గౌరవ డిప్యూటీ సీఎం విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క చేతుల మీదగా శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించుకునే దశలో ఈరోజు విద్యుత్ శాఖ డైరెక్టర్ పూర్తిస్థాయిలో నిర్వహణ పనులను పరిశీలించారు. వీరితోపాటు పర్చేస్ చీఫ్ ఇంజనీర్ తిరుమల రావు , వైరా డివిజన్ డి ఈ బండి శ్రీనివాసరావు , ఎం ఆర్ టి అండ్ కన్స్ట్రక్షన్స్ డిఈ బద్రు పవార్ , మధిర సబ్ డివిజన్ ఏడిఈ ఎం. అనురాధ గారు, మధిర పట్టణ ఏఈ ఎస్. అనిల్ కుమార్ తదితర విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# వనం వీడి జీవనంలోకి...

- లొంగిపోయిన మూడేళ్లపాటు ఆర్థిక సాయం
- ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయి
- జనజీవనంలోకి వచ్చిన వారి సహరిస్తాం
- హోం మంత్రి విజయ్ శర్మ
- ఆయుధాలు వీడామే తప్పా ఉద్యమ పంధా మర్చుకోం
- అగ్రనేత ఆశన్న

**చర్ల, అక్టోబర్ 17, ( ప్రభాతవార్త ):**

వనం వీడి జనంలోకి వచ్చిన మావోయిస్టు అగ్రనేత తక్కెళ్లపల్లి వాసుదేవరావు ( ఆశన్న ) రూపేస్ సౌత్ బస్తర్ డివిజన్ కమిటీ సభ్యులు రాజమన్ రనిత బాస్కర్ మీనా ప్రసాద్ తో సహ వివిధ కేడర్లకు చెందిన 218 మావోయిస్టులు ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయి ఉప ముఖ్యమంత్రి అరుణ్ సావో హోం మంత్రి విజయ్ శర్మ డిజిపి అరుణ్ దేవ్ గౌతమ్ సమక్షంలో శుక్రవారం లొంగిపోయారు. బీజాపూర్ కాంకేర్ లో ఆయుధాలతో లొంగిపోయిన వారందరినీ మూడు ప్రత్యేక బస్సుల్లో జగ్దల్ పూర్ తరలించారు. ఆశన్నకు ప్రత్యేక వాహనం సమకూర్చారు. అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో మొదట లొంగిపోయిన మావోయిస్టులకు రాజ్యాంగ ప్రతిని గులాబి పువ్వును అందజేసారు. రాయ్ పూర్ నుండి ప్రత్యేక హెలీకాప్టర్ లో జగదల్ పూర్ కి వచ్చిన ముఖ్యమంత్రి సాయి సభా ప్రాంగనానికి చేరుకొన్నారు. ఈ సందర్భంగా అక్కడ పండుగ వాతావరణం కన్పించింది. లొంగిపోయిన మావోయిస్టులు ఆయుధాలను అప్పగించారు. అనంతరం జరిగిన సభలో సి.ఎం సాయి మాట్లడారు. లొంగిపోయిన నక్సల్స్ కు ప్రభుత్వం మూడేళ్ల పాటు ఆర్థిక సాయం అందిస్తుందని వీరందరూ పునరావాస పాలసీకి సంబంధించి పూర్తి ప్రయోజనాలు పొందుతారని అన్నారు. నివాసం ఉండటానికి ఇళ్లు భూమి ఇస్తామన్నారు. బస్తర్ ప్రాంతం ఇప్పుడిప్పుడే మార్పు కనిపిస్తుందని కరెంట్ రేషన్ ప్రజలకు చేరుతుందని రహారాలు సైతం నిర్మిస్తున్నామని అన్నారు. బస్తర్ సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

## నిర్ణిత సమయానికి లక్షాన్ని సాదిస్తాం

- హోం మంత్రి విజయ్ శర్మ





మార్చి 31, 2026 నాటికి నక్సలిజాన్ని నిర్మూలించాలని కేంద్ర హోం మంత్రి అమిత్ షా లక్షంగా పెట్టుకున్నారని ఈ లక్షాన్ని నిర్ణీత సమయంలోపు సాదిస్తామని విజయ్ శర్మ అన్నారు. మాఢ్ డివిజన్ కమిటీ మొత్తం లొంగిపోయినట్లు తెలిపారు. ప్రభుత్వానికి కంటే సమాజం చాలా గొప్పదని నక్సలైట్లు గ్రహించారని అందుకే వారందరూ సమాజంలోనే లొంగిపోయే మార్గాన్ని ఎంచుకున్నారని వారందరికీ అభినందనలు తెలిపారు.

## అందురూ కలిసి సహరిస్తే బస్తర్ అభివృద్ది

- డిజిపి అరుణ్ గౌతమ్

అటవి ప్రాంతంలో నివసిస్తున్న ఆదివాసీల కోసం పొరాడుతున్నారని నక్సల్స్ అనుకుంటున్నారని కాని వాస్తవానికి బస్తర్ ప్రజల కోసం పోరాటం లేదని నిజానికి వారికి హని చేస్తున్నారని చత్తీస్ ఘడ్ డిజిపి అరుణ్ దేవ్ గౌతమ్ అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఎటువంటి అభివృద్ధి కి నోచుకోని బస్తర్ ప్రాంతం జరగబోయే అభివృద్ధి కి వారందరూ కలిసి సహకరిస్తే అభివృద్ధి చెందుతుందని అన్నారు. కాగా లొంగిపోయిన వారిలో 208 మంది మావోయిస్టులు ఉండగా వీరిలో 110 మహిళలు 98 మంది పురుషులు ఉన్నారు. వీరిలో 153 మంది ఆయుధాలతో లొంగిపోయారు. ప్రభుత్వానికి అప్పగించిన ఆయుధాలలో 18, తిరీ47 ( 18 ) గిబితీలి 23 ,విళీతిళీ 17 ళీలిళి 4, 303 రైఫిల్స్ 36 మరికొన్ని హ్యాండ్ గన్లు ఉన్నాయి. మఢ్ డివిజన్ నుండి 156 మంది లొంగిపొగా దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ దళ సభ్యులు 50 మంది ఉన్నారు.

## ఆయుధాలే వీడాం ఉద్యమ పందా మర్చుకోం: ఆశన్న

అనవరసరంగా సహచరుల ప్రాణాలు పొతున్నాయనే ఆయుధాలు వీడి లొంగిపొతున్నామే తప్పా బయపడి కాదన్నారు. ఆయుధాలు వీడినంత మాత్రాన ఉద్యమ పంథాలో ఎటువంటి మార్పు ఉండదని మావోయిస్టు అగ్రనేత కేంద్ర కమిటీ సభ్యుడు ఆశన్న లోంగిపొయే ఉందు మీడియా తన సుదీర్ఘ సందేశం ఇచ్చారు. ప్రస్తుత పరిస్థితి లో లోంగిపొవడమే సరైన మార్గమని లొంగిపొయే వారు ఉంటే తన వంతు సహయక సహకారాలు అందిస్తానని మిగిలిన సహచరులకు సూచించారు. ఈ మేరకు ఓ ఫోన్ నెంబర్ ను సైతం తెలిపారు. ఉద్యమ బాట వీడి జనజీవనంలోకి వచ్చిన ఆశన్న కోసం కుటుంబ సభ్యులు ఎప్పుడు వస్తున్నాడో అన్న ఆశక్తితో ఎదురుచూస్తున్నట్లు తెలిసింది. కాగా లోంగిపొయిన నక్సల్స్ ప్రభుత్వం తరుపున అందాల్సిన తక్షణ సహయం అందజేసారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సావో బస్తర్ ఎంపి మహేష్ కశ్యప్ జగదల్ పూర్ ఎంఎల్ ఏ కిరణ్ దేవ్ చిత్రకూట్ ఎంఎల్ ఏ వినాయక్ గోయల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణంలో ప్రమాదం...

- జగన్నదపురం రోడ్డు గుంతలమయం...
- మోకాళ్ళ లోతు గుంతలతో ప్రయాణికుల నరకయాతన...
- నిత్యం ప్రమాదాలు జరుగుతున్న పట్టించుకోని అధికారులు

**ములకలపల్లి, అక్టోబర్ 17 (ప్రభాతవార్త):**

జగన్నాథపురం మెయిన్ సెంటర్ నుంచి గండి ముత్యాలమ్మ గుడి వరకు ఉన్న ప్రధాన రహదారి పూర్తిగా గుంతలమయమై, ప్రమాదకరంగా మారింది. "ప్రతి అడుగుకీ గొయ్యిలు, గజానికో గుంత" అన్నట్టుగా తయారైన ఈ రోడ్డుపై ప్రయాణం స్థానిక ప్రజలకు, వాహనదారులకు నరకయాతనగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## - ద్విచక్ర వాహనదారులకు నరకం

ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గుంతలను తప్పించుకోవడం కష్టంగా మారి, చిన్న తప్పిదం జరిగినా ప్రమాదం తప్పడం లేదు. రాత్రి వేళల్లో ఈ మార్గంలో ప్రయాణించడం మరింత ప్రమాదకరంగా మారింది. వర్షం పడినప్పుడు గుంతల్లో నీరు నిల్వ ఉండడం వల్ల రోడ్డు ఎక్కడ ఉందో, గుంత ఎక్కడ ఉందో తెలియని పరిస్థితి ఏర్పడిందని స్థానికులు చెబుతున్నారు.

## - అధికారుల నిరక్ష్యంపై ప్రజలు ఆగ్రహం

ఇంతటి తీవ్ర సమస్య ఉన్నా అధికారులు, నాయకులు ప్రజాప్రతినిధులు స్పందించకపోవడంపై మండల ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



కొత్త రహదారి నిర్మాణానికి నిధుల సమస్య ఉంటే, కనీసం తాత్కాలికంగా ప్యాచ్‌వర్క్ చేసి గుంతలను పూడ్చాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రజల ప్రాణాలను పణంగా పెడుతున్న ఈ రహదారిపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలి. పెద్ద ప్రమాదం జరగక ముందే రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.



## - గుంతలకు ముగ్గు

మరోవైపు, పంచాయతీ అధికారులు ఇప్పటికే రోడ్డుపై ఉన్న గుంతలను గుర్తించి, వాటిపై ముగ్గు పూయించడం గమనార్హం. అయితే, గుంతలను పూడ్చకుండా కేవలం గుర్తించడం వల్ల ప్రయోజనం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.


# కలప మాఫియాకు సహకరిస్తున్నదెవరు...!?

- అటవీ జామాయిల్ ప్లాంటేషన్లో చెట్లు నరికివేత
- గుండెపుడి బీట్ ప్రాంతంలో ఇష్టారాజ్యం

**జూలూరుపాడు, ప్రభాతవార్త, అక్టోబర్ 17:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు అటవీశాఖ రేంజ్ పరిధిలో కలప మాఫియా ఉదంతాలు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నాయి. మండల పరిధిలోని కాకర్ల గ్రామ ప్రాంతంలో అక్రమార్కులు కార్ఖానా ఏర్పాటు చేసుకొని ఆ ప్రాంతంలోని ఏళ్ల నాటి చెట్లను రంపాలతో ఖతం చేసి, కలపను దూరప్రాంతాలకు తరలిస్తున్నారు. ఈ దందా నెల రోజుల నుంచి జరుగుతున్నా కానీ బాధ్యత కలిగిన అటవీశాఖ యంత్రాంగం తెలిసినా తెలియనట్లు వ్యవహరిస్తోంది. అటవీ శాఖకు చెందిన ఓ అధికారి కనుసన్నల్లో కలప మాఫియా హల్ చల్ చేస్తుందనే ఆరోపణలు చర్చనీయాంశంగా మారాయి. నమ్మకం కలిగిన కొందరు కింది స్థాయి ఉద్యోగులతో పథకం ప్రకారం కలప మాఫియాకు అండగా నిలుస్తున్నారనే విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. తాజాగా శుక్రవారం మరో అక్రమం వెలుగు చూసింది. గుండెపుడి బీట్ పరిధిలోని ఎన్నో ఏళ్ల నాటి అటవీశాఖకు చెందిన జామాయిల్ ప్లాంటేషన్లో గుర్తుతెలియని దుండగులు ఇష్టారాజ్యంగా జామాయిల్ చెట్లను నరికేశారు. ఏపుగా ఎదిగిన దాదాపు 200కు పైగా జామాయిల్ చెట్లను గొడ్డళ్ళతో నరికి ముక్కలు చేశారు. ఏ మాత్రం భయం లేకుండా అవసరమైన కలపను వాహనాల్లో గుట్టుచప్పుడు కాకుండా తరలించుకుపోయారు. అనంతారం గ్రామం పరిధిలో ఓ వ్యవసాయ పొలంలో విలువైన జామాయిల్ కలపను రహస్యంగా దుండగులు నిల్వ చేశారనే సమాచారం గురువారం సాయంత్రం బయటకు పొక్కింది. సమాచారం అటవీశాఖ ఉన్నతాధికారులకు కూడా అందడంతో స్పందించి విచారణ చేపట్టారు. గుండెపుడి బీట్ అటవీ ప్రాంతంలో, సీతారామ ప్రాజెక్టు కెనాల్ పక్కన ఏళ్లనాటి జామాయిల్ ప్లాంటేషన్లో ఇష్టారాజ్యంగా విలువైన చెట్లను నరికి, విలువైన కలపడం తరలించినట్లు గుర్తించారు. ఎత్తయిన చెట్లతో నిండుగా కళకళలాడే జామాయిల్ ప్లాంటేషన్లో మోడుబారిన చెట్లు దర్శనమిస్తున్నాయి. ప్లాంటేషన్లో ఎక్కడ చూసినా చెట్లను నరికిన ఆనవాళ్లే కనిపిస్తున్నాయి. కొంత మంది అటవీ ఉద్యోగులు కూడా కలప అక్రమానికి సహకరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అడవులతో పాటు, అటవీ సంపద రక్షణ కోసం నిరంతరం నిఘా ఉంచాల్సిన అటవీశాఖ నిరక్ష ్యంల్ల కారణంగానే కలప మాఫియా ఆగడాలు పెరుగుతున్నాయనే వాదనలు వినిపిస్తున్నాయి. జిల్లాస్థాయి ఉద్యోగులు సమగ్ర విచారణ చేసి, బాధ్యులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



# జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవికి దరఖాస్తుల స్వీకరణ

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికల్లో భాగంగా భద్రాచలం నియోజకవర్గంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయం వీరయ్య నాయకత్వంలో శుక్రవారం జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవికి దరఖాస్తుల స్వీకరణ జరిగింది. ఈ దరఖాస్తుల సేకరణ కార్యక్రమంలో భాగంగాఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్ జాన్సన్ అబ్రహం తెలంగాణ టూరిజం హోటల్లో దరఖాస్తుల సేకరణ జరిగింది ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవికి సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పూజారి సూర్యచంద్రరావు జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవికి దరఖాస్తు ఇచ్చారు ఈ సందర్భంగా ఏఐసిసి అబ్జర్వర్ జాన్సన్ అబ్రహం జిల్లా పార్టీ స్థితిగతులపై సూర్యచంద్రతో మాట్లాడారు జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవి సూర్యచంద్రకి ఇచ్చినట్లయితే సమర్థవంతంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింత ముందుకు తీసుకువెళ్లి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి చేయటమే లక్ష ్యంగా పనిచేస్తామని వారికి హామీ ఇవ్వడం జరిగింది ఎఐసిసి అబ్జర్వర్ అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లి తగిన న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.

# పంటలకు గిట్టుబాటు కల్పించడంలో ప్రభుత్వాలు విఫలం: కొండపర్తి

**ఖమ్మం అర్బన్, అక్టోబర్ 17( ప్రభాతవార్త):**

అనేక కష్టా నష్టాలతో లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి పంటలు పండిస్తే పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయి అని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి కొండపర్తి గోవిందరావు ఆరోపించారు. శుక్రవారం ఖమ్మం గిరిప్రసాద్ భవన్లో జిల్లా రైతు సంఘం అధ్యక్షులు దొండపాటి రమేష్ అధ్యక్షతన జరిగిన జిల్లా రైతు సంఘం కౌన్సిల్ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు ఇటీవల కురిసిన తుఫాను వర్షాలకు పత్తి చేలు దెబ్బతిన్నాయని వాటికి నష్టపరిహారం రైతులకుఅందించడంలో ప్రభుత్వాలు కనికరించకపోవడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు పండిన పత్తి పంటలకు క్వింటాకు పదివేల 75 వేల రూపాయలు మద్దతు ధర ఇవ్వాలని మార్క్ ఫెడ్ ద్వారా పెసర పంటను తక్షణమే కొనుగోలు చేయాలని మొక్కజొన్న వరి నకిలీ విత్తనాలు రైతులకు ఇచ్చి మోసం చేస్తున్న నకిలీ విత్తన వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సంవత్సరం అకాల వర్షాలకు వ్యవసాయ పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని వారు పేర్కొన్నారు నష్టపోతున్న పంటల నుండి రైతులను ఆర్థికంగా ఆదుకునేందుకు పంటల భీమా పథకాన్ని ఏర్పాటుచేసి అమలు చేయాలని వారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు సమగ్రమైన ప్రణాళికలను




రూపొందించి వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడానికి ప్రభుత్వాల చిత్తశుద్ధి లేదని వారు ఆరోపించారు వ్యవసాయ ప్రచార పథకాలతో పరిపాలన సాగిస్తున్నారు అని వారి విమర్శించారు రైతుల్లో చైతన్యం కల్పించి వ్యవసారంగా నీ బలోపేతానికి రైతులను ఉద్యమాలకు సమాయత్తం కావాలని వారు పిలుపునిచ్చారు డిసెంబర్ 26 సిపిఐ 100 వసంతాల సభ జయప్రదం కోసం రైతు సంఘం నుంచి రైతులను పెద్ద ఎత్తున సమీకరించాలని వారు తెలిపారుఈ సమావేశంలో రైతు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర నాయకులు మెడికంటి వెంకటరెడ్డి జిల్లా రైతు సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ రవి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సహాయ కార్యదర్శి తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు భాగం ప్రసాద్ మావిళ్ళ సుదర్శన్ రెడ్డి అమరనేని వీరభద్రం ,నల్లమోతు నరసింహారావు ,పుచ్చకాయల సుధాకర్, దొబ్బలకృష్ణ ,వెంకట నరసయ్య చింతల ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు

# నేటి బంద్‌ని విజయవంతం చేయండి: జన సమితి

**ఖమ్మం అర్బన్, అక్టోబర్ 17(ప్రభాతవార్త) :**

బి.సి. రిజర్వేషన్ కొరకు జరిగే నేటి బంద్ ను విజయవంతం చేయాలనీ తెలంగాణ జన సమితి మైనార్టీ నాయకులు సయ్యద్ అజీమ్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.స్థానిక సంస్థలలో బి.సి.లకు 42 శాతము రిజర్వేషన్ కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికముందు ఇచ్చిన వాగ్దానం మేరకు శాసన సభలో బిల్లు ప్రవేశపెట్టి గవర్నర్ కి ఆమోదము కోసం పంపినాఆమోదించకపోవడం, న్యాయస్థానాలలో కూడా కాంగ్రెస్పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపోరాటం చేయడం బి.సి. లందరికి తెలుసు నని కేంద్ర ప్రభుత్వం బి.సి. లకు రిజర్వేషన్ కల్పించడంలోరాజ్యాంగములోని (9)వ షెడ్యూలును బూచీగా చూపిస్తూ రిజర్వేషన్ అడ్డుకుంటున్నది. ఆ పార్టీ రాష్ట్రంలోబి.సి.ల బిల్లుకు ఆమోదము తెలిపి కేంద్రంలో అడ్డుకొంటున్నదని, బి.జె.పి. వక్ర బుద్ధిని బి.సి.లుగమనించారని, గతములో తమిళనాడులో జయలలిత ప్రభుత్వం రిజర్వేషన్ పెంపుదలకు ఆందోళచేసినప్పుడు నాడు ప్రధానమంత్రిగా వున్న దక్షి ణ భారతీయుడు పి.వి.నర్సింహారావు (9)షెడ్యూలులో చేర్చి రిజర్వేషన్ లను పెంచి వారి డిమాండ్ ను అమలు చేశారని, కాని నేటి బి.జె.పి. ప్రభుత్వంబి.సి.ల హక్కులను కాలరాసేవిధంగా బిల్లును అడ్డుకొంటున్నదని ఈ చర్యను నిరసిస్తూ రాష్ట్రములోనిఅధికార పార్టీతో సహా అన్ని పార్టీల మద్దతు ఇస్తున్నందున బి.జె.పి. కి రేపటి బంద్ కనువిప్పు



కలగాలనిబి.సి.లు మరియు బడుగు జీవులందరు సంపూర్ణముగా మద్దతు తెలిపి బంద్ ను విజయవంతంచేయాలని కోరారు.తెలంగాణ జనసమితి పార్టీ అధ్యక్షులు ప్రొ. కోదండరాం నాయకత్వంలో 42 శాతము బి.సి.బిల్లునుఅమలుకు కేంద్రముపై వత్తి తెచ్చే విధంగా అందరి కంటే ముందే నిర్ణయం తీసుకోవడం జరిగినదని,ఈ డిమాండ్ అమలు కోసం తెలంగాణ జనసమితి శక్తి వంచన లేకుండా సంపూర్ణ బంద్ కి సహకరించాల్సిందిగా ఉమ్మడి జిల్లా పార్టీ కార్యకర్తలకు శుక్రవారం ఖమ్మంలో రాష్ట్రమైనార్టి సెల్ నాయకులు సయ్యద్ అజీమ్ అధ్యక్షతన పార్టీ శ్రేణులు సమావేశమై బంద్ ను జయప్రదం చేసేందుకు తీర్మానించనైనది.ఈ కార్యక్రమములో జిల్లా పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి భట్టు రాజేందర్ నాయక్, నగనాయకులు గడ్డం వెంకటరెడ్డి, షాకిర్, తిరుపతి, గురువయ్య, రాము, నాగరాజు, దొరయ్య సోందు,బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు. పార్టీ కార్యకర్తలు ఉదయం ఖమ్మం మయూరి సెంటర్ కి చేరుకోవాలని

# స్మార్ట్ కిడ్జ్‌లో ఆనందోత్సవాలతో దీపావళి సంబురాలు

**ఖమ్మం విద్యా విభాగం అక్టోబర్ 17, ప్రభాతవార్త :**

స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో శుక్రవారం ముందస్తుగా దీపావళి సంబురాలను ఆనందోత్స వాలతో నిర్వహించారు. తొలుత పాఠశాల చిన్నారులు లక్ష్మీ మ్రదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులు పర్యావరణ అనుకూల బాణా సంచాలను కాల్చి వేడుకలు నిర్వహించారు. పాఠశాల చిన్నారులంతా బాణా సంచాల వెలుగులలో ఉత్సాహంగా గడిపారు. పాఠశాలలో ప్రమిదలను వెలిగించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ దీపావళి సంబురాలను పర్యావరణ అనుకూలంగా జరుపుకోవాలని తెలిపారు. బాణాసంచా కాల్చేటప్పుడు తల్లిదండ్రులు తప్పనిసరిగా తమ



పిల్లల పక్కనే ఉండి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరూ పర్యవరణాన్ని పరిరక్షి ంచే విధంగా జాగ్రత్తలు పాటించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నేడు జరిగే బంద్‌ను జయప్రదం చేయండి

## - బంద్ సన్నాహక సమావేశంలో వక్తలు

**ఖమ్మం అక్టోబర్ 17, ప్రభాతవార్త:**




బీసీ ల కు 42శాతం రిజ్వేషన్లను అమలు చేయకపోతే బీసీ ల సత్తా చూపుతామని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఈమేరకు శుక్రవారం ఖమ్మం లో బీసీ నాయకులు ఆర్జేసి కృష్ణ ఆద్వర్యంలో నేడు జరిగే బీసీ ల బంద్ సన్నాహక సమావేశం , నగరంలో బంద్ విజయవంతానికిర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా సమావేశంలో పాల్గొన్న అఖిల పక్ష పార్టీల నాయకులు మట్లాడుతూ బిల్లుకోసం కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి సాధించాలన్నారు.మేమెంతో మాకంత వాటా,రాజకీయ , విద్యా , ఉద్యోగ , ఉపాధిలలో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని నినాదం తో పోరాడాలన్నారు. బిల్లును 9వ షెడ్యూల్లో చేర్చి చట్టసభలో స్థానిక సంస్థల రిజర్వేషన్ లో అమలు చేసి పార్లమెంట్లో రాజ్యాంగ సవరణ చేయాలని డిమాండ్ చేశారు. లేని యెడల తెలంగాణా ఏర్పాటు కోసం జరిగిన ఉద్యమం తరహా లోనే మరో ఉద్యం తప్పదని హెచ్చరించారు.18న జరిగే బంద్ లో భాగంగా ఆర్టీసీ డిఎం కార్యాలయం ముందు ఆందోళలో పాల్గొనాలని కోరారు, పాత బస్టాండ్ నుండి వన్, టు,త్రీ టౌన్ ప్రాంతాలలో ర్యాలీ నిర్వహించి అంబేత్కర్ విగ్రహం వద్ద ముగించాలని తీర్మానించారు.ఈ కార్యక్రమం లో సిపిఐ,సీపీయం, టీడీపీ,ఎం.ఎల్ మాస్ లైన్,ఎన్ డి,కాంగ్రెస్ నాయకులు యర్రా శ్రీనివాసరావు, వై.విక్రమ్, మేకల శ్రీను, కూరపాటి వెంకటేశ్వర్లు, రాఘవులు, అశోక్,శ్రీనివాస్,వీరభద్రమ్, బీసి సంఘాల నాయకులు మేకల సుగుణా రావు, బోమ్మా రాజేశ్వర రావు, కురాకుల నాగభూషణం, కత్తి నెహ్రూ, పెరుగు వెంకట రమణ, షేకీనా, తదితరులు పాల్గొన్నారు.




# బిసిలకు 42 రిజర్వేషన్ బిల్లు ఖచ్చితంగా అమలుకావాలి: శెట్టి

**ఖమ్మం అర్బన్, అక్టోబర్ 17 (ప్రభాతవార్త):**



రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన బిసి రిజర్వేషన్ బిల్లు ఆమెదయెగ్యమనదని,దీన్ని కేంద్ర ప్రభుత్వం వ్యతిరేకించి సుప్రీంకోర్టులో రిజర్వేషన్ లు బిసిలకు లేవు అనడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని మున్నూరు కాపు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శెట్టి రంగారవు అన్నారు. శుక్రవారంస్థానిక రాపర్తి నగర్ రాపర్తి శరత్ ఆఫీస్ నందు వారి ఆధ్వర్యంలో మున్నూరు కాపు పటేల్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శెట్టి రంగారావు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం బిసిలకు రాజకీయంగా అండగా వుండే నేపథ్యంలో 42 శాతం రిజర్వేషన్ బిల్లు ఆమెదం చేసిందని ఆ బిల్లును కేంద్ర ప్రభుత్వం త్రిప్పి కొట్టి మన బిసిలను రాజకీయంగా ఎదగనివ్వకుండా అడ్డుకున్న బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా బిసిలందరు ఏకమయ్యి పెద్ద ఎత్తున కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.ఆ పిలుపులో భాగంగా అన్ని మండల జిల్లా కేంద్రాలలో రేపు జరగబోయే బందుకు మున్నూరు కాపు పటేల్స్ అందరు ఏకమయ్యి కదలాలని పిలుపునిచ్చారు.నిన్న జరిగిన రాష్ట్ర ప్రభుత్వ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు పిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్ తో పాటు మున్నూరు కాపు పటేల్స్ రాష్ట్ర అధ్యక్షులు కొండా దేవయ్య పిలుపు మేరకు బిసిలకు 42 శాతం రిజర్వేషన్ ల అమలుకై దశలవారీగా ఆందోళనలు చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ రాపర్తి శరత్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు పటేల్స్ నాయకులు కనిశెట్టి నర్సయ్య, స్థానిక కార్పొరేటర్ చామకూరి వెంకట నారాయణ, సి హెచ్ విప్లవ్ కుమార్, జివివిఎల్ నరసింహారావు,జి శ్రీనివాసరావు, కాసిన్ని శ్రీనివాసరావు మరియు కోనేటి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# న్యాయ అవగాహన సదస్సు

**ఖమ్మం అర్బన్, అక్టోబర్ 17(ప్రభాతవార్త) :** ఖమ్మం కార్పొరేషన్ పరిధి నాలుగో డివిజన్ బాలాజీ నగర్ లో దారిద్ర్యిర్మూలన దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాసేవాధికార సంస్థ, ఖమ్మం అధ్వర్యంలో న్యావిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యమ్రానికి ముఖ్య అతిథిగా జిల్లా న్యాసేవాధికార సంస్థ కార్యదర్శి హజరై మాట్లారంతూ ప్రజా సమస్యలపై ఎటువంటి సహాయం కావాలన్నా ఎస్ ఎల్ ఏ ని సంప్రదించాలని,మహిళల చట్టాలపైఅవగాహన, మోటార్ వెహికల్ చట్టాలపైఅవగాహన కల్పించారు. శ్రీదవారిగా పుట్టడం.తప్పు కాదు, పేదవారిగ చనిపోవడనను తప్పుఅని వివరించారు. ఈ కార్యక్రమంలో పి ఎల్ వీ లుకోమలత, జ్యోతిరెడ్డి, విజయ, గురు నాగలక్షి మ్మ ఉన్నారు.



# రాష్ట్రబంద్‌కు కాంగ్రెస్‌పార్టీ సంపూర్ణ మద్దతు

## - పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 17 ః

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ బీసీ సంఘాల ఆద్వర్యంలో ఈ నెల 18న తలపెట్టిన రాష్ట్రవ్యాప్త బంద్‌కు కాంగ్రెస్‌పార్టీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని, పినపాక నియోజకవర్గంలోని అన్ని మండలాల కాంగ్రెస్‌పార్టీ శ్రేణులు బంద్‌లో పాల్గొని విజయవంతం చేయాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శుక్రవారం పిలుపునిచ్చారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్‌లపై



కాంగ్రెస్‌పార్టీకి పూర్తి చిత్తశుద్ధి ఉందని, బీసీలకు రిజర్వేషన్ రాకుండా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కావాలని కాలయాపన చేస్తూ అడ్డుకుంటుందని తెలిపారు. ఎవరు ఎన్ని విధాలుగా అడ్డుకున్నా బీసీలకు 42శాతం రిజర్వేషన్లు చేసి తీరుతామన్నారు. బీసీ సంఘాలు తలపెట్టిన రాష్ట్రవ్యాప్త బంద్‌ను విజయవంతం చేయాలని శ్రేణులకు తెలియజేశారు.

# బీసీలకు మద్దతుగా పట్టణంలో బైక్‌ర్యాలీ

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్17 ః

బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలుచేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 18న రాష్ట్ర బంద్‌కు బీసీ సంఘాలు పిలుపునిచ్చిన నేపథ్యంలో బంద్‌లో పాల్గొని సహకరిస్తామని పలు రాజకీయపార్టీలు, కులసంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం మణుగూరు పట్టణంలో బైక్‌ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు దుర్గ్యాల సుధాకర్, జక్కుల రాజబాబు, సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ జిల్లా నాయకులు ఆర్.మధుసూదన్‌రెడ్డి, బీసీ సంఘాల నాయకులు సోమేశ్వరగౌడ్, జీవీ, రుద్ర నాగరాజు, వలసాల వెంకటరామారావు, పెనుగొండ సాంబ, పద్మ, రమాదేవి, ఏఐటీయూసీ నాయకులు రాయల భిక్షం, సీపీఐ నాయకులు వేర్పుల నరేష్, ఎస్కే



సర్వర్, ఆదెర్ల రాములు, కన్నెబోయిన ప్రసాద్, వజ్జా వెంకటేశ్వర్లు, కణితి సత్యనారాయణ, వీరబాబు, సతీష్, ఆంజనేయులు, ఎంఆర్‌పీఎస్ నాయకులు బోయిళ్ల వెంకటేశ్వర్లు, ఇసుకల కొండయ్య, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# హాస్టల్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్17 ః

ఆశ్రమ పాఠశాలలు, పీఎంహెచ్‌లో పనిచేస్తున్న హాస్టల్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్ ముందు నాలుగు మండలాల హాస్టల్‌వర్కర్లు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు సత్రపల్లి సాంబశివరావు మాట్లాడుతూ.. హాస్టల్ వర్కర్ల సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్‌ప్రభుత్వం విఫలమైందని, గత 36 రోజుల నుంచి సమ్మెచేస్తున్నా స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించడంలేదన్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే, గిరిజనశాఖ మంత్రి




జోక్యం చేసుకొని కార్మికులకు న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు బండారు సారిక, కౌసల్య, ముసలయ్య, లక్ష్మి, సత్యం, కంగాల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికునికి సహోద్యోగుల ఆర్థిక సహాయం

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్17 ః

మణుగూరు ఏరియాలోని పీకేఓసీ గని డంపర్ సెక్షన్ విభాగంలో జనరల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న మడి రామారావు గత కొంత కాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్న నేపథ్యంలో డంపర్‌సెక్షన్ అధికారులు, సూపర్వైజర్లు, ఉద్యోగులు మానవతా దృక్పథంతో తోటి కార్మికునికి శుక్రవారం రూ.70వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వూకంటి ప్రభాకర్‌రావు, నక్కా



వసంతరావు, పెద్ద నాగయ్య, శివ, దాల వెంకటేశ్వర్లు, ఎన్ విల్సన్‌రాజ్, డి.వెంకటేశ్వర్లు, కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పర్సనల్ విభాగం ఉద్యోగుల సమీక్షా సమావేశం

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్17 ః

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలోని పర్సనల్ డిపార్టుమెంట్‌లకు సంబంధించిన సంక్షేమ అధికారులు, పీవోఏలు, ఆయా డిపార్టుమెంట్ల మినిస్ట్రియల్ స్టాఫ్‌తో శుక్రవారం ఏరియా జీఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో సమీక్షా సమావేశం నిర్వహించినట్లు ఏరియా డీజీఎం(పర్సనల్) సలగల రమేష్ శుక్రవారం తెలిపారు. ఈ సమావేశంలో పర్సనల్ మేనేజర్ ఎల్.తిరుపతి, సీనియర్ పీవోలు సింగు శ్రీనివాస్, వి.రామేశ్వరరావు, డి.నరేష్, మేనేజ్మెంట్ ట్రైనీ(పర్సనల్) వంశీకృష్ణ, సాయి మౌనిక, డిప్యూటీ




సూపరింటెండెంట్ ఎం.నరసింహారావు, పీకేఓసీ పీఏ మధు, ఓసీ–4 పీఏ ఎండీ షాబుద్దీన్, సీనియర్ అసిస్టెంట్ సుబానీ, అన్ని విభాగాల మినిస్ట్రీయల్‌స్టాఫ్ పాల్గొన్నారు.

# సిఐఎల్, ఇంటర్ కంపెనీ కబడ్డీ టోర్నమెంట్ నిర్వహణపై సమావేశం

రుద్రంపూర్, అక్టోబర్ 17 ప్రభాతవార్త:

ఈ వార్షిక సంవత్సరం కోల్ ఇండియా లెవెల్ కబడ్డీ టోర్నమెంట్ నిర్వహణ కొత్తగూడెం ఏరియాకు నిర్ణయించడమైనది అందులో భాగంగా శుక్రవారం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు అధ్యక్షతన జిఎం ఛాంబర్ లో కార్పొరేట్ వెల్ఫేర్ వింగ్, స్పోర్ట్స్ అధికారులు, కొత్తగూడెం ఏరియా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ... కోల్ ఇండియా లెవెల్ కబడ్డీ నిర్వహణ మన కొత్తగూడెం ఏరియా ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్స్, రుద్రంపూర్ నందు నిర్వహించుటకు అనుమతులు ఇచ్చిన సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎం. బలరాంకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ కంపెనీ లెవెల్ లో జరుగుతున్న ఈ కబడ్డీ పోటీలను ప్రత్యేక శ్రద్ధతో నిర్వహించి మరల మన కొత్తగూడెం ఏరియాలో కోల్ ఇండియా లెవెల్ క్రీడా పోటీలను నిర్వహించుటకు అనుమతులు పొందేలా ఈ క్రీడలను నిర్వహించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో కూల్ ఇండియా లెవెల్ కబడ్డీ నిర్వహణకు అవసరమైన వసతులను (గ్రౌండ్ ప్రిపరేషన్ వర్క్స్), క్రీడలను ఆడుటకు వచ్చిన క్రీడాకారులకు వసతి గృహము, భోజన వసతి, కబడ్డీ కోర్ట్ ప్రిపరేషన్, సాయంత్రం సమయాలలో కూడా నిర్వహించుటకు ఫ్లడ్ లైట్ సదుపాయాము మరియు ఇతర కబడ్డీ నిర్వహణకు కావలసిన పనులను గూర్చి సంబంధిత అధికారులచే సుదీర్ఘ సమీక్ష సమావేశం నిర్వహించి ఎటువంటి లోటు పాటలు జరగకుండా చూసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిఎం గారితో పాటు ఎస్.ఓటు జిఎం జీవి కోటిరెడ్డి, ఏజిఎం (సివిల్) సిహెచ్ రామకృష్ణ, డిజిఎం (పర్సనల్) జీవి మోహన్ రావు కార్పొరేట్ నుండి ఎజిఎం (పర్సనల్) కే.నారాయణరావు, డి.జి.ఎం (పర్సనల్) బి.శివకేశవరావు, డిజిఎం (ఈ ఎం) ఏరియా వర్క్ షాప్ జె. క్రిస్టోఫర్, డివైపిఎంలు జి హరీష్, సునీల్ అసిస్టెంట్ స్పోర్ట్స్ సూపర్వైజర్ అండ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎంసీ పాస్నెట్ ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




# నిషేధిత గంజాయి వాడిన, అమ్మినా కఠిన చర్యలు

## - ఇ బయ్యారం ఎస్ఐ సురేష్

పినపాక, ప్రభాతవార్త, అక్టోబర్ 17:



నిషేధిత గుట్కా, గంజాయి అమ్మినా, వాడిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని ఇ బయ్యారం ఎస్సై సురేష్ హెచ్చరించారు. మండల కేంద్రం పినపాక, ఇ బయ్యారం, పినపాక, సీతంపేట, జానంపేట గ్రామాలలో గల కిరాణ దుకాణం,పాన్‌డబ్బాలలో సిబ్బందితో కలిసి శుక్రవారం ముమ్మర తనిఖీలు చేపట్టారు.మణుగూరు డీఎస్పీ రవీందర్ రెడ్డి,సి ఐ వెంకటేశ్వరరావు ల ఆదేశానుసారం తనిఖీలు చేపట్టామని అయన తెలిపారు.చట్టవ్యతిరేక పనులకు ఎవ్వరు పాల్పడినా వారిపై చట్టపరమైన చర్యలను తప్పవని తెలిపారు.కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మెగా వాలీబాల్ ప్రారంభించిన తహసిల్దార్

పినపాక, ప్రభాతవార్త, అక్టోబర్ 17:



యువత క్రీడల్లో సైతం ప్రతిభ చాటి గ్రామానికి మంచి పేరు,ప్రఖ్యాతలు తీసుకురావాలని తాసిల్దార్ గోపాలకృష్ణ సూచించారు. మండల పరిధిలోని గోపాలరావుపేట గ్రామంలో దీపావళి సందర్భంగా మెగా వాలీ బాల్ టోర్నమెంట్ ను ఆయన గ్రామస్తులతో కలిసి శుక్రవారం ప్రారంభించారు. భద్రాద్రికొత్తగూడెం,ములుగు రెండు జిల్లాల స్థాయిలో నిర్వహించే ఈ మెగా టోర్నమెంటు నిర్వహిస్తున్న నిర్వాహకులను ఆయన అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడలు యువత శారీరక,మానసిక ఆరోగ్యానికి చాలా ఉపయోగకరం అన్నారు. క్రీడలు ఒత్తిడిని తగ్గించి, ఆత్మవిశ్వాసాన్ని, ఏకాగ్రతను పెంచి ఆలోచన నైపుణ్యాలను మెరుగు పరుస్తాయని తెలిపారు. వాలీబాల్ టోర్నీ నిర్వహిస్తున్న గోపాలరావుపేట యూత్ ను తహసీల్దార్ అభినందించారు.ములుగు, భద్రాద్రికొత్తగూడెం జిల్లాల స్థాయిలో నిర్వహించే ఈ టోర్నమెంట్ కి 50 కి పైగా టీమ్ లు హాజరయ్యాయి. విజేతలకు ప్రథమ బహుమతి రూ.30,000, ద్వితీయ బహుమతి రూ. 20,000,తృతీయ బహుమతి రూ.10,000 లతో పాటుగా షీల్డ్ లు అందిస్తామని టోర్నీ నిర్వాహకులు తెలిపారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొడిశాల రామనాథం,రెవిన్యూ ఇన్స్పెక్టర్ రమేష్, పలు పార్టీల నాయకులు, పాత్రికేయులు, స్థానిక ప్రజలు, క్రీడాకారులు, స్థానిక గ్రామస్తులు పాల్గొన్నారు.

## గంజాయి నిర్మూలనకు ప్రత్యేక చర్యలు: డిఎస్పి



ఇల్లందు, అక్టోబర్ 17, ప్రభాతవార్త:

గంజాయి నిర్మూలనకు పోలీస్ శాఖ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని ఇల్లందు డి ఎస్ పి ఎన్. చంద్రభాను తెలిపారు. శుక్రవారం పట్టణంలోని జగదాంబ సెంటర్లో పలు దుకాణాలు, పాన్ షాపులలో అమ్ముతున్న గుట్కా, అంబర్, పాన్ మసాలా ప్యాకెట్లను స్వాధీనపరచుకున్నారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ గంజాయికి బానిసలై వారి జీవితాన్ని అంధకారం చేసుకోవద్దన్నారు. గంజాయి అమ్మకాలు, సేవించిన, రవాణా చేసినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా గుట్కా, పాన్ మసాలాలు తింటే క్యాన్సర్ బారినపడే అవకాశం ఉందని తెలిపారు. పాన్ షాపులు, దుకాణాలలో మైనర్లకు సిగరెట్, గుట్కా, పాన్ మసాలాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవన్నారు. గంజాయి రహిత సమాజం కోసం పోలీస్ శాఖ పని చేస్తున్నదని, దానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఎక్కడైనా గంజాయి అమ్మకాలు, రవాణా అవుతున్నట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ముఖ్యంగా నార్కోటిక్ శునకం ఇల్లందులోనే ఉంటుందని, ఏ సమయంలోనైనా గంజాయి సేవిస్తున్నట్లు కానీ, నిల్వ ఉన్నట్లు కానీ సమాచారం తెలిస్తే దాడులు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. పోలీస్ శాఖకు ప్రతి ఒక్కరూ సహకరించి గంజాయి లేని ఇల్లందు కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐ తాటిపాముల సురేష్, ఎస్ఐలు సూర్య, హసీనా, సిబ్బంది పాల్గొన్నారు.

## అపరిశుభ్రతకు కేరాఫ్..

### - సులా నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం



టేకులపల్లి, అక్టోబర్ 17, ప్రభాతవార్త:

టేకులపల్లి మండలంలోని సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అపరిశుభ్రత కు కేంద్రంగా మారింది. ఆస్పత్రి ప్రధాన గేటు దగ్గర రోడ్డు ఇరువైపులా పిచ్చి మొక్కలు ఎండినాకులతో స్వాగతం పలుకుతుండగా హాస్పిటల్ ఎదురుగానే మురుగు నీరు దర్శనమిస్తుంది. దోమలు, బ్యాక్టీరియా ఉన్న ఆ మురుగునీటి నుంచే ప్రజలు ఆసుపత్రికి ప్రధాన దారి. ప్రధాన ఆస్పత్రి ముఖద్వారానికి పక్కనే హాస్పిటల్ ఏసీ, ట్యాంక్ వాటర్ పడి పాకూరు, దోమలు, ఈగలతో దుర్గంధం వెదజల్లుతుంది. మరో పక్కన భోజనం చేసిన పేపర్ విస్తరాకులు దర్శనమిస్తున్నాయి. ఆసుపత్రి ఆవరణలో ఉన్న మీటింగ్ హాల్ వెనకాల మెడికల్ వేస్ట్ కుప్పలుగా పడేస్తున్నారు. చీకటి పడితే హాస్పిటల్ కి రావాలంటే విష సర్పాలు, తేళ్లు కనిపిస్తున్నాయని రోగులంటున్నారు. రెండు నెలల క్రితం జిల్లా కలెక్టర్ హాస్పిటల్ ను సందర్శించినపుడు పిచ్చి మొక్కలను తీసివేసి, మునగ చెట్లు ప్రజలకు నీడనిచ్చే చెట్లను పెంచాలని రోగులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలని ఆస్పత్రి ఆవరణ పరిశుభ్రంగా ఉంచాలని పలు సూచనలు కూడా చేశారు. గ్రామాలలో మెడికల్ క్యాంపులు పెట్టి వర్షాకాలంలో పరిశుభ్రత, మురుగునీటి గుంటలు, దోమల వల్ల కలిగే రోగాలు, అంటూ వ్యాధుల గురించి ప్రజలకు వివరించే ఆసుపత్రి సిబ్బంది తమ ఆవరణలో ఉన్న అపరిశుభ్రత కనిపించడం లేదా అని ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి హాస్పటల్ ఆవరణలు శుభ్రంగా, ఆహ్లాదకరంగా ఉంచాలని ప్రజలు కోరుతున్నారు. పై విషయమై హాస్పిటల్ డాక్టర్ కందుల దినేష్ ను చెరకవాణి వివరణ కోరగా గత సంవత్సరం కాలం గా హాస్పిటల్ కు హాస్పిటల్ డెవలప్మెంట్ ఫండ్ (హెచ్ డి ఎఫ్) రావడం లేదు ముత్యాలంపాడు క్రాస్ రోడ్ గ్రామపంచాయతీ సిబ్బంది ఇంతకుముందు ఒకరోజు విడిచి ఒకరోజు హాస్పిటల్ ఆవరణ శుభ్రం చేసేవారు చెత్తను సేకరించే వారిని ఇప్పుడు శుభ్రం చేయడం లేదని అన్నారు.





## బీసీల బందును విజయవంతం చేసి బీసీల సత్తా చాటాలి

### - టేకులపల్లి మండల బీసీ సంఘాల ఐక్యవేదిక



టేకులపల్లి, అక్టోబర్ 17, ప్రభాతవార్త:

టేకులపల్లి మండల బీసీ సంఘాల ఐక్య వేదిక సమావేశం టేకులపల్లి మండల కేంద్రంలో జరిగింది. మండలంలోని అన్ని బీసీ సంఘాలు, అన్ని రాజకీయ పార్టీలా నాయకులు పాల్గొన్నారు. రాష్ట్ర బీసీ ఐక్యత సంఘం పిలుపుమేరకు 18న జరిగే బీసీల బంద్ కు సంపూర్ణ మద్దతు తెలిపి బందును జయప్రదం చేసి, బీసీల సత్తా చాటాలని 42 శాతం రిజర్వేషన్ అమలు చేసి తీరాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లక్కినేని సురేందర్రావు, నర్సింగ్ లక్ష్మయ్య, తొజోడు భిక్షమయ్య, బొమ్మర్ల వరప్రసాద్, గాడేపల్లి రాములు, మావునూరి రమేష్, అన్నారపు వెంకటేశ్వర్లు, ధర్మపురి వీరబ్రహ్మేంద్ర చారి, పెద్ద బిక్షమయ్య, గొట్టిముక్కుల రామస్వామి, కందకుంట్ల సదానందం, పుణ్యా నాయక్, చిక్క వెంకటేశ్వర్లు, కదుదుల వీరన్న, కల్తి వెంకటేశ్వర్లు, ఆరేళ్ల కుమార్, ఆవుదుర్తి దామోదర్, రామకృష్ణ, చిర్ర వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పత్రికా స్వేచ్ఛను కాపాడాలని..

### - అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం..



3ఇల్లందు టౌన్, అక్టోబర్ 17, ప్రభాతవార్త:

ఓ ప్రధాన దినపత్రిక ఎడిటర్ ధనుంజయ రెడ్డి మీద, ఏపీలోని రిపోర్టర్ల మీద అక్రమ కేసులను ఎత్తివేయాలని శుక్రవారం జేకే కాలనీ వద్దనున్న అంబేద్కర్ విగ్రహానికి జర్నలిస్టులు వినతిపత్రం అందించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (టీజేఎఫ్) జాతీయ కౌన్సిల్ సభ్యులు గుర్రం రాజేష్ మాట్లాడుతూ పాలకులు నిజాలను రాస్తే సహించలేని స్థితికి చేరుకున్నారని విమర్శించారు. అక్రమ కేసులతో మీడియాను కట్టడి చేయాలనుకోవడం అవివేకమన్నారు. మీడియాని కట్టడి చేయాలని చూసిన ఏ పాలకులు మనుగడ సాగించలేకపోయారని స్పష్టం చేశారు. పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల ముందుంచే పత్రికల పట్ల నిరంకుశంగా వ్యవహరించడం దుర్మార్గమన్నారు. ఓ పత్రిక మీద గత కొంతకాలంగా సాగిస్తున్న వేధింపులు, విలేకరుల మీద అక్రమ కేసులను తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. జర్నలిస్టులంతా ఇలాంటి సంఘటనలను వ్యతిరేకిస్తూ ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు. జర్నలిస్ట్ ఇల్లందుల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లోని కూటమి ప్రభుత్వం గత కొంతకాలంగా ప్రధాన దినపత్రిక మీద కక్ష కట్టిందన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో అక్కడి పాలకులు విఫలమయ్యారన్నారు. పత్రికలు వాస్తవాలను వెలుగులోకి తెస్తున్న క్రమంలో విలేకరులపై అక్రమ కేసులు బనాయించడాన్ని తీవ్రంగా నిరసించారు. ఎడిటర్ ధనుంజయ రెడ్డి, రిపోర్టర్ల మీద కొనసాగుతున్న అక్రమ కేసులు, వేధింపులను తక్షణమే విడనాడాలని, పత్రికా స్వేచ్ఛను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు శ్రావణ్ కుమార్ రెడ్డి, వేముల రాజు, యాకుబ్ పాషా, రాధాకృష్ణ, మధు, ప్రసాద్, భాస్కర్, విజ్ఞాన్, చాంద్, రాజేష్, ఎఎస్ రావు, గుడివాడ శ్రీనివాస్, మధు, రమణ, ఎస్ఎల్ ముత్యం, డానియల్, వీరన్న, శివ, కిరణ్, కుమార్, యూనిస్, రాజు, నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## నేటి బీసీ బంద్ను జయప్రదం చేయండి : సిపిఐ(ఎంఎల్)

ఇల్లందు అర్బన్, అక్టోబర్ 17, ప్రభాతవార్త :




బీసీలకు 42శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అక్టోబర్18న బీసీ సంఘాల ఐక్య కార్యాచరణ సమితి (జేఏసీ)ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర బంద్ కు సిపిఐ(ఎం ఎల్)న్యూడెమోక్రసీ సంపూర్ణ మద్దతు ఉంటుందని పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు అవునూరి మధు అన్నారు. శుక్రవారం ఇల్లెందు న్యూడెమోక్రసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లను కేటాయిస్తూ జారీ చేసిన జీవో నెంబర్ 9ని సుప్రీంకోర్టు, హైకోర్టులు కొట్టివేయడం ప్రజా వ్యతిరేకమని, అభివృద్ధి నిరోధకమని, వెనుకబడిన వర్గాలను ఇంకా వెనక్కి నెట్టేసేదిగా ఉన్న ఈ తీర్పులను తీవ్రంగా నిరసిస్తున్నామని అన్నారు. రాష్ట్రంలోని బీసీ జేఏసీ రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్లో ఈ రిజర్వేషన్లను చేర్చడం ద్వారా దీన్ని సాకారం చేయాలనే డిమాండ్ తో అక్టోబర్18న తలపెట్టిన రాష్ట్ర బంద్ కు మా పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందని అన్నారు. ఈ బంద్ సంపూర్ణంగా జరగడం కోసం ప్రజలు, ప్రజాస్వామికవాదులు, విద్యార్థి, మేధావులు సిపిఐ(ఎంఎల్)న్యూ డెమోక్రసీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదంచేయాలని పిలుపునిచ్చారు. బీసీలకు 42 రిజర్వేషన్లు అమలు చేయాలని రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు శాసనసభలో ఏకగ్రీవంగా ఆమోదం తెలిపినాయని అన్నారు. ఈ జీవోను రాష్ట్ర గవర్నర్, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దీన్ని అమలులోకి రాకుండా రాష్ట్ర గవర్నర్, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దీన్ని అమలు కాకుండా తొక్కి పట్టడం సరైంది కాదని దీన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. నోటితో పిలిచి నొసలు తోటి వెక్కిరించినట్లుగా బిజెపి ప్రభుత్వం ద్వంద పద్ధతులను అనుసరిస్తుందని విమర్శించారు. బీసీలకు 42 రిజర్వేషన్లు అమలు అయ్యేంతవరకు పోరాటాన్ని ఉధృతం చేయాలని పిల్లా పాపలతో ప్రజలంతా కదిలి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జె. సీతారామయ్య, జిల్లా అధ్యక్షులు కొక్కు సారంగపాణి, సిపిఐ (ఎం ఎల్)న్యూడెమోక్రసీ పట్టణ కార్యదర్శి ఎం.డి. రాసుద్దిన్, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా కార్యదర్శి యనగంటి చిరంజీవి, ఐఎఫ్టియు ఇల్లెందు ఏరియా కమిటీ కార్యదర్శి డి.మోహన్ రావు పాల్గొన్నారు.

## రేపటి బిసి బందును విజయవంతం చేయండి

ఇల్లందు అర్బన్, అక్టోబర్ 17, ప్రభాతవార్త:



జాతీయ బీసీ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గల ఆదేశాల మేరకు ఇల్లందు పట్టణ తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు గోచికొండ సత్యనారాయణ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ, 42 శాతం రిజర్వేషన్ గురించి చర్చ జరిగినది 18 తారీకు పూర్తి బందు నిర్వహించడం కొరకు జాతీయ అధ్యక్షులు పిలుపుమేరకు అన్ని బీసీ సంఘాలతో కలిసి కుల సంఘాలు పార్టీలు ఎస్సీ ఎస్టీ మైనార్టీలు బీసీ నినాదంతో ముందుకు సాగాలని 42 శాతం రిజర్వేషన్ అమలుకై పోరాడాలి ఇప్పుడు పోతే మళ్ళీ ఈ అవకాశం రాదని అన్ని పార్టీలు మద్దతు తెలపాలని అందరికీ విజ్ఞప్తి చేశారు. సకల జనుల సమ్మె లా ఈ సమ్మెను విజయవంతం చేయాలని బీసీ సంఘం తరపున విజ్ఞప్తి చేస్తున్నాం . ఈ సమావేశం లో వర్కింగ్ ప్రెసిడెంట్ సింగు నాగేశ్వర్ రావు, భాస్కర్ ,రాజేందర్ ,, గాంధె సదానందం ప్రధాన కార్యదర్శి లు, బిక్షపతి, గడ్డం రంజిత్, కోడి రాజేందర్, ప్రతాప్ , సతీష్, వెంకట రాజు, సుదర్శన పాల్గొన్నారు.

## సి పి ఆర్ విధానం పై విద్యార్థులు అవగాహన అలవర్చుకోవాలి



*కామేపల్లి, అక్టోబర్ 17 ప్రభాతవార్త :*

కామేపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో కార్డియాక్ పాలమనేరి రీసా టిసియేషన్ పై డాక్టర్ ఎన్. చందన, డాక్టర్ జి. శిరీష విద్యార్థులకు అవగా హన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూసమాజంలో అనుకోకుండా వ్యక్తులు పడిపోయి శ్వాస ఆడక, కదలిక లేకపోవడం, వారికి సరైన టైంలో వైద్యం అందక చాలామంది మృతి చెందుతు న్నారని తెలిపారు. ఇలాంటి పరిస్థితులలో వారికి సిపిఆర్ చేసి వెంటనే వారిని 108 ద్వారా వైద్యశాలకు తరలించడం ద్వారా వారి ప్రాణాలను రక్షి ంచవచ్చు అన్నారు. సిపిఆర్ ప్రాముఖ్యతను విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఏ. శైలా ఉపాధ్యాయులు, ఆశ్రమ పాఠశాల హెచ్ఎం నెహ్రు, ఉపాధ్యాయులు, హెచ్ ఈ ఓ కే. వెంకటేశ్వర్లు, హెల్త్ సూపర్వైజర్ రాధాకృష్ణ, ఏఎన్ఎం లు వెంకటరమణ, ఉష, ఆశ్రమ పాఠశాల ఏఎన్ఎం అశ్విని, విజయ, పద్మ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

## వ్యవసాయ యాంత్రీకరణ పథకం కొరకు రైతుల నుండి దరఖాస్తుల ఆహ్వానం

*కామేపల్లి, అక్టోబర్ 17 ప్రభాతవార్త:*



కామేపల్లి మండల పరిధిలోని రైతులు వ్యవసాయ యాంత్రీకరణ పథకం కొరకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవ సాయ అధికారి బి. తారా దేవి శుక్రవారం కోరారు. కామేపల్లి మండలానికి 2025 26సంవత్సరానికి గాను మ్యానువల్ స్ప్రేయర్లు 202, పవర్ స్ప్రేయర్లు 30, రోటావేటర్స్ 9, ట్రాక్టరు పనిముట్లు 20, బండ్ ఫార్మర్ 1, పవర్ వీడర్ 1, పవర్ టిల్లర్స్ 2, మైజ్ షెల్లర్ 1, స్ట్రా బైలేరు 1 ని ప్రభుత్వం కేటాయించిందని తెలిపారు. వాటి కొరకు నుంచి ఈనెల 24 వర కు మండలం లోని వ్యవసాయ విస్తరణ అధికారులకు రైతు వేదికలలో రైతులు దరఖాస్తులను సమర్పించాలని కోరారు. చిన్న ,సన్న కారు, ఎస్సీ, ఎస్టీ మహిళా రైతు లకు 50 శాతం సబ్సిడీ పై పెద్ద రైతులకు 40 శాతం సబ్సిడీ పై వాటిని ఇవ్వడం జరుగుతుందన్నారు. దరఖాస్తు ఫారం కు ఆధార్ కార్డు జిరాక్స్ 3, పట్టాదారు పాస్ బుక్ జిరాక్స్ 3, రైతు పాస్ ఫోటోలు 3 జతపరిచి అందజేయాలని కోరారు. ఈ సదవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏవో తారా దేవి కోరారు.

## పాన్ షాపులను తనిఖీలు చేసిన పోలీసులు



*దమ్మపేట రూరల్ అక్టోబర్ 17 ప్రభాతవార్త :*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు దమ్మపేట మండలంలోని పలు పాన్ షాపులలో పోలీసులు శుక్రవారం అకస్మిక తనిఖీలను నిర్వహించారు. నిషేధిత మత్తు పదార్థాలను విక్రయించరాదని షాపు యజమానులను హెచ్చరించారు. గంజాయి వంటి మత్తు పదార్థాలను చాక్లెట్ రూపంలో కానీ, సిగరెట్ రూపంలో కానీ విక్రయించినట్లు తెలిస్తే పోలీసు వారికి సమాచార అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన

*దమ్మపేట, అక్టోబర్ 17 ప్రభాతవార్త:*



సుప్రింకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై దాడిని నిరశిస్తూ మందకృష్ణ మాదిగఆదేశాల మేరకు శుక్రవారం ఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్కార్యాలయం వద్ద నిరసన తెలిపి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగారాష్ట్ర కార్యదర్శి కొలికపోగు కాంతారావు మాదిగ మాట్లాడుతూ చీఫ్ జస్టిస్మీద జరిగిన దాడి అనాగరికమైందని, ఈ దాడి రాజ్యాంగం మీద జరిగిన దాడిగానేఉందని అన్నారు. ఈ దాడి సమస్త భారతీయులను దిగ్భ్రాంతికి గురి చేసిందనిదళిత, పీడిత వర్గాల ప్రజలను తీవ్ర మనోవేదనకు గురి చేసిందని అన్నారు. దళిత్కుడెన బిఆర్ గవాయి సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ కావడం కొన్నిఆధిపత్య శక్తులు జీర్ణించు కోలేకపోతున్నాయని అందుకే అహంకారపూరితంగా ఈదాడికి తెగపడ్డారని కావున ఈ దాడికి పాల్పడ్డ వ్యక్తి మీద తక్షణమే కేసునమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు ఉన్నతన్యాయవ్యవస్థల్లో పునరావృతం కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగినచర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెంకటరమణ, కొలికపోగు ముసలయ్య, రవి, తిరువీధుల జేమ్స్, రావూరి వీరయ్య, రాయల పుల్లారావు, ప్రసాద్, పార్వతీ, జయమ్మ, వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు జరిగే బీసీల బంద్ ను జయప్రదం చేయండి

*దమ్మపేట రూరల్ అక్టోబర్ 17 ప్రభాతవార్త :*

స్థానిక సంస్థ ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని తెలంగాణలో జరుగుతున్న బీసీల బంద్ ను జయప్రదం చేయాలని మండల కాంగ్రెస్ నాయకులు ఎర్రగొర్ల రాధాయ్యా విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామారెడ్డి డిక్లరేషన్ లో హామీ ఇచ్చిన విధంగా స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధిని (జీవో నెంబర్ 9 అమలును) తెలంగాణ హైకోర్టు స్టే చేయడం అత్యంత బాధాకరమన్నారు. న్యాయ పోరాటం జరుగుతున్నప్పటికీ బీసీ హక్కుల కోసం జరుగుతున్న తెలంగాణ బిసి బంద్ లో స్వచ్ఛందంగా పాల్గొని మన నిరసనను, మన ఐక్యత బలాన్ని చాటుదామని పిలుపునిచ్చారు.

## చీఫ్ జస్టిస్ పై దాడి చేసిన వ్యక్తిని అరెస్టు చేయాలి

*కామేపల్లి, అక్టోబర్ 17 ప్రభాత వార్త:*



సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయి పై దాడి చేసిన వ్యక్తిని వెంటనే పట్టుకొని కేసు నమో దు చేసి అరెస్ట్ చేయాలని కోరుతూ శుక్రవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కామేపల్లి తాహసిల్దార్ సిహెచ్ సుధాకర్ కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగాఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాటిబం ప్రసాద్ మాదిగ మాట్లాడుతూ సుప్రీంకోర్టులో వాదనలు జరుగుతున్న సమయంలో రాకేష్ కిషోర్ అనే వ్యక్తి చీఫ్ జస్టిస్ పై షూస్ విసిరి దాడికి పాల్పడ్డారని ఇది భారత రాజ్యాంగం పై జరిగిన దాడి అని అన్నారు. తక్షణమే నిందితుడి ని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించాలని లేకుంటే ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా, మండల నాయకులు పి. ప్రభాకర్ మాదిగ, మోహన్ రావు మాదిగ, ఎన్ వెంకన్న బి. బలరాం తదితరులు పాల్గొన్నారు.

## సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు స్లాట్ బుకింగ్ ద్వారానే కొనుగోలు

*కామేపల్లి, అక్టోబర్ 17 ప్రభాతవార్త:*

ఈ సంవత్సరం సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు పూర్తిగా స్లాట్ బుకింగ్ పద్ధతిలో జరుగుతుందని మండల వ్యవసాయ శాఖ అధికారి బి. తారా దేవి తెలిపారు. ఈ ప్రక్రియ కొరకు పట్టదారు పాస్ బుక్ కు లింక్ చేసి ఉన్న ఫోన్ నెంబర్ కు ఓటీపీ రావడం జరుగుతుం దని అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆమెరైతులకు మండలంలో అవగాహన కల్పిం చి చైతన్యపరిచారు. రైతులు పట్టాదారు పాసుపుస్తకం, పంట నమోదు లో ఫోన్ నెంబర్ చెక్ చేసుకుని ఫోన్ నెంబర్ మా ర్చుకొనుటకు అవకాశం ఉన్నదని తెలిపారు. రైతులు తప్పని సరిగా తమ ఫోన్ నెంబర్ చెక్ చేసుకుని ఫోన్ నెంబర్ అప్డేట్ చేపించుకోవాలని కోరారు. ముచ్చర్ల గ్రామ పంచాయతీ కార్యాలయంలో కూడా రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అనురాధ, ఏఈఓ జి. దీపక్ రెడ్డి, రైతులు ఎం. శ్రీను, బి. నాగరాజు, జే. మల్లికాంబ తదితరులు పాల్గొన్నారు.




## ప్రారంభమైన జోనల్ స్థాయి క్రీడలు



*దమ్మపేట, అక్టోబర్ 17 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని పార్కెలగండి గిరిజన గురుకుల ఆశ్రమ పాఠశాలలో శుక్రవారంజోనల్ స్థాయి క్రీడా పోటీలు ప్రారంభమయ్యాయి. భద్రాచలం ఐటిడిఓ పరిధిలోగలదమ్మపేట జోనల్ స్థాయి క్రీడలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్ రవిఅధ్యక్షతన ప్రారంభం కాగా ఈ క్రీడా ఎంపికలలో వివిధ పాఠశాలల నుండి సుమారు200 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో విజయం సాధించిన వారునవంబర్లో జరుగు జిల్లా స్థాయి క్రీడలకు ఎంపిక కానున్నారని అన్నారు. ఈకార్యక్రమంలో వెంకట నారాయణ, పార్కలగండి పిడి ఎల్ బద్రు, పి ఈ టి అశోక్కుమార్, పిడి వెంకన్న, హథిరాం, రామారావు, నాగేంద్రమ్మ, పి ఈ టి లునాగమణి, ప్రత్యూష, రాధ, బాపనమ్మ, భాస్కర్ నాయక్, ప్రసాద్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## బిసి సంఘాల జెఏసి బంద్కు సిపిఐ మద్దతు



*అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 17 ప్రభాతవార్త:*

బిసి సంఘాల జెఏసి ఆధ్వర్యంలో నేడు నిర్వహించతలపెట్టిన రాష్ట్ర బంద్కుసిపిఐ మద్దతు తెలుపుతుందని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి సయ్యద్ సలీమ్తెలిపారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయనమాట్లాడుతూ బిసిలకు 42శాతం రిజర్వేషన్ కల్పనలో బిజెపి ప్రభుత్వం బిసిలకుఅన్యాయం చేసే విధంగా ప్రయత్నాలు చేస్తుండటంతో బిసిలకు స్థానిక సంస్థలలో42శాతం రిజర్వేషన్ల సాధనే లక్ష్యంగా పోరాడుతుందన్నారు. బిసిరిజర్వేషన్లను రాజ్యంగం 9వ షెడ్యూల్లో చేర్చాలని కోరారు. నేడునిర్వహించతలపెట్టిన బంద్కు అశ్వారావుపేట మండలంలో బిసి జెఏసిలకు సిపిఐమండల సమితి పూర్తిగా సహకరిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గన్నెనరామకృష్ణ, నూకారపు విజయ్కాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ బంద్ ని విజయవంతం చేయండి



*దమ్మపేట, అక్టోబర్ 17 ప్రభాతవార్త:*

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం బీసీలకు 42శాతంరిజర్వేషన్స్ కలిపిస్తూ ఇచ్చిన జిఓ ను రాష్ట్ర హైకోర్టు నిలుపుదల చేసినకారణంగా అక్టోబర్ 18 శనివారం తెలంగాణ రాష్ట్రంలో బీసీ సంఘాలు బంద్ కుపిలుపు ఇచ్చారు. ఈ బంద్ కి అధికార పార్టీ కాంగ్రెస్, ప్రతి పక్షపార్టీలు కూడా మద్దతును ప్రకటించాయి. ప్రజలు స్వచ్ఛందంగా బంద్ కిసహకరించాలి అని దమ్మపేట ప్రజలకు, వ్యాపార సంస్థలకు, ప్రభుత్వ, ప్రైవేట్సంస్థలకు, వ్యాపారస్తులకు శుక్రవారం బీసీ కులాల ప్రజలు తెలియచేశారు. బీసిలు చేసే బంద్ కు మద్దతుగా ప్రతీ సామాజిక వర్గ ప్రజలుసహకరించవలసినదిగా అని దమ్మపేట గ్రామ బీసి బంధువులు కోరారు.

# జిల్లాలో ఏన్కూరు మండలంలో పత్తి పంట అధికంగా దిగుబడి : ఎమ్మెల్యే

ఏన్కూరు,అక్టోబరు 17, ప్రభాతవార్త

:ఖమ్మం జిల్లాలో పత్తి పంట అత్యధికంగా దిగుబడి నిచ్చే మండలాలలో ఏన్కూరు మండలం ప్రథమ స్థానంలో ఉందని వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ అన్నారు.మండల కేంద్రమైన ఏనుకూరులోని వ్యవసాయ మార్కె ట్ కార్యాలయంలో నూతనంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన గుగులోతు లచ్చిరాం నాయక్.. మార్కెట్ డైరెక్టర్లను మాలోతు రాందాస్ నా యక్ చేతుల మీదుగా శాలువాలు కప్పి సన్మానించారు.నూతన కమిటీని ప్రత్యేకం గా మాలోతు రాందాస్ నాయక్ అభినందించాలి ఈ సందర్భంగా మాలోతు రాందా స్ నాయక్ మాట్లాడుతూ...నూతన పాలకవర్గం సభ్యులు.. మరియు చైర్మన్ రైతుల కు అందుబాటులో ఉండి రైతుల సమస్యల పరిష్కారానికి మీ వంతు సహకారం అం దించాలని ఆయన సూచిం చారు.రైతుల శ్రేయస్సు ను దృష్టిలో ఉంచుకొని



వ్యవసా య మార్కెట్ కు వచ్చే రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని పాలక వర్గాన్ని ఆ యన కోరారు.ఏన్కూరు వ్యవసాయ మార్కెట్ ని అభివృద్ధి పథంలో నడిపించేందు కు పాలకవర్గం ప్రత్యేకంగా కృషి చేయాలని ఆయన అన్నారు.నిత్యం ప్రజల కోసం క ష్టపడే నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని ఆయన కొనియాడారు.రైతులకు తన వంతు సహాయ సహకారాలు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి అందిస్తున్నారని ఆయన నమ్మకాన్ని వమ్ము చేయకుండా వ్యవసాయ మార్కెట్ ను అన్ని రకాలుగా అభివృద్ధి పథంలో నడిపించాలని ఆయన సూచించారు.రైతులకు గిట్టుబాటు ధర కల్పించడమే..కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని..రైతులకు..రైతు కూలీలకు సరియైన మౌ లిక సదుపాయాలు ఈ మార్కెట్ కు ప్రత్యేకమని..రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తూ రైతుల అభివృద్ధి ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన అన్నారు.ఏన్కూరు మండ లంలో పత్తి..మిర్చితో పాటు ఇతర పంటలు అధికంగా సాగు జరుగుతాయని ఆయ న అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుగ్గులోతు లచ్చి రాం నాయక్,సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు స్వర్ణ నరేందర్,మేడా ధర్మారావు,ముక్తి వెంకటేశ్వర్లు,శోభన్ నాయక్,పూర్ణ కంటి మై సవరావు,చందమామ నరసింహారావు,పంతగాని నరేష్, తాళ్లూరి నవీన్,నిమ్మల నా గేశ్వరరావు, గిద్ద గిరి సత్యనారాయణ, వాసిరెడ్డి నాగేశ్వరరావు, భూక్యా లాలూ నా యక్, మార్కెట్ డైరెక్టర్లు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బిల్లుకు బిజెపి మోకాళ్ల అడ్డు

కారేపల్లి అక్టోబర్ 17 ప్రభాతవార్త

బీసీ 42శాతం రిజర్వేషన్ బిల్లును కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం అడ్డుకోవటాన్ని నిరసిస్తూ శుక్రవారం సీపీఐ(ఎం) సింగరేణి మండల కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. కారేపల్లి బస్టాండ్ సెంటర్ లో జరిగిన కార్యక్రమంలో కేంద్రనిరసించారతీరును నిరసించారు. ఈ సందర్భంగా తలారి దేవ ప్రకాష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ 42 శాతం బీసీ బిల్లును కేంద్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే అడ్డుకుంటుందని జనగణన పూర్తి చేసి బీసీ కులాల జనాభాసంఖ్యకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ తీర్మానం ప్రవేశపెట్టిందని అందుకు బిఆర్ఎస్ బిజెపి అన్ని పక్షాలు ఏకగ్రీవంగా తీర్మానాన్ని ఆమోదించారు గవర్నర్ ఆమోదం పెండింగ్లో పెట్టి అటు కేంద్ర ప్రభుత్వం బిందువుని పాస్ చేయకుండా ఉద్దేశపూర్వకంగానే ఆప్ చేసి అందుకు తమ కారణం కాదన్నట్లు నటిస్తుందని గవర్నర్లు కేంద్ర బిజెపి ప్రభుత్వ వాదులుగావ అపవాదించ పడుతున్నారని బిజెపికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న తక్షణం 42!! బిసి రిజర్వేషన్ బిల్లును ఆమోదించాలని ఆయన డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్ బిల్లును కాంగ్రెస్ ఎన్నికల పోటీ 42 శాతం అమలు చేస్తామని చెప్పడం సరికాదని కేవలం ఎన్నికల్లో పోటీకి మాత్రమే ఈ బిల్లు పరిమితం కాకుండా విద్యా ఉద్యోగ ఉపాధి అవకాశాల్లో రిజర్వేషన్ అవకాశం కలగాలంటే బిల్లును తప్పనిసరి పాస్ చాయించాల్సి న అవసరం ఉందని అందుకు అవసరమైతే అఖిలపక్షాలను



కలుపుకొని బిల్లుని కేంద్రంపై ఒత్తిడి తెచ్చి బిల్లుని అమలుపరచుకునేలా చూడాలని ఇప్పటికే స్థానిక సంస్థల పాలన లేని కారణంగా అభివృద్ధి కుంటుపడిందని కేంద్రం నుండి రావాల్సి న నిధులు రాకుండా పోతున్నాయని బిల్లును అమలు జరుపుకొని ఎన్నికలను జాప్యం చేయకుండా త్వరగా జరిగేలా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కమిటీ సభ్యులు వజ్జా మారావు. కొండబోయిన ఉమావతి. శాఖ కార్యదర్శి అన్నవరపు కృష్ణ నాయకులు ముక్కా సీతారాములు. కర్నపల్లి రాయమల్లు.అరెల్లి శ్రీరాములు.వెంకన్న.రవి. తదితరులు పాల్గొన్నారు

# రికార్డ్ స్థాయి మెజార్టీ తో నవీన్ యాదవ్ గెలుపు ఖాయం

కామేపల్లి, అక్టోబర్ 17 ప్రభాతవార్త:

నవీన్ యాదవ్ జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుండి ఇంతకు ముందు ఎన్నడూ లేని విధంగా రికార్డు స్థాయి మెజారిటీతో గెలవడం ఖాయమని ఖమ్మం జిల్లా అఖిలభారత యాదవ మహాసభ గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ ధీమాను వ్యక్తం చేశారు.జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ నామినేషన్ ర్యాలీలో ఖమ్మం జిల్లా అ ఖిల భారత యాదవ మహాసభ నాయకులు ఖమ్మం నుండి దాదాపు 10 వాహనాలలో శుక్రవారం తరలి వెళ్లి పాల్గొన్నారు.ఈ సందర్భంగా అఖిల భారత యాదవ మహా సభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ నామినేషన్ కార్యక్రమానికి హాజరైన అభిమానులు,ఓటర్లను,అశేష జనవాహిని ని చూస్తే గెలుపు ఇప్పుడే వచ్చినట్లుగా ఉన్నదని, వారి నాన్న శ్రీశైలం ఈ ప్రాంతంలో వ్యాపార పరంగానే కాకుండా ప్రజలందరితో మమేకమై వారి సాధక బాధలలో పాలుపంచుకొని మంచి సంబంధాలు కలిగి ఉండడం, అంతేకాకుండా నవ యువ ఫౌండేషన్ ద్వారా అనేక సామాజిక కార్యక్రమాలు చేపట్టి బీసీ,ఎస్సీ, ఎస్టీ మైనార్టీల హృదయాలలో నిలిచిపోయిన నవీన్ యాదవ్ గెలుపు ఎవరు ఆపలేరని తెలిపారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు వాగ్దానాలు ఇచ్చి మోసం చేసిందని, ఇన్నాళ్లు లేని కపట నాటకంతో బీసీ రిజర్వేషన్లు చేయాలని బీసీలకు హక్కు కల్పించాలని మోసపు మాటలతో అబద్ధ ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు.10 సంవత్సరాల పాటు పరిపాలించిన బి ఆర్ఎస్ వారికి బీసీ రిజర్వేషన్లు గుర్తుకు రాలేదని, గత ప్రభుత్వం చేసిన మోసాలు, మిగులు బడ్జెట్ తో ఉన్న తెలంగాణను నిలువునా దోచేసిన చరిత్ర బిఆర్ఎస్ కు ఉన్నదని, మళ్లీ వాళ్లు ఎలా ఓట్లు అడుగుతారని ఆరోపించారు.ఈనాడు కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి హయాంలో మేనిఫెస్టోలో ప్రకటించినట్లుగా ముఖ్యంగా 200 యూనిట్లు లోపు ఉన్నవారికి ఫ్రీ కరెంట్ పథకం, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఎన్నో సంవత్సరాల నుండి ఎదురుచూస్తున్న కుటుంబాలకు రేషన్ కార్డులు, నిరుపేదలైన



లబ్ధిదారులకు రాజకీయాలు వర్గాలు అనే తేడా లేకుండా ఇండ్లకు ఐదు లక్షల రూపాయలను కూడా నేరుగా వారి ఖాతాలోకి జమ అయ్యేటట్లుగా, అవినీతికి ఆస్కారం లేకుండా ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందని,నవీన్ యాదవ్ కు టికెట్ ఇవ్వడం ద్వారా కాంగ్రెస్ పార్టీ ఎప్పటికైనా బీసీ,ఎస్సీ, ఎస్టీల పక్షపాతం అని మరొకసారి రుజువైందని మల్లి బాబు యాదవ్ తెలిపారు.ఈ కార్యక్రమంలోపుచ్చకాయల కృష్ణ, మల్లెబోయిన శ్రీనివాస్, దేగల ఉపేందర్, జోనబోయిన పాపయ్య,పుట్ట ఉపేందర్, చింతల పెద్ద వెంకయ్య,మేకల లక్ష్మీ నారాయణ,సత్తి వెంకన్న, మంద నాగేశ్వరరావు,దేగల రాజు, వెంకటరెడ్డి,శివ ,సత్తి వీరబాబు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

కామేపల్లి , అక్టోబర్ 17 ప్రభాత వార్త:

బిసిలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించకుండా అడ్డుకుంటున్న కేంద్ర ప్రభుత్వం విధానాన్ని నిరసిస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కామేపల్లి లో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను శుక్రవారం దగ్ధం చేశారు.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల మాజీ కార్యదర్శి బాధావత్ శ్రీను మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వకుండా అడ్డుకుంటుందని ఆరోపించారు.దానిపై తమ పార్టీ దశల వారి ఆందోళనకు సిద్ధమవుతుందని అన్నారు. దేశంలో అధికంగా ఉన్న బీసీలకు రిజర్వేషన్లు కల్పించడంతోపాటు ఉద్యోగ ఉపాధి రంగాల్లో సముచిత స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల నాయకులు కిన్నెర రామచంద్రయ్య, అమంచి అంజయ్య, రామకృష్ణ,భాగం రామారావు, లింగస్వామి, ఖాసీం, అద్దంకి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




# దినపత్రిక పై దాడుల పట్ల వైరాలో నిరసన



వైరా అక్టోబర్ 17 (ప్రభాతవార్త)

ప్రభుత్వ తప్పులను ప్రశ్నిస్తే పత్రికలపై అక్రమ కేసులు పెడతారా అంటూ శుక్రవారం వైరాలో సాక్షి దినపత్రిక ఎడిటర్ పై పోలీసులు ప్రవర్తనను నిరసిస్తూ జర్నలిస్టులు, పలు రాజకీయ పార్టీల నాయకులు. వైరా పాత బస్టాండ్ సెంటర్ వద్ద అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. అనంతరం వైరా తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ సురేష్ కు జర్నలిస్టులు వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పత్రికలపై దాడులు చేయడం కేసులు పెట్టడం ప్రజాస్వామ్యానికే పెను ప్రమాదమని అన్నారు. జర్నలిస్టులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని.పత్రిక స్వేచ్ఛ మనగడును కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ పరుపల్లి కృష్ణారావు ,సూతకాని ప్రేమ్ చంద్ ,రాజకీయ పార్టీ నాయకులు భూక్యా వీరభద్రం బొంతు రాంబాబు, యామాల గోపాలరావు, శీలం వెంకట నర్సిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## నేడు జరిగే బీసీ రిజర్వేషన్ బంద్ ను జయప్రదం చేయండి

కారేపల్లి : అక్టోబర్ 17 ప్రభాతవార్త

బీసీ రిజర్వేషన్ కోసం రాష్ట్రవ్యాప్తంగా బీసీ జేఏసీ శనివారం జరిగే బీసీ రిజర్వేషన్ బంద్ ను జయప్రదం చేయాలని వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ యువజన నాయకుడు తెల్లగర్ల రామారావు పిలుపునిచ్చారు. కారేపల్లి మండలం గిద్దె వారి గూడెంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ వచ్చాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ కూడా బీసీ రిజర్వేషన్ బంద్ కు సంపూర్ణ మద్దతు ఇస్తుందని తెలిపారు.బీసీ రిజర్వేషన్ల కోసం గతంలో కూడా కేసీఆర్ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపడం జరిగిందని,కానీ కొన్ని అనివార్య కారణాల వల్ల కాలేకపోయిందని తెలిపారు.కావున బీసీలు అంత ఐకమత్యంతో పోరాడి చట్టపరంగా రిజర్వేషన్లు సాధిస్తేనే బీసీలకు న్యాయం జరుగుతుందన్నారు.రాజ్యాంగం ప్రకారం 9వ షెడ్యూల్లో చేర్పించి పార్లమెంట్లో బీసీ రిజర్వేషన్లకు చట్టాన్ని తెచ్చుటకు బీసీలందరూ ఉద్యమించాలని కోరారు.

## తెలంగాణ రాష్ట్ర బంద్ ను విజయవంతం చేయండి



కామేపల్లి, అక్టోబర్ 17 ప్రభాత వార్త:

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ నిర్ణయం తీసుకుందని దానిని కేంద్ర ప్రభుత్వం ఆమోదించ కుండా నిరక్ష్యంగా వ్యవహరి స్తుందని దానిని నిరసిస్తూ శనివారం జరిగే రాష్ట్ర బంద్ ను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షులు చల్లా మల్లయ్య పిలుపునిచ్చారు.శుక్రవారంకామేపల్లి మండలం కొత్త లింగాలలో జరిగిన ఆ సంఘం మండల జనరల్ బాడీ సమావే శంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బీసీలకు బద్ధ శత్రువుగా మా రిందని ఆరోపించారు.బీసీల అభ్యున్నతికి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో బీసీలను చైతన్యం చేయాలని బీసీలకు 42!! రిజర్వేషన్ బిల్లు క్యాబినెట్లో ఆమోదించిందని కానీ కేంద్ర ప్రభుత్వం బీసీల పట్ల చిత్తశుద్ధి లేక వారి అభ్యున్నతికి అడ్డుప డుతుందని ఆరోపించారు.ఈ బంద్ ను విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో ఆ సంఘం మండల నాయకులు దేవండ్ల రామకృష్ణ,బొడ్డు లక్ష్మీ నారాయ ణ,చామంతుల విశ్వనాథం, మేకపోతుల మహేష్,కమటం వెంకటేశ్వర్లు,వరికొల్లు సైదులు, దేవండ్ల నాగేశ్వరరావు,బండి లక్ష్మీ నర్స్,తురక రవి,డి. రామకృష్ణ,చల్లా రాము తదితరులు పాల్గొన్నారు.




## కంప్యూటర్ రంగంలో విద్యార్థులు రాణించాలి...

**- విద్యార్థులకు కంప్యూటర్లు అందజేసిన ఎమ్మెల్యే..**

సత్తుపల్లి అక్టోబర్ 17 ప్రభాతవార్త :



సమాజంలో కంప్యూటర్ రంగం వైపు వేగవంతంగా అడుగులు వేస్తున్న దృష్ట్యా ఆ రంగాన్ని విద్యార్థులు ఎంచుకొని రాణించాలని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు సూచించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం మున్సిపాలిటీ జనరల్ నిధులతో పదిమంది విద్యార్థిని విద్యార్థులకు కంప్యూటర్లను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ కంప్యూటర్ రంగం చరవేగంగా దూసుకెళ్తున్న ఈ సమయంలో విద్యార్థిని విద్యార్థులకు కంప్యూటర్ టెక్నాలజీ పై అవగాహన కల్పించాలని ఉద్దేశంతో ఈ కంప్యూటర్లను విద్యార్థులకు అందజేయడం జరిగిందని ఆమె అన్నారు.



ఈ అవకాశాన్ని విద్యార్థిని విద్యార్థులు ఉపయోగించుకొని ఆ రంగంలో రాణించాలని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయనందు సూచించారు. మా భవిష్యత్తు గురించి ఆలోచించి మాకు కంప్యూటర్లో అందించడానికి కృషి చేసిన ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానందు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమార్లకు మున్సిపాలిటీ అధికారులకు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, మున్సిపల్ కమిషనర్ కే నరసింహ, మేనేజర్ శ్రీనివాస్, ఏఎంసీ చైర్మన్లు దోమ ఆనంద్ బాబు, భాగం నీరజ చౌదరి, మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజాత రాణి, పట్టణ అధ్యక్షులు గాది చెన్నారావు, కాంగ్రెస్ నాయకులు కొత్తూరు ప్రభాకర్ రావు, చల్లగుండ్ల నరసింహారావు, ఎండి కమల్ పాషా, పింగళి శామ్యూల్, పార్టీ ప్రముఖులు మున్సిపల్ అధికారులు విద్యార్థిని విద్యార్థులు హాజరైన వారిలో ఉన్నారు.

## సత్తుపల్లి డిపో ఉద్యోగులకి ప్రగతి రథచక్ర అవార్డులు...

**- ఈడి సోలోమన్, ఆర్ఎం సరిరాంలచే అవార్డుల స్వీకరణ...**

సత్తుపల్లి అక్టోబర్ 17 ప్రభాతవార్త:

సత్తుపల్లి ఆర్టీసీ డిపోలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు రెండవ త్రైమాసిక ప్రగతి రథచక్ర అవార్డుకు ఎంపికయ్యారు. ఈ విషయమై సత్తుపల్లి డిపో మేనేజర్ ఊటుకూరు సునీత శుక్రవారం పత్రికలకు విడుదల చేశారు. రెండవ త్రైమాసిక ప్రగతి రథచక్ర అవార్డుకు ఎంపికైన సత్తుపల్లి డిపో ఉత్తమ ఉద్యోగులకు ఖమ్మంలో కరీంనగర్ జోన్ ఈడి సోలోమన్ , ఖమ్మం రీజినల్ మేనేజర్ ఏ సరిరాం అవార్డులను అందించారని ఆమె తెలిపారు. ఖమ్మం రీజియన్ పరిధిలో ఉన్న డిపోలలో రెండవ త్రైమాసిక ప్రగతి రథచక్రా అవార్డులను ఖమ్మం బస్టాండ్ నందు ఉత్తమ ఉద్యోగులకు అందించడం జరిగిందనివివరించారు.సత్తుపల్లి డిపో నుండి ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికైన అన్ని కేటగిరీల ఉద్యోగులకు ఈడి సోలోమన్, రీజినల్ మేనేజర్ ఏ సరిరాం, సత్తుపల్లి డిపో మేనేజర్ ఊటుకూరి. సునీత



సమక్షంలో వారి సేవలకు గుర్తింపుగా ప్రశంసా పత్రాలు అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. సత్తుపల్లి డిపో నుండి ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికైన వారు వివరాలు అన్ని కేటగిరీలలోజి బాలరాజు కండక్టర్ జి విజయ రాణి కండక్టర్ కెఉపేందర్ టీమ్ డ్రైవర్ కెయం కృష్ణ బ్యాడ్జి నెంబర్ 635 పీహెచ్బీడ్రైవర్ ప్రశంసపత్రాలుఅందుకున్నారు. ఖమ్మం రీజియన్ స్థాయిలో సత్తుపల్లి డిపోనుముందంజలో ఉండే విధంగా కృషి చేసి ఉత్తమ ఉద్యోగులకు ఎంపికైన ఉద్యోగులను డిపో మేనేజర్ ఊటుకూరి. సునీత ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్ర స్థాయిలో గుర్తింపు తెచ్చే విధంగా ప్రతి ఒక్క ఉద్యోగి కృషి చేయాలని ఈ సందర్భంగా ఆమె

## నేడు జరిగే బంద్‌కు పార్టీలకు అతీతంగా సహకరించండి...

**- బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్..**

సత్తుపల్లి అక్టోబర్ 17 ప్రభాతవార్త:

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని ప్రభుత్వం జీవో విడుదల చేసినప్పటికీ దాన్ని కొందరు కావాలని కోర్టు ద్వారా నిలుపుదల చేయించడానికి నిరసిస్తూ శనివారం రాష్ట్రవ్యాప్తంగా బీసీ సంక్షేమ సంఘంఆధ్వర్యంలోనిర్వహించ తలపెట్టిన రాష్ట్ర బంద్ ను రాజకీయ పార్టీలు కతీతంగా అన్ని కులాల వారు బందులో స్వచ్ఛందంగా పాల్గొని జయప్రదం చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సత్తుపల్లిలో శుక్రవారం మైకు ద్వారా ప్రచారం నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగాఅన్నిరాజకీయ పార్టీ లు కులసంఘుల మద్ధతి తో జరగనున్న బంద్ కు సత్తుపల్లి మండల ప్రజలు, విద్యా,వ్యాపార రంగాల వారు తమ సంపూర్ణ సహాకారం అందిచాలని కోరుతూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లాఅధ్యక్షుడునారాయణవరపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ , టిఆర్ఎస్, సిపిఐ, సిపిఎం, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ, జనసేన,ఎంఆర్ పిఎస్,మాలమహానాడు ఎస్టి సంఘులు తదితర పార్టీలు, కుల




సంఘాలు,స్వచ్చంద సంస్థల ఆద్వర్యంలో శుక్రవారం పట్టణంలో యాత్ర చేపట్టారు.అదేవిధంగా ప్రతి షాపు వారిని పేరు, పేరునా పలకరించి బందుకు సహకరించి షాపులు బంద్ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గాదె చెన్నకేశవరావు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు రఫీ, సిపిఐ నాయకులు దండు ఆదినారాయణ, సిపిఎం నాయకులు మోరంపూడి పాండు, సర్వేశ్వరరావు,సిపిఐ ఎంఎల్ పార్టీ నాయకులు అమర్లపూడి శరత్, గంటా శ్రీనివాస్, జనసేన నాయకులు అప్పారావు, ఎమ్మార్పీఎస్ నాయకులు ముత్తారావు, మాల మహానాడు నాయకులు పిల్లి మల్లికార్జున్, ఎస్టీ సంఘాల నాయకుడు నందు నాయక్ ,చాలారి వెంకటేశ్వరరావుమాజీమున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజుల రాణి, కమల్ పాషా, రాజు, దుస్సా వెంకటేశ్వర్లు, చల్లారి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి గుడి ఆలయంలో మహా అన్నదానం

కల్లూరు, అక్టోబర్ 17, ప్రభాతవార్త

కల్లూరు లోని పెద్ద చెరువు కట్టపై ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం వద్ద శుక్రవారం లక్కినేని నరసింహారావు, వలసల మోహన్ రావు, నరేందర్, కృష్ణయ్య ల ఆధ్వర్యంలో మహా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అన్నదాత సుఖీభవ అంటూ దాతలను అభినందించారు. ఈ కార్యక్రమాన్ని తహశీల్దార్ పులి సాంబశివుడు,మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజాదేవి, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు చందర రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో



కల్లూరు, లక్ష్మీ మ్మపురం, కప్పల బంధం, బత్తుల పల్లి, పుల్లయ్య బంజర ,కృష్ణయ్య బంజర, పరిసర గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

## ఏరుగట్ల డబుల్ బెడ్ రూమ్ బాధితులకు న్యాయం చేస్తా...!

**- బిజెపి ప్రతినిధులకు, బాధితులకు హామీ ఇచ్చిన ఖమ్మం జిల్లా కలెక్టర్**



పెనుబల్లి, అక్టోబర్ 17, ప్రభాతవార్త:

పెనుబల్లి మండలం ఏరుగట్ల గ్రామంలో జరుగుతున్న డబల్ బెడ్ రూమ్, ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో జరుగుతున్న అక్రమాలను భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు, రామలింగేశ్వర రావు, ఈవి రమేశ్, రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు శుక్రవారం ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురుశెట్టి కి, జాయింట్ కలెక్టర్ పీ.శ్రీనివాస రెడ్డికి ఏరు గట్ల బాధితులను తీసుకొని వెళ్లి సమస్యను వివరించి ఫిర్యాదులు అందజేశారు. సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ ఎవరైతే డబల్ బెడ్రూమ్స్ కోసం స్థలాలను ఇచ్చారో ఆ 15 మందికి మొదటి ప్రాధాన్యతగా డబల్ బెడ్రూమ్స్ కేటాయిస్తామని, మిగిలిన ఇళ్లు కూడా అర్హులకే అందజేస్తామని, జిల్లాలో ఎక్కడైనా అనర్హులకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించినట్లయితే, రద్దుచేసి అర్హులకు కేటాయిస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు. అలాగే ఏరుగట్ల గ్రామస్తులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని కలెక్టర్ కి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మండల అధ్యక్షులు బొర్రా నరసింహారావు, పెరమళ్ళ విజయరాజు, జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ల వీరంరాజు, సుదర్శన్ మిశ్రా, జిల్లా నాయకులు పడిగల మధుసూదన్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి గుత్తా వెంకటేశ్వర్లు, మట్టా ప్రసాద్, పర్సా రాంబాబు, సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీల జాబితా ఆన్లైన్ అనుసంధానం




కల్లూరు, అక్టోబర్ 17, ప్రభాతవార్త

కల్లూరు మండల పరిధిలోని 23 గ్రామపంచాయతీలలో ఉపాధి హామీ కూలీల జాబితాను ఆన్లైన్లో పొందుపరుస్తున్నట్లు ఎంపీడీవో చంద్రశేఖర్, హేమమాలినిలు తెలిపారు. ఆధార్ , బ్యాంకు ఖాతా, కనుబొమ్మలు మండలంలో ఉన్న 13వేల మంది ఉపాధి హామీ కూలీలు యొక్క జాబితాను ఆన్లైన్లో అనుసంధానం చేస్తున్నట్లు తెలిపారు. ఎంపీడీవో, ఈజీఎస్ ఏపిఓ, టి ఏ లు సమీక్ష చేస్తున్నారు. ఇప్పటివరకు 10,000 మంది జాబితాను ఆన్లైన్లో పొందుపరిచినట్లు ఈనెల పూర్తిస్థాయిలో పొందుపరుస్తున్నామని వారు తెలిపారు. గ్రామస్థాయిలో పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు, సీనియర్ మెట్లు చిన్న కోరుకొండి, పెద్ద కోరుకొండి, చెన్నూరు, బత్తులపల్లి ,ముచ్చవరం, పేరువంచ తదితర గ్రామాలలో పూర్తి కావచ్చు అని ఈ నెల చివరికల్లా పూర్తవుతుందని వారు తెలిపారు.

# ప్రజల పక్షపాతి కర్నాటి కృష్ణ



*నేలకొండపల్లి, అక్టోబర్ 17 ప్రభాతవార్త:*
నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కొరకు శ్రమించిన ప్రజల పక్షపాతి కర్నాటి కృష్ణయ్య అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు వెల్లడించారు. శుక్రవారం నేలకొండపల్లి లోని మండల సిపిఐ పార్టీ కార్యాలయం నందు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో మాజీ శాసనసభ్యులు అమరజీవి కర్నాటి కృష్ణయ్య 27 వ వర్ధంతి ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ నిస్వార్ధ కమ్యూనిస్టు యోధుడు కర్ణాటక కృష్ణయ్య అన్నారు. తెలంగాణ రైతాంగం ఉద్యమంలో కీలకపాత్ర పోషించారని అన్నారు. నైజాం ప్రభుత్వం కు వ్యతిరేకంగా ప్రజా కోర్టులు నిర్వహించిన ప్రజల పక్షాన పోరాడిన వీరుడు గా ఆయన కొనియాడారు. నైజాం ప్రభుత్వ కు వ్యతిరేకంగా ప్రజలలో చైతన్యం ను కలిగించారని ఆయన చెప్పారు. కృష్ణయ్య బాటలోనే ఆయన కుటుంబం కూడ ఆయన ఆశయ సాధన కోసం ముందుకు సాగుతుండటం అభినందనీయం అన్నారు. మహనీయుల ఆశయ సాధన కోసం క్షేత్ర స్థాయిలో ఉద్యమించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ కంట్రోల్ కమీషన్ చైర్మన్ మోలానా, జాతీయ నాయకులు భాగం హేమంతరావు, కనకబండి సీతారాములు, మండల కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, మండల బిఆర్ఎస్ నాయకులు నాగుబండి శ్రీనివాసరావు, కోటి సైదారెడ్డి, హుస్సేన్, మరికంటి రేణుబాబు, కాంగ్రెస్ నాయకులు కడియాల నరేష్, సీపీఎం నాయకులు కె.వీ.రెడ్డి, గుడవర్తి నాగేశ్వరరావు, రచ్చా నరసింహారావు, యడ్ల తిరుపతిరావు, పగిడికత్తుల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# బిసి బిల్లును వెంటనే 9వ షెడ్యూల్లో చేర్చాలి



*నేలకొండపల్లి, అక్టోబర్ 17 ప్రభాతవార్త*
:రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదించిన 42 శాతం బిసి రిజర్వేషన్ బిల్లును కేంద్రం బిజేపి ప్రభుత్వం వెంటనే పార్లమెంటులో ఆమోదించి తొమ్మిదవ షెడ్యూల్ లో చేర్చాలని నేలకొండపల్లి మండల సిపియం కార్యదర్శి కే.వి రామిరెడ్డి, మాజీ ఎంపీపీ రచ్చ నరసింహారావు డిమాండ్ చేశారు. శుక్రవారం నేలకొండపల్లి నందు మండల సిపియం పార్టీ ఆధ్వర్యంలో 42 శాతం బిసి బిల్లు ఆమోదం పట్ల కేంద్ర బిజేపి ప్రభుత్వం అనుసరిస్తున్న నిరక్ష య ధోరణిని నిరసిస్తూ సిపియం శ్రేణులు ర్యాలీ, ధర్నా నిరసన ఆందోళన నిర్వహించారు. తొలుత స్థానిక సిపియం పార్టీ కార్యాలయం (రావెళ్ల సత్యనారాయణ భవనం) నుండి పార్టీ శ్రేణులు జెండాలు చేతబట్టి నినాదాలు చేస్తూ పిఎస్సార్ సెంటర్ వరకు ప్రదర్శన నిర్వహించారు.బిసిల పట్ల బిజేపి నిరక్ష య వైఖరి నశించాలి, బిసి బిల్లును తక్షణమే తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలి అంటూ వారు నినాదాలు చేశారు. అనంతరం, జరిగిన సభలోమండల సిపియం కార్యదర్శి కే.వి రామిరెడ్డి, మాజీ ఎంపీపీ రచ్చ నరసింహారావు మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంతో పాటు బిజేపి, ఇతర అన్ని పార్టీలు ఏకగ్రీవంగా అసెంబ్లీలో ఆమోదించిన బిసి బిల్లును రాష్ట్ర గవర్నర్ ఆమోదించకుండా, రాష్ట్రపతికి పంపించి తెలంగాణ ప్రజలకు ద్రోహం చేస్తున్నారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో మాత్రం బిసి రిజర్వేషన్ బిల్లును రాష్ట్రంలోని బిజేపి పార్టీ, కేంద్రంలోని బిజేపి ప్రభుత్వం కావాలనే అడ్డుకుంటూ ద్వంద వైఖరిని అవలంబిస్తున్నాయని వారు విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపియం పార్టీ జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, సిపియం డివిజన్ నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు, మండల సిపియం నాయకులు ఎడ్ల తిరుపారావు, మార్తి కొండలరావు, బలుసు ప్రమీల, భూక్య కృష్ణ, ఏటుకూరి రామారావు, పెద్దిరాజు నరసయ్య, మందడపు మురళీకృష్ణ, యరదేశి నరసింహారావు, కొత్తూరు వెంకటాచారి, పోతనపోయిన పెరుమాళ్ళు, కంటు పుల్లయ్య, పగడాల నాగేశ్వరరావు, పచ్చిపాల వెంకటరత్నం, గంజికుంట్ల వెంకటయ్య, సామల మల్లికార్జునరావు, తిరుమలి, కొప్పుల సైదులు, నెల్లూరి నాగేశ్వరరావు గరికపాటి మధు తదితరులు పాల్గొన్నారు.




## బిసిలను మరో మారు మోసం చేసే కుట్ర

*నేలకొండపల్లి, అక్టోబర్ 17 ప్రభాతవార్త:*



బిసిలను రిజర్వేషన్ పేరుతో ప్రభుత్వం మరోమారు కుట్ర చేస్తుందని నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య ఆరోపించారు. శుక్రవారం నేలకొండపల్లి లోని మండల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఉన్నం బ్రహ్మమ్యాట్లాడుతూ బీసీలకు ఇచ్చిన 42 శాతం రిజర్వేషన్ హామీ న్యాయస్థానాల పేరుతో కాలయాపన చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ మోసం ను బీసీలు గమనించాలని సూచించారు. విద్యా, ఉద్యోగాలు, పదోన్నతులు, స్థానిక సంస్థల ఎన్నికలలో చట్టసభలలో రిజర్వేషన్ సాధనలో తాము పాలుపంచుకుంటుమని ఆయన చెప్పారు. శనివారం బీసీ సంఘాలు తలపెట్టిన తెలంగాణ బంద్ కు పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు ఆయన ప్రకటించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు అంతా బంద్ లో పాల్గొనాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో పైనంపల్లి, నేలకొండపల్లి సొసైటీ చైర్మన్ లు నాగుబండి శ్రీనివాసరావు, కోటి సైదా రెడ్డి, మండల బిఆర్ఎస్ నాయకులుషేక్. హుస్సేన్, మరికంటి రేణుబాబు, మాదాసు ఆదాం, కమదన ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ కార్యదర్శులపై తప్పుడు ప్రచారం చేసే వారిపై చర్యలు తీసుకోవాలి



*నేలకొండపల్లి, అక్టోబర్ 17 ప్రభాతవార్త:*
గ్రామ పంచాయతీ కార్యదర్శులను బెదిరిస్తూ బ్లాక్ మెయిల్ చేస్తున్న వారి పై చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శుల సంఘం నేతలు డిమాండ్ చేశారు. చెన్నారం పంచాయతీ కార్యదర్శి ని డబ్బుల కోసం వేధించారని, ఇవ్వకపోవటంతో సోషల్ మీడియా లో అసత్య ప్రచారం చేసి మనోవేదన కు గురి చేశారని శుక్రవారం గ్రామపంచాయతీ కార్యదర్శులు నిరసన కార్యక్రమం చేపట్టారు. వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రం ను ఎంపీడీఓ కు అందించారు. సదరు వ్యక్తి పై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యదర్శులు సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ కొందరు వారి స్వార్ధం కోసం కార్యదర్శులను బెదిరిస్తున్నారని వారు ఆరోపించారు. వెంటనే వారి పై చర్యలు తీసుకోకుంటే ప్రత్యక్ష ఆందోళన వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శుల సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## యాంత్రీకరణ కొరకు దరఖాస్తు చేసుకోండి

*నేలకొండపల్లి, అక్టోబర్ 17 ప్రభాతవార్త:*



వ్యవసాయ యాంత్రీకరణ పథకం కోసం రైతులు దరఖాస్తు చేసుకోవాలని నేలకొండపల్లి మండల వ్యవసాయాధికారి యం.రాధ వెల్లడించారు. శుక్రవారం నేలకొండపల్లి లోని రైతు వేదిక నందు స్థానిక విలేకరులతో మండల ఏవో యం.రాధ మాట్లాడుతూ మండలం లోని రైతాంగం కు సబ్సిడీ పై యాంత్రీకరణ పనిముట్ల ను అందించేందుకు ప్రభుత్వం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 21 నుంచి 24 వరకు దరఖాస్తులు అందించాలని కోరారు. మండలం కు మ్యానువ్యల్ స్ప్రేయర్స్, బ్యాటరీ స్ప్రేయర్స్, పవర్ స్ప్రేయర్స్, పవర్ టిల్లర్, బ్రష్ కట్టర్ మరియు పవర్ వీడర్ లు మంజూరైన్నట్లు తెలిపారు. ఆసక్తి గల రైతులు ఆధార్కార్డు జిరాక్స్, పట్టాదారు పాసు పుస్తకం జిరాక్స్, రైతు పాస్పోర్టు ఫోటోలు2 లతో దరఖాస్తులను స్థానిక ఏఈవో లకు అందించాలని ఆమె కోరారు.

## నేడు బంద్ ను విజయవంతం చేయండి

*తిరుమలాయపాలెం, అక్టోబర్ 17 (ప్రభాత వార్త)*
ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలంలోని బీసీ రిజర్వేషన్ హక్కుల కోసం పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తూ, పాలేరు నియోజకవర్గ బీఎస్పీ (బహుజన్ సమాజ్ పార్టీ) నాయకుడు ఎన్నబోయిన రమేష్ యాదవ్ నేడు తిరుమలాయపాలెం మండలంలో బంద్ నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీసీ వర్గాలకు రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాల్లో సరైన న్యాయం జరగడం లేదని, బీసీలకు సరైన వాటా దక్కే వరకు తమ పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. "రాష్ట్రంలో అధికార పార్టీలు బీసీలను కేవలం ఓటు బ్యాంకులుగా మాత్రమే ఉపయోగిస్తున్నాయని, బీసీ రిజర్వేషన్ల పెంపు, న్యాయమైన వాటా కోసం బంద్‌ను విజయవంతం చేయాలి,అని ఆయన పిలుపునిచ్చారు.ఈ బంద్‌ను విజయవంతం చేయడానికి ఇప్పటికే బీఎస్పీ కార్యకర్తలు గ్రామాల వారీగా ప్రచారం ప్రారంభించారని, స్థానిక నాయకులు ప్రజలను బంద్‌కు మద్దతు ఇవ్వాలని కోరుతున్నారని, మార్కెట్లు, వ్యాపార సంస్థలు, విద్యాసంస్థలు రేపు మూతపడే అవకాశముంద తెలిపారు. ప్రజా సమస్యల పట్ల ప్రభుత్వ నిరక్ష్యాన్ని గుర్తుచేసే ప్రయత్నంగా ఈ బంద్‌ను నిర్వాహకులు చేపడుతున్నారని ఆయన స్పష్టం చేశారు.

## ఉద్యోగోన్నతిపై వెళ్లిన ఉపాధ్యాయుని ఔదార్యం



*కూసుమంచి, అక్టోబర్ 17 (ప్రభాతవార్త) :*
తాను పనిచేసిన పాఠశాలలో చదువు కుంటున్న విద్యార్థులకు ఎంతో కొంత సాయం చేయాలన్న తలంపుతో నేలపట్ల ప్రాథమిక పాఠశాలలో పనిచేసి ఉద్యోగోన్నతిపై వెళ్లిన ఉపాధ్యాయుడు జర్పుల మోతీలాల్ విద్యార్థుల పట్ల తన ఔదార్యం చాటుకున్నారు. శుక్రవారం కూసుమంచి మండల విద్యాధికారి బాణాల వెంకటరామాచారి ఆధ్వర్యంలో మోతీలాల్ సహాయసహకారాలతో విద్యార్థులకు రైటింగ్ ఫ్యాడ్స్ తదితర సామగ్రి అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ ఉపాధ్యాయులు తాము పనిచేసిన పాఠశాల విద్యార్థులపట్ల ఉదారస్వభావం కలిగి ఉండడం చాలా సంతోషకరం అన్నారు. విద్యార్థులు కూడా ఉపాధ్యాయుల సహాయ సహకారాలు ఉపయోగించుకుని ఉన్నతంగా రాణించాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో జీళ్లచెరువు ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు తుమ్మ శ్రీనివాసరావు, నేలపట్ల హెచ్ఎం ఉన్నం ఉపేంద్రమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజన్ల కోసం హెల్త్ ఆల్ఫా హెల్త్ స్కీమ్

*హుజూర్ నగర్ టౌన్, అక్టోబర్ 16, ప్రభాతవార్త :*
దేశవ్యాప్తంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా( ఎస్బిఐ) జనరల్ హెల్త్ ఆల్ఫా అనే హెల్త్ స్కీమును ప్రవేశపె ట్టిందని ఎస్బిఐ హుజూర్ న గర్ బ్రాంచ్ మేనేజర్ హర్ జ్యోతి కౌర్ వెల్లడించారు. శుక్రవారం స్థానిక ఎస్బిఐ బ్రాంచ్ లో ఆమె సీనియర్ సిటిజనులతో సమావేశమ య్యారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ 56 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్క రు ఈ పాలసీని తీసుకోవ చ్చని కోరారు. ఈ హెల్త్ స్కీం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయ న్నారు. ఎలాంటి మెడికల్ చెకప్ లు లేకుండా పాలసీ ని పొంద వచ్చని తెలి పారు. పాలసీ తీసుకున్న వెంటనే అమల్లోకి వస్తుందన్నారు.

## 18న బీసీ బంద్ ను జయప్రదం చేయండి

*తిరుమలాయపాలెం, అక్టోబర్ 17(ప్రభాత వార్త)*
బీసీలకు 42శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, అక్టోబర్18న బీసీ సంఘాల ఐక్య కార్యాచరణ సమితి (జేఏసీ)ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర బంద్ కు సిపిఐ(ఎం ఎల్)న్యూడెమోక్రసీ పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందని, న్యూడెమోక్రసీ ఖమ్మం జిల్లా కార్యదర్శి రాజంద్ర ప్రసాద్ తెలిపారు.తిరుమలాయపాలెం మండల విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లను కేటాయిస్తూ జారీ చేసిన జీవో నెంబర్ 09ని సుప్రీంకోర్టు,హైకోర్టులు కొట్టివేయడం ప్రజా వ్యతిరేకమని,అభివృద్ధి నిరోధకమని,వెనుకబడిన వర్గాలను ఇంకా వెనక్కి నెట్టేసేదిగా ఉన్న ఈ తీర్పులను తీవ్రంగా నిరసిస్తున్నామన్నారు.రాష్ట్రంలోని బీసీ జేఏసీ రాజ్యాంగంలోని 09వ షెడ్యూల్లో ఈ రిజర్వేషన్లను చేర్చడం ద్వారా దీన్ని సాకారం చేయాలనే డిమాండ్ తో అక్టోబర్18న తలపెట్టిన రాష్ట్ర బంద్ కు మా పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందని అన్నారు.ఈ బంద్ సంపూర్ణంగా జరగడం కోసం ప్రజలు, ప్రజాస్వామికవాదులు, విద్యార్థి,మేధావులు సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదంచేయాలని పిలుపునిచ్చారు.

# వార్త స్మృతుల సందడి




**ఖమ్మం అక్టోబర్ 17, ప్రభాత వార్త:**
జర్నలిజం కేవలం వృత్తి కాదు. అది ఒక బాధ్యత, ఒక పిలుపు, ఒక జీవన విధానం. వార్త సక్సెస్ మీట్ ఆత్మీయ సమ్మేళనం భవిష్యత్తుకు గీటురాయిగా తలపించింది. వార్త తెలుగు జాతీయ జనపత్రిక ఉమ్మడి ఖమ్మం జిల్లా జర్నలిస్టుల ఆత్మీయ సక్సెస్ మీట్ వార్త కుటుంబంలో కొత్త వెలుగును సంతరించుకుంది. ఖమ్మం మమత రోడ్డు లోనిమెహఫిల్ ఫామ్ హౌస్ లో శుక్రవారం ఈ ఆత్మీయ కార్యక్రమం ఆద్యాంతం ఉత్సాహభరితంగా కొనసాగింది. వార్త రీజినల్ మేనేజర్ జె .వెంకటరత్నం సారధ్యంలో ఉమ్మడి తెలుగు రాష్ట్రాల నెట్వర్క్ ఇంచార్జ్ మురళీధర్ ముఖ్య అతిథిగా హాజరై జర్నలిస్టులకు దిశా నిర్దేశం చేశారు. జర్నలిస్టుల ఆత్మీయ సమ్మేళనం. మాటల మమకారంలో మమేకమైన క్షణాలు సత్యాన్వేషకుల సమూహం ఒకే చోట చేరినప్పుడు, అది కేవలం సమావేశం కాదు. అది భావాల పండుగ, స్మృతుల సందడి, అనుభవాల ఆరాటంగా సాగింది. ఈ ఆత్మీయ సమ్మేళనం ఆరంభమైన క్షణం నుంచి స్నేహభావం వాతావరణాన్ని తలపించింది. వార్త జాతీయ దినపత్రిక ప్రస్థానంలోని మధుర జ్ఞాపకాలను పంచుకున్నారు. నేటి జర్నలిజంలో చోటు చేసుకుంటున్న పరిణామాలు, నైతిక విలువల ప్రాముఖ్యత ప్రజాస్వామ్యంలో మీడియా పాత్రపై విశ్లేషణాత్మక ప్రసంగాలు సాగాయి. సత్యం వెనకబడకూడదు అనే సందేశం అందరిలో ప్రతిధ్వనించింది. ఆత్మీయత, ఆప్యాయత, సహృదయతతో ఈ సమ్మేళన పండుగ వాతావరణంలో నిలిచింది. జర్నలిస్టులు చేసిన సేవలకు గుర్తింపుగా వార్త నెట్వర్క్ మురళీధర్, రీజినల్ మేనేజర్ జె .వెంకటరత్నం సారధ్యంలో వార్త దినపత్రికలో పనిచేస్తున్న జర్నలిస్టులకు పుష్పగుచ్చాలు అందించి శాలువా, మెమెంటో తో ఘనంగా సత్కరించారు. ఆద్యాంతం ఉత్సాహ భరితంగా నివేదిక కొనసాగింది. ఉమ్మడి ఖమ్మం జిల్లా నలుమూలల నుంచి వచ్చిన జర్నలిస్టులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**భవిష్యత్ తరాలకు బాటలు వేసే మధుర జ్ఞాపకాలు**

**అట్టహాసంగా వార్త కుటుంబ సభ్యుల ఆత్మీయ సమ్మేళనం**



# ఆదమరిస్తే అంతే..

**పొంచి ఉన్న పెను ప్రమాదం**


**వాహనదారులు జర జాగ్రత్త**

**ఆర్అండ్బి రహదారి పై భారీ గొయ్యి**

**పట్టించుకోని అధికారులు**

**మండిపడుతున్న మండల ప్రజలు**

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:**



బూర్గంపహాడ్ మండల పరిధిలోని నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామం నుండి సారపాక గ్రామానికి వెళ్లే ప్రాంతంలో ప్రధాన ఆర్ అండ్ బి రహదారిపై భారీ గొయ్యి పడి రోడ్డు కోతకు గురై పెను ప్రమాద అంచున ఉన్నది. వాహనదారులు తమ వాహనాలను ఆద మరిచి నడిపితే ప్రాణాలు పోయి నట్టేనని పలువురు వాహన దారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అసలే మూలిగే నక్క మీద తాటికాయ పడ్డట్టు మొరంపల్లిబంజర గ్రామం నుండి సారపాక వరకు ఉన్నటువంటి ప్రధానఆర్ అండ్ బి రహదారి గుంతలు మయంగా మారి రోజుకు ఒక ప్రమాదం చోటు చేసుకుంటూ ప్రయాణికులు గాయాలతో ఆసుపత్రికి పరుగులు పెడుతుంటే పట్టించుకునే వారేరి అని ప్రశ్నిస్తున్నారు. ఇంతలోగే మరొక ప్రమాదం పొంచి ఉండి రోడ్డు కోతకి గురై భారి గొయ్యి తో దర్శనమిస్తున్న ఎప్పుడు ఎలాంటి ప్రమాదం చోటు చేసుకుంటుందోనని వాహనదారులు బిక్కుబిక్కుమంటూ నడపాల్చి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాహనదారులు జర జాగ్రత్త అంటూ రోడ్డుపై ప్రమాదం పొంచి ఉన్నది చూసి జాగ్రత్తగా నడపాలని కొందరు రంధ్రం ఉన్నచోట చిన్నపాటి గుర్తుగా ఒక చెట్టు కొమ్మను చూపిస్తూ పెట్టడం జరిగింది. అసలే వాహనాల రద్దీతో తరచూ ప్రమాదాలు జరుగుతున్న ఎలాంటి చర్యలు తీసుకోవడంలో ఇటు పాలకులు, అటు అధికారులు స్పందించిన దాఖలు లేవంటూ మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సాక్షాత్తు అధికారుల సమీక్ష సమావేశంలోనే నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆర్ అండ్ బి అధికారులకు వెంటనే రోడ్డు కు మరమ్మతులు చేయాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ సంబంధిత అధికారులు భేకాతర చేస్తూ ప్రయాణికుల ప్రాణాలతో మాకేంటి మాకు కుదిరినప్పుడే పనులు నిర్వహిస్తా అనే ధోరణిని అవలంబిస్తున్నారని పలువురు అధికారులపై మండిపడుతున్నారు. ఒకపక్క ప్రయాణికులుకు గాయాలు, మరొకపక్క వాహనాలు తరుచూ రిపేరు జరుగుతూ పలు సోషల్ మీడియాలో, పలు పత్రిక ముఖంగా అధికారుల నిరక్ష్యాన్ని ఎండగడుతూ ప్రచురించిన మా తీరు ఇంతే మేము మారం అనే రీతిలో ఆర్ అండ్ బి అధికారులు ఉన్నారంటూ పలువురు వాపోతున్నారు. ఆర్ అండ్ బి శాఖ అధికారులు నిద్ర నటిస్తున్నారే తప్ప ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం పట్ల మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి మండలంలో ఉన్న రహదారులపై గోతులను వెంటనే పూడ్చే విధంగా చర్యలు చేపట్టాలని మండల ప్రజలు తోపాటు వాహనదారులు కోరుతున్నారు.

# కంటి చూపు కోసం సరైన పోషకాహారం తీసుకోవాలి

**అన్ని అవయవాలలో కళ్ళు చాలా ప్రధానమైవి**

**అధికారులకు,సిబ్బందికి ఉచిత కంటి పరీక్షల శిబిరం**

**ప్రారంభించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

**కొత్తగూడెం క్రైమ్, అక్టోబర్ 17 ప్రభాతవార్త:**




జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు పోలీస్ అధికారులు, సిబ్బంది, వారి కుటుంబాలకు ఉచితంగా కంటి పరీక్షల మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. శరత్ మాక్సి విజన్ కంటి ఆసుపత్రి వారి సహకారంతో పోలీస్ అధికారులు, సిబ్బంది కోసం ఈ శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎస్పీ రోహిత్ రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి మనిషికి శరీరంలోని అన్ని అవయవాలలో కళ్ళు చాలా ప్రధానమైనవి అని అన్నారు. ప్రస్తుతం మొబైల్ ఫోన్ వినియోగం ఎక్కువ కావడం ద్వారా మన కంటి చూపులో సమస్యలు త్వరగా వచ్చే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ కంటి చూపు విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వీలైనంత తక్కువగా మొబైల్ ఫోన్ వాడుతూ, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వైద్యులు సూచించినట్లుగా పరీక్షలు చేయించుకుని కంటి చూపు లోపాలు లేకుండా చికిత్సలు చేయించుకోవాలని తెలిపారు. ఎలాంటి సమస్యలు తలెత్తకుండా కంటిచూపును ఎప్పటికప్పుడు సరిగ్గా కాపాడుకోగలిగితేనే మన దైనందిన కార్యక్రమాలను సరిగ్గా చేసుకోగలమని తెలిపారు. పోలీసు అధికారులు, సిబ్బంది మరియు కుటుంబ సభ్యులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాల్సిందిగా కోరారు. అనంతరం ఈ కార్యక్రమంలో సుమారుగా 150 మందికి పైగా కంటి పరీక్షలు (స్క్రీనింగ్, డిస్టెన్స్ విజిబిలిటీ టెస్ట్) చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణతో పాటు ఆర్ఐలు సుధాకర్, నరసింహారావు, కృష్ణారావు, లాల్ బాబు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాజుకుంటున్న పోడు రగడ"

**- అటవీ అధికారులపై దాడి.**

**- గాయపడ్డ బిట్, సెక్షన్ ఆఫీసర్స్**

**కరకగూడెం, ప్రభాతవార్త:**
మండలంలో పోడు భూములపై మరోసారి ఉద్రిక్తత నెలకొంది. శుక్రవారం ఉదయం అశ్వాపురంపాడు అటవీ ప్రాంతంలో వలస గిరిజనులు అటవీ అధికారులపై వేట కొడవళ్లతో దాడి చేసిన ఘటన మండలంలో కలకలం రేగింది. సెక్షన్ అధికారి గోవిందు తెలిపిన వివరాల ప్రకారం.. అశ్వాపురంపాడు అటవీ ప్రాంతంలో కొంత మంది వలస గిరిజనులు ఆర్ఓఎఫ్ఆర్ భూములలో ఎలక్ట్రానిక్ మెషిన్ (హార్వెస్టర్) పని చేయరాదు అని బీట్ అధికారి కోటేశ్ అక్కడికి వెళ్లి పని అపి మాట్లాడుతున్న క్రమంలో గిరిజనులు అతనిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ దుర్భాషలాడారు. పరిస్థితి





కాస్త ఉద్రిక్తంగా మారడంతో కోటేశ్ తన పై అధికారి అయినటువంటి సెక్షన్ అధికారి గోవిందుకు సమాచారం తెలిపాడు. కొద్ది సేపటిలో సెక్షన్ అధికారి గోవిందు అక్కడికి చేరుకోగానే గిరిజనులు వారిని చుట్టుముట్టారు. మద్యం సేవించి ఉన్న కొంతమంది గిరిజనులు అటవీ అధికారులపై వేట కొడవళ్లతో దాడి చేశారు. ఈ దాడిలో సెక్షన్ అధికారి గోవిందు, స్వల్ప గాయాలతో తప్పించుకున్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి చికిత్స పొందిన అనంతరం కరకగూడెం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. అటవీ అధికారుల ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.